నవంబర్- 2018 రూ.15/-



జవహర్‌లాల్ నెహ్రూ

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక




## బాలల దినోత్సవ శుభాకాంక్షలు



మహిళలకు అదనపు బోగీల కొరకు దక్షిణమధ్య రైల్వే డిఆర్ఎం కు ప్రాతినిధ్యం



మహిళా టీచర్ల, బాలికల సమస్యలపై కమీషనర్ కె.సంధ్యారాణికి ప్రాతినిధ్యం



మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై
పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రత్యేక
కార్యదర్శి ఆదిత్యనాథ్‌కి ప్రాతినిధ్యం




పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జిల్లా కౌన్సిల్ సమావేశం




కర్నూలు జిల్లా బనగానపల్లెలో జిల్లా కౌన్సిల్ సమావేశం




ప్రకాశం జిల్లా దొనకొండలో జిల్లా కౌన్సిల్ సమావేశం




తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటలో జిల్లా కౌన్సిల్ సమావేశం




కృష్ణా జిల్లా గుడివాడలో జిల్లా కౌన్సిల్ సమావేశం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**నవంబర్ - 2018**

సంపుటి-44 సంచిక : 11



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ప్రధాన సంపాదకులు

| | |
|---|---|
| షేక్ సాబ్జీ | సంపాదకవర్గ సభ్యులు |
| పి.బాబురెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| సిహెచ్.శ్రీహరి | సంపాదకవర్గ సభ్యులు |
| కె.నాగమల్లేశ్వరరావు | సంపాదకవర్గ సభ్యులు |


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| విధానం లేని విద్య! | - 05 |
| గిజుభాయి మార్గం | - 06 |
| స్వైర విహారం చేస్తున్న 'స్వైన్‌ఫ్లూ' | - 07 |
| ఆలోచనా విధానం | - 10 |
| సిపిఎస్ ఫండ్ పాక్షిక ఉపసంహరణకు... | - 11 |
| పిల్లలకు ఆటలు తప్పనిసరా? | - 13 |
| ప్రైవేట్ పాఠశాలల్లో పతనమవుతున్న... | - 14 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అన్యాయం | - 17 |
| మండల కౌన్సిల్ సమావేశాలు | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| సదస్సులు - సమావేశాలు | - 27 |
| ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాలు | - 35 |
| డిఎస్‌సి -2018 ఖాళీలు - షెడ్యూలు | - 38 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 40 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**
A/c No.**34640201002502 7**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# బాలలకు హక్కులు లేవా?

నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడి పాతదే అయిన నిత్యఅనువర్తనమైనది. రాబోయే కాలంలో పౌరులుగా మారి హక్కుల సాధకులైన వారు బాల్యంలో వారి హక్కులను పూర్తిగా అనుభవిస్తున్నారా అనే మీమాంస కలగటం సహజం. పిల్లలంటే పెద్దలు చెప్పింది వినటం, తినమన్నది తినటం, చదవమన్నది చదవటం చేస్తుంటేనే క్రమశిక్షణలో పెరిగినట్లు భావించడం సహజంగా జరుగుతోంది. ఈ క్రమంలో వారి మనసులోని భావాలని, ఆసక్తులని పట్టించుకోకపోవడం బాధాకరం.

నేడు మన దేశంలో అన్ని హక్కులతో పాటు బాలల హక్కులు కూడా హరించివేయ బడుతున్నాయి. బాల్యాన్ని అనుభవించడమే బాలల ప్రధాన హక్కు. అలాంటి బాల్యాన్ని అనుభవించనీయకుండా ప్రపంచీకరణ ప్రభావాలతో బిడ్డ పుట్టిన దగ్గరనుండి ఏ కార్పొరేట్ స్కూల్‌లో వేద్దామా అనే ధోరణి, కిండర్‌గార్డెన్, ప్రీ స్కూల్, ప్లే స్కూల్ పేరుతో మనంతట మనమే ఆర్థిక దోపిడికీ అవకాశమిస్తూ మరొక ప్రక్క బిడ్డల స్వేచ్ఛను హరించి వేస్తున్నాం.

పాలకుల విధానాల వలన డబ్బున్న వాళ్ళది ఒక పాఠశాల, డబ్బులేని వాళ్ళది మరొక పాఠశాలగా విడిపోయి బాల్యంనుండి పిల్లల మధ్య తీవ్ర అఘాతం ఏర్పడే పాశవిక పరిస్థితి ప్రస్తుతం మన దేశంలోనూ, మరింతగా మన రాష్ట్రంలోనూ చోటుచేసుకోవడం దురదృష్టకరం.

పిల్లలలో ఈ విధమైన అంతరాలు లేకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసమే కామన్ స్కూల్ విధానం రావాలనేది బాధ్యతగలిగిన సామాజికవాదుల డిమాండ్.

ప్రభుత్వాలు ఇష్టానుసారంగా వసతులు లేకున్నా కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు మంజూరు చేయడంవలన, అవి విద్యార్థుల పాలిట జైళ్ళలాగా తయారయ్యాయి. మార్కుల కర్మాగారాలే తప్ప భావిపౌరులను తయారు చేస్తున్నామనే స్పృహే లేకుండా పోయింది. మరొకప్రక్క ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామని ప్రకటనలు మాత్రం గుప్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అనునిత్యం ఫలితాల కోసం పడే తాపత్రయం పిల్లలపై ఒత్తిడిని పెంచు తోంది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలతో ధీటుగా తీర్చిదిద్దుతామనే పాలకుల ప్రకటనలు ఫలితాల కోసం పోటీ పడటంలోనే తప్ప, వసతులలో శూన్యం అనేది స్పష్టంగా తెలుస్తోంది. రోజువారి, వారంతపు, మాసాంతపు పరీక్షలు, అదనపు తరగతులు పిల్లలలో మానసిక వత్తిడిని పెంచుతున్నాయి. వారు స్వేచ్ఛగా అనుభవించాల్సిన సెలవు దినాలు సైతం ప్రత్యేక తరగతుల పేరుతో చిదిమేస్తున్నారు. పదవ తరగతి అంటే చెప్పనే అక్కర్లేదు. అది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పెద్ద శిక్షగా మారింది. ఒక జిల్లా అధికారిని చూసి మరొకరు తమ జిల్లాను ఫలితాలలో మొదటి స్థానంలో నిలబెట్టాలనే తాపత్రేయమే తప్ప పిల్లలపై మానసిక దాడి చేస్తున్నామనే స్పృహే లేకపోవడం ఆందోళనకలిగించే అంశమే. కలెక్టర్లు సైతం నూరు శాతం ఫలితాలు రావాలని, ఒక్కరు తప్పినా ఉపాధ్యాయులు నేరం చేసినట్లు నిలదీయడం, ఒక అలవాటుగా మారింది. అశాస్త్రీయమైన ఫలితాలకోసం వెంపర్లాడి, అక్రమాలవైపు పయనించే విధంగా అధికారులు, పాలకులే వ్యవహరిస్తున్నారు.

కేవలం ఒత్తిడి చదువులే తప్ప ఆటలు ఆడటం, స్వేచ్ఛగా చదవటం పిల్లలలో లేకపోతే వారిలో మానసిక ఎదుగుదల ఖచ్చితంగా లోపిస్తుంది. బాల్యంలో ఆటలు ఆడటం, సమిష్టిగా వ్యవహరించడం నేర్పగలిగితే జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకోగలుగుతారు. వ్యక్తి సామ్యంవైపు కాకుండా సమిష్టి సామ్యం వైపు పయనించగలుగుతారు.

పిల్లలపట్ల ముఖ్యంగా బాలికలపట్ల సమానత్వ భావనను పెంపొందించగలిగి బాలికా విద్యను ప్రోత్సహించాలి. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టటంలో పాలకులు విఫలం చెందటమే కాకుండా అత్యాచారాలు చేసేవారికి వంత పలకడం వైచిత్రి . పైగా భేటి బచావో భేటిపడావో నినాదాలు మాత్రం వల్లెవేస్తుంటారు.

ఆరోగ్యకరమైన సమాజం నిర్మించబడాలంటే, బాలబాలికలు సమానంగా ఎదగాలి. బాల్యంనుండే వారిలో సామాజిక స్పృహ పెంపొందాలి. ప్రశ్నించే తత్వం అలవాటు చేయాలి. వారిని స్వేచ్ఛగా ఎదగనిద్దాం. వారు పూర్తిగా బాల్యాన్ని అనుభవించే హక్కుని కల్పిద్దాం.

# జాతీయం అంతర్జాతీయం

### "వ్యాపారం సులభతరం" సూచీలో ఎగబ్రాకిన ఇండియా!

స్వతంత్ర భారతంలో బ్రతకడం కష్టం కానీ, వ్యాపారం సులభం. వ్యాపారం అంటే చిన్నా చితకా వాళ్ళు చేసే వ్యాపారం కాదు. కార్పొరేట్ వ్యాపారం! వీళ్ళ వ్యాపారానికి అనుకూలతను ఏర్పర్చడం లో ప్రభుత్వ వైఖరి ఆధారంగా 190 దేశాల్లో 77వ ర్యాంకులో నిలచింది. 2017లో 100వ ర్యాంకులో వుండగా ఈ సంవత్సరం 33 స్థానాలు మెరుగుపర్చుకొంది. ఈ పరిణామాన్ని "సంస్కరణల అజెండా ఫలవంతం'గా వరల్డ్‌బ్యాంకు అభివర్ణించింది. "ఈ ప్రగతి మంచి వార్త. దేశానికేకాదు, వ్యాపారవర్గాలకు కూడా. దీన్ని కొనసాగిస్తామని హామీ ఇస్తున్నాం. ప్రభుత్వ వ్యాపారం నుండి బైటకు వచ్చి ప్రజల్ని (ఈ మాటకు అర్థం వ్యాపార వర్గాలని) వ్యాపారాలకు పురమా యిస్తాం" అని కేంద్రమంత్రి సురేష్‌ప్రభు గొప్ప విజయంగా చెప్పు కొచ్చాడు. అసమానతలు, విద్య, వైద్యం, మహిళా సాధికారికత, కొనుగోలు శక్తి, నిరుద్యోగ నిర్మూలన లాంటి మానవ అభివృద్ధి సూచికల్లో మాత్రం నానాటికీ ఇండియా దిగజారుతోంది. ఈ మంత్రులకు, ప్రభుత్వాలకు తమ వర్గాల మేలేతప్ప ఇవన్నీ కన్పించవు. వీటిమీద స్పందించరు.

**సిహెచ్.శ్రీహరి**
**ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**

### నూతన విద్యాపాలసీ గడువు మరోసారి పెంపు

నూతన విద్యాపాలసీ ప్రకటనకు గడువు నాలుగుసార్లు పెంచి అక్టోబర్ 31కు నిర్ణయించారు. కానీ మరోసారి పెంచమని ప్రస్తుత కమిటీ కోరింది. మానవ వనరుల శాఖామంత్రిగా స్మృతి ఇరానీ హయాంలో టిఎస్ఆర్ సుబ్రమణ్యం కమిటీ వేశారు. ఆ కమిటీ డ్రాఫ్ట్ తయారు చేసి సమర్పించింది. ఈ కమిటీ జిడిపిలో 6% పాట పాడుతూనే 200 విదేశీ యూనివర్శిటీలకు పర్మిషన్ టీచర్లకు లైసెన్స్‌లు, 5వ తరగతి వరకు నో–డిటెన్షన్ వంటి పలు ప్రతి పాదనలు చేసింది. ఈ పాలసీలో ఇంకా ఏమి వుంచాలని, ఏవి తొలగించాలని అనుకున్నారోగానీ, మళ్ళీ మరో కమిటీని ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ నేతృత్వంలో వేశారు. ఈ కమిటీ పని నత్తనడక సాగుతోంది. ఎన్నికల వేళ నూతన విద్యాపాలసీని ప్రకటిస్తే విమర్శలు వస్తాయని, ఇతర పార్టీలకు లబ్ది చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా విన్పిస్తోంది.

### చదువులో వెనుకబాటుతనానికి పేదరికమే కారణం!

**- ఓఇసిడి రిపోర్టు**

ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో–ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఇసిడి) విడుదల చేసిన తాజా రిపోర్టు అభ్యసన ఫలితాలకు, పేదరికానికి ఉన్న సంబంధాన్ని కీలకమైనదిగా ముందుకు తెచ్చింది. విద్యార్థి సామాజిక, ఆర్థిక పరిస్థితులు నేర్చుకోవడానికి ఆటంకంగా, చదువులో వెనుకబాటుతనానికి కారణంగా వున్నాయని రిపోర్టు పేర్కొంది. అనుకూల పరిస్థితులున్న స్కూలు కూడా దీనికి తోడ వుతోందని చెప్పింది. విద్యా ప్రైవేటీకరణను సమర్థించే శక్తులు ప్రచారం చేస్తున్న "స్కూల్ ఛాయిస్" (తెలుగులో 'అమ్మఒడి') పరిష్కారం కాదని, వట్టి భ్రమని తప్పుపట్టింది. పేదరిక నిర్మూలనకు, స్కూలు అనుకూల పరిస్థితులు చక్కబెట్టడానికి ప్రభుత్వాలు పూను కోవాలని, అది ప్రభుత్వాల బాధ్యత అని తెలిపింది. ఏదేమైనా వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధికి ఈ రిపోర్టు దోహదపడుతుంది!

### సమ్మెకు సిద్ధపడ్డ కాంగో టీచర్లు

డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో టీచర్లు, అతిపెద్ద ఉపాధ్యాయ సంఘాలు ఐక్య సంఘటనగా ఇచ్చిన పిలుపుమేరకు నవంబర్ 5 నుండి 12వ తేదీ వరకు సమ్మె చేయనున్నారు. సెప్టెంబర్ 2, 2017న ప్రభుత్వంతో కుదుర్చుకొన్న ఒప్పందం అమలు చేయడం ఈ సమ్మెకు ప్రధాన డిమాండ్! 2,48,033 మంది టీచర్లకు ఆగస్టు 17 నుండి ప్రతి ఒక్కరికి 1,20,000 కాంగో లీజ్ ఫ్రాంకులు బకాయి వెంటనే చెల్లించాలనేది మరొక డిమాండ్. ఆరోగ్య పథకానికి సంబంధించి 400 మిలియన్ ఫ్రాంకుల బకాయిల చెల్లింపు మరొకటి.

సమ్మె కాలంలో కిన్‌షాసా పట్టణంలో 40,000 మందితో నవంబర్ 6న పెద్దర్యాలీ జరుపనున్నారు. ఈ సమ్మెకు ప్రజలనుండి, చర్చి ఫాదర్ల నుండి మద్దతు లభించ నుంది. "టీచరు పూర్తి స్థాయిలో చెల్లించే ప్రభుత్వోద్యోగిగా ఉండాలి". "కాంగో టీచరును ఇక ఎంతోకాలం నిర్లక్ష్యం చేయలేరు" అంటూ నినాదాలు మద్దతుదార్ల నుండి వ్యక్తం అవుతున్నాయి.

### బ్రెజిల్ భవిష్యత్‌పై ఉత్కంఠ!

గత దశాబ్దంలో అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, కోట్లాదిమందిని పేదరికంనుండి బైటపడేసిన అనుభవంగా ముందుకొచ్చిన బ్రెజిల్, పశ్చిమితవాద అభ్యర్థి అయిన బోల్స్‌నారోను అధ్యక్షునిగా ఎన్నుకొంది. మాజీ సైనిక కెప్టెన్ అయిన జైర్ బోల్స్‌నారో, ఎన్నికల సందర్భంగా చిత్రహింసలను సమర్థిం చడం, స్త్రీల పట్ల, మైనార్టీల పట్ల చులకనగా మాట్లాడడం, రాజకీయ ప్రత్యర్థుల్ని కాల్చిచంపాలని పిలుపునివ్వడం లాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు బ్రెజిల్‌ను కలవరపరుస్తున్నాయి. బోల్స్‌నారో ప్రచారం అంతాకూడా ట్రంప్‌లాగా సోషల్‌మీడియాను వికృతంగా ఉపయోగించుకోవడం ద్వారా జరిగింది. అక్కడి మితవాద శక్తులు బోల్స్‌నారోను ఉష్ణమండల ట్రంప్ (Trump of the Tropics)గా వర్ణిస్తున్నారు.

2014 నుండి లావాజాటో, పెట్రో బ్రాస్ కార్‌వాష్ లాంటి అవినీతి కుంభకోణాలు వెలుగులోకి రావడం, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు దిల్మారౌసెఫ్ పదవీచ్యుతి, లూలా జైలుకు వెళ్ళడంతో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది. ఒక్క 2017లోనే 63,000పైగా నరహత్యలు జరగడంతో ప్రజాభద్రత సంక్షోభంలో పడింది. ఈ నేపథ్యం ఎన్నికల ఫలితాలు ఈ మలుపుకు కారణంగా వున్నాయి. సామ్రాజ్యవాద శక్తులకు, ప్రజాతంత్ర శక్తులకు జరిగిన బ్రెజిల్ యుద్ధంలో సామ్రాజ్య వాద శక్తులు గెలిచాయి. బ్రెజిల్‌లో మిలటరీ పండగ చేసుకొంటోంది.

# విధానం లేని విద్యే!



నాగటి నారాయణ
విద్యారంగ విశ్లేషకులు

నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం. అది స్వతంత్ర భారత తొలి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజు. స్వాతంత్ర్య పోరాట యోధుల్లో ఆజాద్ జాతీయ వాదిగా, హిందూ ముస్లిం సమైక్యతా సారధిగా ప్రసిద్ధి గాంచారు. బహుభాషా (అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ) కోవిదులైన మౌలానా దేశం గర్వించే విద్యావేత్తల్లో అగ్రగణ్యులు. అందువల్లే ఆయన దేశానికి తొలి విద్యాశాఖమంత్రి అయ్యారు. ఆయన హయాంలో స్వతంత్ర జాతీయ విద్యా విధానమునకు పునాదులు వేయబడినవి. నిర్బంధ ప్రాథమిక విద్యకు, ఆధునిక ఉన్నత విద్యా సంస్థల రూపకల్పనకు పథకాలు రచించబడినవి. వివిధ స్థాయిల్లో విద్యాభివృద్ధికి దిశానిర్దేశం చేసే సీబీఎస్ఈ, యూజీసీ, ఏఐటీయూసీ తదితర అత్యున్నత సంస్థలు నెలకొల్పబడినవి. తొలి ఐఐటి ఖరగ్ పూర్‌లో స్థాపించబడింది. అంచేత మౌలానా ఆజాద్ పుట్టినరోజును "జాతీయ విద్యాదినోత్సవం"గా నిర్వహించటం ఎంతో ముదావహం. వామపక్షాల మద్దతుతో పనిచేసిన తొలి యుపిఏ ప్రభుత్వం చేసిన మంచి నిర్ణయాల్లో అదొకటి.



మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్

దేశమంతా అన్ని విద్యా సంస్థల్లో నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని పాటించాలి. సెమినార్, సింపోజియం, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు మరియు వర్కుషాపులు, ర్యాలీలు మున్నగు కార్యక్రమాలు నిర్వహించాలి. బ్యానర్లు, ప్లకార్డులు, నినాదాలతో సంపూర్ణ అక్షరాస్యత నాణ్యమైన విద్య సాధనకు జాతి యావత్తు పునరంకితం కావాలనే వాతావరణం కల్పించాలి. మౌలానా నాయకత్వంలో స్వతంత్ర భారత విద్యా రంగానికి వేసిన పునాదులను మరింత బలపర్చుకుంటూ మారుతున్న కాలమాన పరిస్థితులకు అనువుగా, ప్రపంచంలో అగ్రగామి శక్తిగా ఎదిగేందుకు సమర్థవంతమైన జాతీయ విద్యా విధానంను పునర్ రచించుకుంటూ పురోగమించాలి.

మనకు తెలిసిన ప్రపంచ పరిణామాల్లో 20వ శతాబ్దం రెండవ భాగం చాలా విలువైనది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వలస దేశాలు విముక్తి చెంది ప్రణాళికా బద్ధమైన ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం అప్రతిహతంగా పురోగమించాయి. అందులో ప్రముఖంగా విద్యా విధానాలు, పథకాలు ఆవిర్భవించాయి. 20వ శతాబ్దం చివరి రెండు దశాబ్దాల కాలంలో పెనుమార్పులు సంభవించాయి. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పరిణామాలు ఆవహించాయి. 21వ శతాబ్దం ప్రారంభంలో సమాచార సాంకేతిక విప్లవం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, డిజిటల్ అద్భుతాలతో శాస్త్ర సాంకేతిక రంగాలు కొత్తపుంతలు తొక్కినవి. ఆ నేపధ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు త్వర త్వరగా విద్యారంగంలో మార్పులు చేర్పులు చేసుకున్నవి. ఆ పని సరిగ్గా చేయని భారత దేశం విద్యారంగంలో, మానవాభివృద్ధిలోనూ వెనకబడి పోయింది. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం (యుఎన్డీపీ) ప్రకటించిన 2017 ప్రపంచ మానవాభివృద్ధి సూచికల నివేదికలోనూ 130వ స్థానంలోనే నిలిచి పోయింది. ప్రపంచ నిరక్షరాశ్యుల్లో సగం మందికి మన దేశమే ఆశ్రయం. విద్యార్థుల్లో సగం మందికి కనీస అభ్యసన సామర్థ్యాలు సమకూరటం లేదు. ఉన్నత విద్య కూడా నాణ్యతా లోపంతో నవ్వుల పాలవుతోంది. విద్యా విధానాల పట్ల పాలకుల తీవ్రమైన అలసత్వమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 20 సంవత్సరాలకు గానీ సమగ్రమైన జాతీయ విద్యా విధానం 1968 ప్రకటించబడలేదు. ఆ తర్వాత దాదాపు మరో 20 ఏళ్లకు గానీ రెండోసారి జాతీయ విద్యా విధానం 1986 వెలువడ లేదు. మూడు దశాబ్దాల కాలం గడిచినా అదే విధానం కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేని పని బిజేపీ ప్రభుత్వం చేయగలదని, సంవత్సరం లోగా సరికొత్త విద్యా విధానాన్ని ఆవిష్కరిస్తుందని 2014 ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్రమోడీ గొప్పగా ప్రకటించారు. నాలుగేళ్లు గడిచినా తీసుకురాలేక పోగా అనేక మల్లగుల్లాలు పడుతున్నారు. 2015 మార్చిలో ప్రజల అభిప్రాయాల కోసమంటూ ఆనాటి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ 32 రకాల థీమ్స్ ప్రకటించారు. దేశవ్యాప్తంగా పంచాయతీ నుంచి పార్లమెంటుదాక అసంఖ్యాక సంస్థలు, వ్యక్తుల నుండి సూచనలు సలహాలు భారీఎత్తున సేకరించారు. ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో వెల్లువెత్తిన లక్షలాది సలహాలను మదింపు చేసి ఓ నివేదిక రూపొందించే బాధ్యతను 2015 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రటరీ టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం కమిటీకి అప్పగించారు. ఇచ్చిన గడువులోగా 2016 మార్చి 30న ఆ కమిటీ నివేదిక యిచ్చింది. అందులోని సిఫార్సులు ఏమిటో యింతవరకు అధికారికంగా వెల్లడించలేదు. కానీ, దాని ఆధారంగానే "సమ్ ఇన్పుట్స్ ఫర్ డ్రాఫ్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ పోలసీ 2016" అంటూ ఆగస్టు 13న హెచ్‌ఆర్డీ వెబ్‌సైట్‌లో పెట్టారు. స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాల కోసమని కేంద్ర విద్యామంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రకటించారు. ఆ తర్వాత 2017 జూన్‌లో ఇస్రో మాజీ చైర్మన్ డా౹౹కస్తూరిరంగన్ నేతృత్వంలో ముసాయిదా విద్యావిధానం కోసం కమిటీ నియమించబడింది. ఆ కమిటీకి యిచ్చిన గడువు నాలుగుసార్లు మించిపోయినా నివేదిక యివ్వలేక పోయింది. మోడీ ప్రభుత్వ కాలం ముగింపు కొస్తున్నా నూతన విద్యా విధానం వచ్చే పరిస్థితి లేదు. ఈసారి జాతీయ విద్యా దినోత్సవం కూడా విధానం లేని విద్యతోనే గడిచిపోతోంది.



# గిజూభాయి మార్గం

ఇవాళ కుటుంబాల ప్రాధాన్యతలు మారాయి. పొదుపు చేసుకొని నాలుగురాళ్ళు పక్కనేసి పెట్టుకోవడం, తన పని తన పిల్లలకు నేర్పించి కళ్ళముందు వుండేటట్లు చూసుకోవడం గత సంగతులు, ఇప్పుడు లేవు. ఇప్పుడు పిల్లల బంగారు భవిష్యత్తు ముఖ్యం. బంగారు భవిష్యత్ అంటే లక్షలు, కోట్లు సంపాదించే శక్తిగల జీవితం అని. అందుకోసం కుటుంబం ఎంత ఖర్చుకైనా, ఎంతటి త్యాగానికైనా సిద్ధ పడుతున్న రోజులివి. పిల్లలు ఉన్న ప్రతి కుటుంబంలో పిల్లల చదువుల గురించి, మంచి స్కూళ్ళ గురించే చర్చ అంతా. మంచి స్కూలు కోసం సమాజం చేసే గాలింపులో ఏళ్ళతరబడి ఎదుగు బొదుగులేకుండా, నాసిరకమైన వసతులతో, మేనేజిమెంట్ వైఫల్యంతో, పాతరకపు చదువులు చెబుతున్న ప్రభుత్వ పాఠశాల కనిపించలేదు. తమ పిల్లలకు కావల్సినవి అందులో ఏమీ లేకుండాపోయాయి. అంచేత సమాజం ప్రభుత్వ స్కూళ్ళను వదిలేసి, ప్రైవేట్ స్కూళ్ళవైపుకు నడిచింది. కానీ అక్కడ మాత్రం ఏం దొరికిందీ? బట్టీయాలు, ర్యాంకులు, వాటి మధ్య నలిగి పోతున్న పిల్లలు. అది ప్రైవేటు స్కూలా, ప్రభుత్వ స్కూలా అనే దానితో నిమిత్తం లేకుండా జీవన సామర్థ్యాలలేమితో అసంఖ్యాక పిల్లలు వున్నట్టు అనేక రిపోర్టులు, అధ్యయనాలు తెలియజేస్తు న్నాయి. భారతీయ విద్యావ్యవస్థ మొత్తంగా విఫలమవడంతో ఒక "అభ్యసన సంక్షోభం" అంతటా ఆవరించివుంది. నేర్చుకొనే క్రమం ఏమిటో తెలుసుకోకుండా పిల్లలకు పాఠాలు చెప్పేసి, మార్కులతో కొలిచే మూర్ఖపు వ్యవస్థ ప్రస్తుతం నడుస్తోంది. సంపూర్ణ మానవులుగా తయారుకాకుండా జరిగే వక్రీకరణ విద్యావస్థలో తిష్టవేసుకు కూర్చుంది.



**సిహెచ్.శ్రీహరి**
**ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**

**మానవీకరణ కోసం మనం చేసే వెతుకులాటలో ఒక ఆచరణాత్మక అనుభవంగా గిజూభాయి దర్శనమిస్తాడు. తల్లిదండ్రులు పిల్లల్ని ప్రేమ పేరుతో వుంచే భానిసత్వం నుండి, వారి బంగారు భవిష్యత్ కోసం అంటూ జరుగుతున్న హింసనుంచి విముక్తం చేసే రక్షకుడుగా కనిపిస్తాడు.** నేర్చుకోవడం కోసం తల అటూ ఇటూ తిప్పలేని ముళ్ళకంపల మధ్య చిక్కుకున్న పిల్లవాడికోసం దారులు వేసిన మార్గదర్శకుడాయన!

**గిజూభాయి జీవితం**

గిజూభాయి పూర్తిపేరు గిరిజా శంకర్ భగవాన్జీ బదేకా. పెద్దలు ఆత్మీయంగా గిజూభాయి అని, పిల్లలు ప్రేమతో మీసాల అమ్మ అని పిలుచుకొంటారు. గిజూభాయి గుజరాత్ రాష్ట్రంలోని చిట్టల్‌లో 1885 నవంబర్ 15న జన్మించాడు. భావ్‌నగర్ పట్టణంలో పెరిగాడు. ఆయన తండ్రి మొదట టీచర్‌గా వుండి తర్వాత లాయర్‌గా స్థిర పడ్డాడు. 22ఏళ్ళ వయస్సులో గిజూభాయి ఉద్యోగంకోసం తూర్పు ఆఫ్రికా వెళ్ళాడు. తిరిగి స్వదేశానికి వచ్చి బొంబాయిలో 'లా' చదివి 1913 నుండి హైకోర్టులో అడ్వకేట్‌గా పనిచేశాడు. ఆ సమయంలో గిజూభాయికి కుమారుడు జన్మించాడు. ఇదొక మలుపు ఆయన జీవితానికి!

తన కుమారునికి మంచి చదువు అందించాలనుకొన్నాడు. కానీ అందరు తల్లిదండ్రులు అనుకొంటున్నట్లు మంచి ఉద్యోగం కోసం చదువుకాదు. గొప్ప వ్యక్తిత్వం గల పౌరుడిగా తయారుచేసే చదువు. హింసలేని చదువు. పిల్లవాడు సహజసిద్ధంగా వికసించే చదువు. పోటీలు, ఈర్ష్యలు, చాడీలు, దెబ్బ లాటలు, పరీక్షలు లేని చదువు. దీనికోసం అధ్యయనం చేశాడు. మాంటిసోరీ రూపంలో గిజూభాయికి వెలుగుబాట కనిపిం చింది. మంచి ఆదాయం వచ్చే తన లాయర్ వృత్తిని సైతం వదిలేసి పిల్లలకోసం, విద్యకోసం పూర్తి కాలం కేటాయించ నిర్ణయించుకొన్నాడు.

1915లో భావ్‌నగర్‌లో దక్షిణా మూర్తి విద్యాకేంద్రం నెల కొల్పాడు. 1920లో కిండర్ గార్డన్ స్థాపించాడు. ఇక అక్కడి నుండి జీవిత పర్యంతం పిల్లలకు చదువులు, ఉపాధ్యాయులకు శిక్షణ, మాంటిసోరి విద్యాతత్వాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో మునిగి పోయాడు. అప్పటికి ఉన్న విద్యావ్యవస్థను (దురదృష్టవశాత్తూ ఇప్పటికీ ఉన్న) గిజూభాయి తీవ్రంగా వ్యతిరేకించాడు. బోధనా పద్ధతులను నిరసించాడు. టీచర్లకు పిల్లలపై ఉన్న ఆధిపత్య వైఖరులకు, సంబం ధాలకు ఆందోళన చెందాడు.

తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో పరీక్షించాలనుకొని ఉన్నత విద్యాశాఖాధికారిని అనుమతి కోరాడు. "ప్రాథమిక పాఠశాల పిల్లలకు బోధించడం అత్యంత కష్టమైన పని. నీవేమో రచయితవు, మేధావివి. కుర్చీలో కూర్చొని రాసుకోవడమంటే సులువుగా వుంటుందిగానీ, ప్రత్యక్ష కార్యాచరణ చేయడం అయ్యే పనేనా"? అన్నారు విద్యాశాఖాధికారి. చివరకు ప్రాథమిక పాఠశాలలో ఒక సంవత్సరం పాటు 4వ తరగతి బోధించే అవకాశం ఇచ్చారు. ఆ బోధనాను భవాన్ని పగటికల (దివాస్వప్న) పేరుతో పుస్తకంగా తీసు కొచ్చాడు. ఇదొక గొప్ప పుస్తకం. ఒక టీచరు ప్రేరణాత్మక పరిశోధనా కథనం.

**"పిల్లలకు ఇష్టమైన ప్రవృత్తిని కొనసాగిస్తే పిల్లల్లో నియమబద్ధత వస్తుంది. తనకిష్టమైన ప్రవృత్తిని పునారావృతం చేసుకొంటాడు. ఏదైనా పనిని పిల్లవాడు పదే పదే చేస్తున్నాడంటే దానిపట్ల వాడికి ఆసక్తి వుందని అర్థం. దాన్ని తప్పక నేర్చుకొంటాడు. నేర్చుకొనేదాకా వదలడు".**

(తరువాయి 9వ పేజీలో)

# స్వైర విహారం చేస్తున్న "స్వైన్‌ఫ్లూ"

(పంది జలుబు)





W.H.O లెక్కల ప్రకారం 2017లో మన దేశంలో 22,186 మందికి ఈ వ్యాధి సోకింది. 1094మంది చనిపోయా రు. అదే సంవత్సరం మన రాష్ట్రంలో 72మందికి సోకి 9మంది చనిపోయారు. ఈ సంవత్సరం లెక్కలు అధికారికంగా ఇంకా తేల్చనప్పటికీ షుమారు 10 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు అనధికార అంచనాలు, మీడియా కథనాలు తెలియజేస్తున్నాయి.

స్వైన్‌ఫ్లూ ......స్వైన్‌ఫ్లూ..... స్వైన్‌ఫ్లూ.....! గత కొంత కాలంగా చలివాతావరణంలో ప్రజల్ని తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్న వ్యాధి. రాష్ట్రంలో ఇటీవల స్వైన్‌ఫ్లూ మరణాలు అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజల్ని కలవరపెడుతున్న స్థితి. ఇది మన ప్రాంతానికే సంబంధించిన జబ్బుకాదు. ప్రపంచం మొత్తాన్ని భయకంపితం చేస్తోంది. ఈ జబ్బు వచ్చి తట్టు కొని బ్రతికినవారు ఎక్కువగా ఉన్నప్పటికీ వైద్యం అందు బాటులో లేక, ఉన్న వైద్యాన్ని అందుకోలేక ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ (W.H.O) లెక్కల ప్రకారం ఇప్పటికి 170 దేశాలకు ఈ జబ్బు సోకింది.




డా॥ ఎం.వి.రమణయ్య

రాష్ట్రకన్వీనర్

ప్రజారోగ్య వేదిక

9490300431


"ఫ్లూ" అంటే జలుబు అని అర్థం. గతంలో జలుబు చేస్తే పెద్దగా పట్టించుకొనేవాళ్లం కాదు. జలుబుకు మందులు వాడితే 7 రోజుల్లోనూ, వాడకపోతే వారం రోజుల్లో తగ్గిపోతుందనే నానుడి ఇలా ప్రారంభమైందే! నేడు జరుగుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల జన్యు పరమైన మార్పులవల్ల రకరకాల వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. వీటివల్ల మనిషి జలుబు (Human Flue), పక్షి జలుబు (Bird Flue), పంది జలుబు (Swine Flue) లాంటివి సోకి సాధారణ జలుబు చేసినా మనుషులు వణికిపోతున్నారు. జన్యుమార్పిడితో ఏర్పడిన మిశ్రమ వైరస్ "ఇన్.ఫ్లూయింజ.ఎ (H1N1) మొదట పందులకు సోకి ఆ తర్వాత మనుషులకు సోకింది.

1976లో మొట్టమొదట అమెరికాలోని పందుల్లో ఈ జబ్బును గుర్తించారు. అందుకే దీనికి "స్వైన్‌ఫ్లూ" అనే పేరు వచ్చింది. 2009లో ఈ వ్యాధిని మనుషుల్లో గుర్తించారు. ఈ వ్యాధి విజృంభిం చడంలో, మనుషులకు వ్యాపించడంలో మెక్సికో దేశానికి చెందిన పందిమాంసం విక్రయించే బహుళజాతి సంస్థలు తగిన జాగ్రత్తలు పాటించక అత్యంత దుర్మార్గపు పాత్రను పోషించాయి. ప్రస్తుతం పందులకు సంబంధం లేకుండా మనుషుల నుంచి మనుషులకు ఈ వ్యాధి వ్యాపిస్తోంది. కాని స్వైన్‌ఫ్లూ అనే పేరు మాత్రం అలాగే ఉండిపోయింది.

### "స్వైన్‌ఫ్లూ" లక్షణాలు

స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఖచ్చితంగా గుర్తించడం చాలా కష్టం. అనుమానించడం మాత్రం చాలా సులభం. జలుబు లక్షణాలు మనకు ఎప్పటినుంచో తెలుసు. ముక్కు దిబ్బడ, ముక్కులోనుంచి నీరు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, గొంతులో నస, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, జ్వరము, దగ్గు, కళ్లుతిరగడం, నీరసం, ఊపిరి పీల్చడం కష్టంగా ఉండటం– ఇవి "స్వైన్‌ఫ్లూ" లక్షణాలు. మామూలు జలుబు చేసినవారికి ఈ లక్షణాలు ఉంటాయి. శీతాకాలంలో ఈ లక్షణాలు తీవ్రంగా ఉండి జ్వరం, ఆయాసం ఎక్కువగా ఉంటే స్వైన్‌ఫ్లూగా అనుమానించాలి. ఈ వ్యాధి సోకిన వారిలో ఎక్కువమంది ఎలాంటి వైద్యం లేకుండానే నాలుగైదురోజుల్లో పూర్తిగా కోలుకుంటారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వ్యాధి తీవ్రత ఎక్కువై చనిపోయే పరిస్థితులు రావచ్చు!

### ఎవరిలో వ్యాధి తీవ్రత ఎక్కువ అవుతుంది

- 5 సం॥లకంటే తక్కువ వయస్సున్న పిల్లల్లో, 65 సం॥ల పై బడిన పెద్దల్లో.
- దీర్ఘకాలంగా షుగర్, బిపి, ఆస్మా, కిడ్నీ, గుండె జబ్బుతో బాధపడుతున్న వారిలో
- గర్భవతుల్లో
- క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారిలో
- వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో

ఈ రకమైన వ్యాధులతో బాధపడేవారిలో స్వైన్‌ఫ్లూ తీవ్రత ఎక్కువ కావడానికి కారణం వీరిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడమే. ఈ రకమైన వ్యక్తులు ఈ వ్యాధి సోకకుండా ముందస్తుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే అను మానించి వీలైనంత త్వరగా వైద్యం ప్రారంభిస్తే చాలా వరకు ప్రమాదం నుంచి బయటపడొచ్చు.

### మనిషి నుండి మనిషికి స్వైన్‌ఫ్లూ ఎలా వ్యాపిస్తుంది?

వ్యాధి సోకిన వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడి నప్పుడు వచ్చే తుంపర్ల నుండి గాలి ద్వారాను, చేతుల నుండి చేతులకు వైరస్ అంటుకోవడం ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది.

### డాక్టర్ని ఎప్పుడు సంప్రదించాలి

☼ చికిత్సకు తగ్గని అధిక జ్వరం ఉన్నప్పుడు
☼ ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉన్నప్పుడు
☼ ఛాతి, కడుపులో నొప్పి ఉన్నప్పుడు
☼ వరుస వాంతులు అవుతున్నప్పుడు
☼ హఠాత్తుగా నీరసించడం, అయోమయ పరిస్థితి ఏర్పడడం.
☼ చిన్నపిల్లల్లో దద్దుర్లతో కూడిన జ్వరం వచ్చినప్పుడు
☼ శరీరం నీలం రంగులోకి మారినప్పుడు

### వ్యాధి నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

- స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఉన్న వారు జన సమూహంలోకి వెళ్ల కూడదు. వీలైనంతవరకు ఇంటి పట్టునే ఉండాలి. జన సమూహంలోకి వెళ్లినందువలన రోగికి ఎలాంటి నష్టం జరగదు. కాని ఎదుటివారికి అంటుకోకుండా సమాజానికి మేలు జరుగుతోంది.
- ముక్కునుంచి, నోటి నుంచి వచ్చే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి అంటుకుంటుంది. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ముఖానికి అడ్డంగా వస్త్రంగాని, కనీసం చేతినైనా అడ్డుపెట్టుకోవాలి.
- ఈ వ్యాధి ఉన్న సందర్భంలో జలుబుచేసిన ప్రతివ్యక్తి ప్రతి గంటకు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తుమ్మిన, దగ్గిన ప్రతిసారీ చేతులు కడుక్కోవాలి.
- వీరు వాడిన టవళ్లు, దుప్పట్లు, చేతి గుడ్డలు ఇతరులు ఉప యోగించరాదు.
- ఈ వ్యాధి ఉన్న ప్రాంతాలలో కరచాలనాలు, ఆలింగనాలు, ముద్దు పెట్టుకోవడం లాంటివి చేయరాదు. నమస్కారాలతో సరిపెట్టడం మంచిది.
- అనవసర ప్రయాణాలు, సభలు, సమావేశాలు తగ్గించుకోవాలి.
- ఈ వ్యాధి ఉన్నవారు 10 రోజులపాటు ఇంటికే పరిమితం కావడం అన్ని విధాలా మంచిది.
- జలుబు, దగ్గు ఉన్నవారికి 1 మీటరు దూరంలో ఉండి మాట్లాడటం మంచిది.
- వ్యాధి అనుమానితుల కోసం ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలి. వారి రక్త నమూనాలను వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పంపించాలి.

### మందులు – వ్యాక్సిన్లు ఉన్నాయి

స్వైన్‌ఫ్లూ వ్యాధి లక్షణాలు ఉన్నవారు 'టామీస్లా, రిలెంజా' అనే యాంటీ వైరల్ మందులు వాడాలి. ఈ మందులను వ్యాధిసోకిన తొలిదశలోనే వాడితే ఎక్కువ ప్రయోజనం. వ్యాధి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుణ్ణి సంప్రదించాలి. వైద్యుల సలహా మేరకే మందులు వాడాలి. "ఇన్‌ఫ్లూటెక్, క్వాడ్రాఫ్లూ అనే పేర్లతో వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఈ వ్యాక్సిన్ల ప్రభావం 6 నెలలనుండి 1 సం॥ వరకు మాత్రమే ఉంటుంది. తర్వాత మళ్లీ వ్యాక్సిన్ తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ వేయించుకోవడం మంచిది.

## రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలు

1. మధ్యంతరభృతి (ఐ.ఆర్.) 34% ప్రకటించాలి.
2. 500పై బడిన విద్యార్థుల సంఖ్య కలిగిన ప్రతి ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్, ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్పుచేసి వాటిలో ఇంటర్మీడియేట్ విద్యను ప్రారంభించాలి. హైస్కూల్సు విభాగానికి టిజిటి / ఎస్ఏ, ఇంటర్మీడియేట్‌కు పిజిటి/ జూనియర్ లెక్చరర్స్ నియామకం చేయడం ద్వారా ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్, జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించాలి. వీటికి ప్రిన్సిపల్ పోస్టులు మంజూరు చేయాలి. గెజిటెడ్ హెడ్మాష్టర్ పోస్టులను డిప్యూటీ ప్రిన్సిపాల్‌గా మార్పుచేయాలి.
3. పంచాయతీరాజ్ మేనేజ్‌మెంట్‌లో ప్రతి నియోజకవర్గానికి Constituency Educational Officer పేరుతో డివైఇఓ స్థాయి పోస్టులు మంజూరు చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్లు, ఐటిడిఏ ప్రాజెక్టుల్లో కూడ డివైఇఓ స్థాయి పోస్టులు మంజూరు చేయాలి.
4. మండలాల్లో 60,70 పాఠశాలలు తనిఖీ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నందున ప్రతి మండలంలో మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేయడానికి ఒక మండల పరిషత్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ మండల పరిషత్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులు మంజూరు చేయాలి. అట్లే ప్రతి మున్సిపాలిటీలో, ఐటిడిఏ ప్రాజెక్ట్ పరిధిలో కూడా ఆయా మేనేజ్‌మెంట్లలో ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులను మంజూరు చేయాలి.
5. 80 రోలు కలిగిన ప్రతీ ప్రాథమిక పాఠశాలకు 5గురు టీచర్లతో బాటు ఒక పిఎస్‌హెచ్‌ఎం పోస్టు మంజూరు చేయాలి. 5గురు టీచర్లలో ఇంగ్లీషు బోధనకు ఒక ఉపాధ్యాయుని కేటాయించినట్లే తెలుగు బోధించేందుకు కూడా ఒక భాషా ఉపాధ్యాయుని నియమించాలి.
6. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతులకు సబ్జెక్టు టీచర్లు పోస్టులు మంజూరు చేయాలి. అట్లే యుపి స్కూల్ హెచ్‌ఎం పోస్టును మంజూరు చేయాలి.
7. క్రొత్తగా అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్సుకు గెజిటెడ్ హెచ్‌ఎం తోబాటు సబ్జెక్టు టీచర్లు, పిఇటి పోస్టులు మంజూరు చేయాలి.
8. ప్రతి జిల్లాకు ఇద్దరు డిఇఓ పోస్టులు మంజూరు చేయాలి. ఎస్ఎస్ఏ పిఓ పోస్టును విద్యాశాఖనుండే భర్తీ చేయాలి.

### ప్రభుత్వ బాధ్యత

వ్యాధిని గుర్తించిన ప్రాంతాలలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లను, సిబ్బందిని అప్రమత్తం చేయాలి. వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను మీడియా ద్వారా, మైక్ ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించాలి. స్వైన్‌ఫ్లూ మందులు, వ్యాక్సిన్లు అందరికీ ఉచితంగా అందించాలి. పందులను, వాటి పెంపక కేంద్రాలను జనావాసాలకు దూరంగా ఉండేటట్లు తగు చర్యలు తీసుకోవాలి.

స్వైన్‌ఫ్లూ వ్యాధితో ప్రమాదమున్నా సరైన జాగ్రత్తలు పాటిస్తే నియంత్రించడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వ యంత్రాంగం సరైన సమయంలో తగు రీతిలో స్పందించి ప్రజలకు స్వైన్‌ఫ్లూ నుండి రక్షణ కల్పించాలి.

(6వ పేజీ తరువాయి)

## గిజుభాయి మార్గం

ఒక సమీక్షకుడు "ఈ పుస్తకం చదివితే టీచర్లు తమ బోధన పట్ల సిగ్గుపడుతారు, కుచించుకు పోతారు. తాము పిల్లల పట్ల తప్పు చేస్తున్నామనే భావనకు గురౌతారు. వారిలో పెను మార్పులకు దోహదం చేస్తుంది" అంటాడు.

ఈ పుస్తకంతో పాటు తల్లి దండ్రుల తలనొప్పి, మాంటిసోరీ పద్ధతి వంటి 17 పుస్తకాలు గిజుభాయి రాశాడు. ఇవి అనేక భారతీయ భాషల్లోకి అను వదించబడ్డాయి. అనేకమంది టీచర్లకు శిక్షణ ఇచ్చాడు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా ఆయన ప్రసిద్ధి నలుదిశలా వ్యాపించింది. ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయుల మానసిక స్థితిలో మార్పువస్తేగానీ ఎలాంటి సంస్కరణలు ఆచరణలోకి తేలేమని కాస్త మృదువుగానే చెప్పేవాడు. "ప్రాథమిక పాఠశాలల్లో అపరిశుభ్రత, అల్లరి, గోల ఎక్కువగా వుంటాయి. ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటే వీటన్నిటినీ రూపుమాప వచ్చు" అనడమేకాదు ఆచరణలో చూపించాడు. గిజుభాయి క్లాస్‌లో పరిశుభ్రతను, క్రమ శిక్షణను, ప్రశాంతతను మనం చూస్తాం.

### పిల్లలు – శిక్షణ

ఏమి నేర్పాలి? ఎలా నేర్పాలి? అని ఆలోచించినంతగా ఎవరికి నేర్పాలి? అనేదాన్ని గురించి విద్యావేత్తలు ఆలోచించరు. అంటే విషయం గురించి ఆలోచిస్తారే తప్ప పిల్లలగురించి ఆలోచించరు. గిజుభాయి రాత్రింబవళ్ళు పిల్లల గురించి, వారి స్వేచ్ఛ గురించి ఆలోచించేవాడు. ఈయన విద్యా సిద్ధాంతాలు స్వతంత్రత, స్వావలంబన, స్వీయక్రమశిక్షణ, సృజనాత్మకతపై ఆధారపడ్డవి. **"మనం నివసించే వాతావరణం బానిసత్వంతో సతమతమౌతోంది. పిల్లలకు సేవలు చేస్తుంటాం. వారిని కేవలం ఆటబొమ్మలుగా చూస్తాం. అన్నం తినిపిస్తాం, స్నానం చేయిస్తాం. ఇదంతా బిడ్డ సహజమైన స్వేచ్ఛను, గొప్పతనాన్ని అవమానించినట్లౌవుతోంది. నేర్పించడం ఓపికతో చేయాల్సిన పనే. కానీ తప్పదు. వారి పనులు మనమే చేసి వికలాంగులుగా మార్చుతున్నామా?"** అంటాడు గిజుభాయి. జీవన వ్యవహారానికి సంబంధించిన ఎన్నో కార్యకలాపాలు – మంచిగా కూర్చోవడం, లేవడం, భోజనం వడ్డించడం, వంటి పాత్రలు కడగడం, తల దువ్వుకోవడం, బట్టలు ఉతకడం, స్నానం చేయడం లాంటివి చదువులో పొందుపర్చాడు.

స్కూలు సిలబస్‌పై ఆయన సవాలు విసిరాడు. పోటీలు, పరీక్షల ద్వారా విద్యార్థుల జ్ఞానం చూడబడతోంది. ఫలితంగా ఈష్యాద్వేషాలు. అనైఖ్యత, క్రమశిక్షణారాహిత్యం, దెబ్బలాటలు వ్యాపించి వున్నాయంటాడు. "పిల్లలకు ఇష్టమైన ప్రవృత్తిని కొనసాగిస్తే పిల్లల్లో నియమ బద్ధత వస్తుంది. తన కిష్టమైన ప్రవృత్తిని పునరావృతం చేసుకొంటాడు. ఏదైనా పని పిల్లవాడు పదేపదే చేస్తున్నాడంటే దానిపట్ల వాడికి ఆసక్తి వుందని అర్థం. దాన్ని తప్పక నేర్చు కొంటాడు. నేర్చుకొనే దాకా వదలడు" అని పిల్లలు నేర్చు కోవడాన్ని వివరిస్తాడు. నిజమే కదా! టీచర్లకు ఇష్టమైనదాన్ని (బహుశ అది సిలబస్‌నే కావచ్చు) పిల్లవాడ్ని చేయమంటే పదేపదే చేయడం, ఏకాగ్రతతో చేయడం, నియమ బద్ధతతో వుండడం ఎలా సాధ్యపడుతుంది? స్కూళ్ళలో రోజు వారీ జరిగేవి చూస్తే పిల్లల అనైఖ్యతకు, క్రమశిక్షణా రాహిత్యానికి కారణాలేమిటో గిజూ భాయిని చదివితే మనకు అర్థమౌతుంది.

పిల్లల ప్రపంచం స్కూల్లో ఆవిష్కరింపబడాలని, టీచరు ఆ బాధ్యత తీసుకోవాలని గిజూ భాయి ఆకాంక్షిస్తాడు. 'నేడు సమాజానికి అత్యంత అవసర మైనది విద్యా విధాన పునర్నిర్మాణం. దీనికొరకు ఉద్యు క్తుడయ్యే వ్యక్తి మానవోద్ధరణకు పోరాడుతున్నాడను కోవాలి" అని మాంటిసోరి గురువు సర్గి చెప్పిన మాటల్ని గుర్తు చేస్తాడు. ఖగోళ శాస్త్రవేత్త దూరదర్శినితో చూడడానికి స్థిరంగా, ఓపిగ్గా కూర్చున్నట్లు గానే టీచరు కూడా ఓపిగ్గా తన విద్యార్థులను పరిశీలించాలంటాడు. అక్షరాలు నేర్పడంలో దౌర్జన్యం కొనసాగుతోంది అంటాడు.

**స్కూళ్ళు భయపెట్టే ప్రదేశాలుగా, మార్కుల ఫ్యాక్టరీలుగా, జ్ఞానపు అంగళ్ళుగా, జైళ్ళుగా వున్న నేటి కాలానికి గిజుభాయి ఒక అవసరమైన ఔషదం! పిల్లలకి కాస్త స్వేచ్ఛనిచ్చి, నాలుగు ముక్కలు ప్రాపంచిక జ్ఞానం నేర్పడంలో చతికిలబడ్డ భారతదేశానికి గిజుభాయి ఒక దిక్సూచి!** జీవితాన్ని పిల్లలకోసం అంకితం చేసిన గిజుభాయి పుట్టిన రోజైన నవంబర్ 15ను దేశవ్యాప్తంగా బాలల పండుగగా జరుపుకోవాలి. తద్వారా ఆయన విద్యాతత్వాన్ని, పిల్లలపట్ల పెద్దల ప్రవర్తనని, పగటికలని.... మొత్తంగా గిజుభాయి మార్గాన్ని చర్చకు పెట్టాలి. పతనోన్ముఖంగా వున్న మన విద్యావ్యవస్థకు ఇది తక్షణ అవసరం!!

---

**తూర్పు–పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా**

**ఇళ్ల వెంకటేశ్వర రావు** (ఐ.వి.)



**కు మద్దతు తెలుపుతూ నవంబర్ 9న జరిగిన యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.**

1983లో సాధారణ టీచరుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన **ఐ.వి.** ఉద్యమంలో 1987లో మండలశాఖ ప్రధానకార్యదర్శిగా, 1995 నుండి రాష్ట్ర కౌన్సిలర్‌గా, 2000లో జరిగిన రజతోత్సవాల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శిగా, 2007 నుండి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా ప్రధానకార్యదర్శిగా , 2014 రాష్ట్ర విభజన తర్వాత నుండి 2017 డిసెంబర్ వరకు రాష్ట్ర అధ్యక్షునిగా, జెఏసి సెక్రటరీ జనరల్‌గా, 2014–2018 ఎస్‌టిఎఫ్ఐ ఉపాధ్యక్షునిగా, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల హక్కుల కోసం, సమస్యల కోసం అనేక పోరాటాలు నడిపారు.

ఫ్యాప్టో, జెఏసి ఐక్య ఉద్యమాల్లోనే కాక చిరుద్యోగుల, పేదల కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు.

ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతరం పోరాటంలో వున్న ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.)ను తూర్పు–పశ్చిమగోదావరి జిల్లాల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని యుటియఫ్ విజ్ఞప్తి చేస్తున్నది.



# జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం ఆలోచనా విధానం

భారత దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని **బాలల దినోత్సవంగా నవంబర్ 14న** జరుపు కుంటున్నాము. దీనితోపాటు నెహ్రూ ఆశయాలు, లక్ష్యాలు తెలుసుకోవలసిన అవసరం వున్నది.

### ప్రభుత్వరంగానికి ప్రాధాన్యత – పంచవర్ష ప్రణాళికలు

నెహ్రూ జాతీయోద్యమ కాలంలోనే సోవియట్ రష్యా సందర్శించారు. ఆ దేశంలో పంచవర్ష ప్రణాళికల ద్వారా జరుగుతున్న అభివృద్ధికి కళ్ళారా చూశారు. మన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత నెహ్రూ ప్రభుత్వం 1950లో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటుచేసింది. 1951లో తొలి పంచవర్ష ప్రణాళిక ప్రారంభించి వ్యవసాయానికి, 1956లో రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రణాళికా సంఘం ద్వారా 12 పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగాయి. 2014లో నరేంద్ర మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి 'నీతి అయోగ్'ను ఏర్పాటు చేయటం ప్రైవేటీకరణ విధానాల వేగాన్ని పెంచటానికే. గత నాలుగేళ్లుగా నీతి ఆయోగ్ కేంద్ర – రాష్ట్ర సంబంధాల స్ఫూర్తి దెబ్బతినే విధంగా అనేక నిర్ణయాలు చేసింది.



**కె.ఎస్.లక్ష్మణరావు**
మాజీ శాసనమండలి సభ్యులు

నెహ్రూ ప్రభుత్వం ఆనాటి పాలకవర్గాల అవసరాలరీత్యానైనా ప్రభుత్వరంగానికి ప్రాధాన్యత యిచ్చింది. 1948, 1956 పారిశ్రామిక తీర్మానాల ద్వారా 18 రకాల కీలక పరిశ్రమలు ప్రభుత్వరంగంలోనే అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఫలితంగానే బోకారో, భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్, విశాఖ వంటి ఉక్కు కర్మాగారాలు, ఆయిల్ కంపెనీలు, బిహెచ్‌పివి, బిహెచ్ఇఎల్ వంటి సంస్థలు ప్రభుత్వరంగంలో స్థాపించబడి సావలంబనకు దోహదపడ్డాయి. 1956లో జీవిత భీమా జాతీయం చేయబడి, ఎల్ఐసి గా రూపుదిద్దుకున్నది. బ్యాంకులు జాతీయకరణ చేయబడ్డాయి.

కాని 1991లో ప్రారంభించిన సరళీకృత ఆర్థిక విధానాలు ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీశాయి. ప్రభుత్వం సంస్థలలో పెట్టుబడులు ఉపసంహరించారు. కార్పొరేటీకరణ పెరిగిపోయి అన్ని రంగాలపై ప్రభావాన్ని చూపుతున్నది. కాంగ్రెస్ ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలను మోడి ప్రభుత్వం ఇప్పుడు ఇంకా వేగంగా అమలు చేస్తున్నది.

### విద్యారంగం – నాడు – నేడు

నెహ్రూ ప్రభుత్వం విద్యాసంస్థలు ప్రభుత్వమే ఏర్పాటుచేసి సామాజిక న్యాయాన్ని, విద్యను ప్రజలకు అందించాలని భావించింది. దీనిలో భాగంగా యుజిసి, ఎన్‌సిఇఆర్‌టి, ఐఐఎంలు, ఐఐటిలు, ఆర్ఇసిలు అనేక జాతీయ పరిశోధనా సంస్థలను ఏర్పాటుచేసింది. జెఎన్‌యు వంటి కేంద్ర విశ్వ విద్యాలయాలను స్థాపించారు. 1990 నాటికి దేశంలో యుజిసి ఆధ్వర్యంలో దాదాపు 350 ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను వివిధ రాష్ట్రాలలో ఏర్పడ్డాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వంటి అణచివేతకు గురైన వర్గాలు చదువుకోవటానికి అవకాశం ఏర్పడింది. 1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణల ప్రభావం విద్యారంగంపై పడి, ఇప్పుడు పెద్ద సంఖ్యలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పడి విద్యా వ్యాపారాన్ని చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో కార్పొరేట్ విద్యాసంస్థలు రాజకీయ వ్యవస్థను నియంత్రించేస్థాయికి చేరుకున్నాయి.

### లౌకిక, ప్రజాస్వామ్య విధానాలు

భిన్నమతాలకు, భిన్నత్వానికి నిలయమైన భారతదేశం లౌకిక విధానం కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య విధానాలను అను సరించాలని నెహ్రూ భావించారు. నెహ్రూ ఆలోచనలు ప్రజా స్వామ్య సామ్యవాద దిశగా (Democratic Socialism) ఉండేవి. రాజ్యాంగ పరిషత్‌లో రాజ్యాంగ లక్ష్యాల తీర్మానాన్ని నెహ్రూ ప్రతిపాదించారు. ఆ తీర్మానంలో భారతదేశం ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర విలువలు కలిగి ఉండాలని భావించారు. మతసామరస్యమే 'భారతదేశ ఐక్యతకు పునాది' అని నెహ్రూ భావించారు.

మోడి ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లుగా భారత భిన్నత్వానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడినది. రాజ్యాంగ ప్రమాణం చేసే మంత్రులైన వారు చేస్తున్న ప్రకటనలు దేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా ఉన్నాయి.

నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలైన ప్రభుత్వ రంగ పరిక్షణ, "ఆర్థిక–సామాజిక–రాజకీయ న్యాయం" కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉన్నది. మోడి విధానాల నుండి దేశాన్ని పరిరక్షించుకోవాలి. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలి.

# సిపిఎస్ ఫండ్ పాక్షిక ఉపసంహరణకు మార్గదర్శకాలు



TSLN **మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ
ప్రధానసంపాదకులు

**కాం**ట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలో జమ అయిన ఉద్యోగుల పెన్షన్ ఫండ్ పాక్షిక ఉపసంహరణకు నిబంధనలను సర్క్యులర్ నం. PFRDA/2018/40/Exite; తేది. 10.01.2018 ద్వారా నిబంధనలను పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ విడుదల చేయడం జరిగింది. ఈ వివరాలు ఐక్యఉపాధ్యాయ ఫిబ్రవరి 2018లో ప్రచురించడం జరిగింది. దీనికి కొనసాగింపుగా సర్క్యులర్ మెమో నం. F2/3058/2013; తేది. 29.10.2018 ద్వారా ఖజానా సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాలను, పత్రాలనూ విడుదల చేయడం జరిగింది. అవి పరిశీలిద్దాం.

**నోడల్ అధికారాలు :**

ట్రెజరీ అధికారాలు నోడల్ అధికారి-2గాను, డ్రాయింగ్ అధికారి నోడల్ అధికారి-3గాను ఉంటారు.

**దరఖాస్తు చేయవలసిన విధానం :**

సిఆర్ఏ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. ఆన్‌లైన్‌తో పాటుగా సిఆర్ఏ వెబ్‌సైట్ నుండి ఫారం 601 PWని డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిచేసి మూడు సెట్ల దరఖాస్తును డిడిఓకు అందజేయాలి. బ్యాంక్ పాస్‌బుక్ కాపీ అటెస్ట్ చేయించి మరియు ఇతర పత్రాలకు దరఖాస్తుకి జతచేయాలి. దరఖాస్తును పరిశీలించిన పిమ్మట రెండు సెట్ల దరఖాస్తును డ్రాయింగ్ అధికారి, ట్రెజరి అధికారికి పంపుతారు. ట్రెజరీ అధికారి ఆన్‌లైన్, మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి సక్రమంగా ఉంటే ఆన్‌లైన్‌లో ఆథరైజ్ చేసి, ఒక సెట్ సిఆర్ఏ కు పంపుతారు. రెండవ సెట్ ట్రెజరీలో ఉంచుతారు. ట్రెజరీ అధికారుల నుండి వచ్చిన ఆన్‌లైన్, మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి సిఆర్ఏ దరఖాస్తు దారుని ఖాతాలో సొమ్మును నేరుగా జమ చేస్తుంది. ఉద్యోగి అనారోగ్య కారణములతో దరఖాస్తు చేయలేని పరిస్థితులలో వుంటే కుటుంబ సభ్యులు దరఖాస్తు చేయవచ్చు. అయితే ఉద్యోగి బ్యాంకు ఖాతా సంఖ్యనే ఇవ్వవలసి వుంటుంది.

**ఆన్‌లైన్ దరఖాస్తు చేసే విధానం :**

CRA-NSDL వెబ్‌సైట్‌లోకి ప్రవేశించి, సబ్‌స్క్రైబర్ విండోలో ప్రాన్ నం, పాస్‌వర్డ్, కోడ్ నమోదు చేసి లాగిన్ అవ్వాలి. ట్రాన్సాక్షన్ అనే ఆప్షన్ క్లిక్ చేయాలి. Initiate Conditional withdraw ఆప్షన్ ఎంచుకోవాలి. ప్రాన్ నెంబర్ కనిపిస్తుంది. సబ్‌మిట్ చేయాలి. పూర్తి వివరాలు వస్తాయి. ఉపసంహరణ చేయదలిచిన మొత్తం, కారణం సెలక్ట్ చేసుకోవాలి. సబ్‌మిట్ చేసి, కన్ఫేర్మేషన్ చేయాలి. తదుపరి బ్యాంక్ ఖాతా నమోదుచేసి కన్ఫేర్మేషన్ చేయాలి. తదుపరి మనం జత చేస్తున్న వాటి వివరాలు టిక్‌చేసి కన్ఫర్మ్ చేయాలి.

**జతపరచవలసినవి :**

| వ. సంఖ్య | పాక్షిక ఉపసంహరణ అవసరం | దాఖలు చేయవలసినవి |
|---|---|---|
| 1. | ఉన్నత విద్య | ఆ విద్యా సంస్థ అడ్మిషన్ లెటర్ మరియు ఫీజు షెడ్యూల్ అటెస్ట్ చేసి జతపరచాలి. |
| 2 | పిల్లల వివాహ నిమిత్తం | సెల్ఫ్ డిక్లరేషన్ |
| 3 | గృహం కొనుగోలు లేదా నిర్మాణం కొరకు | టైటిల్ డాక్యుమెంట్ అటెస్ట్ కాపి, అప్రూవ్డ్ ప్లాన్, సెల్ఫ్ డిక్లరేషన్ లేదా బ్యాంకు / ఆర్థిక సంస్థనుండి ఋణానికి సంబంధించిన లెటర్ |
| 4 | స్వంత, జీవిత భాగస్వామి, పిల్లల, ఆధారిత తల్లి దండ్రుల వైద్య ఖర్చులు | వైద్యధృవ పత్రం |
| 5 | వైకల్యం లేదా అశక్తత కారణంగా అవసరమయ్యే వైద్య ఖర్చుల నిమిత్తం | వైద్య ధృవపత్రం మరియు ఖర్చుల ఓచరు. |

**సెల్ఫ్ డిక్లరేషన్ ఫారం కొరకు ప్రక్క పేజిలో చూడండి.**

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

**Annexure**

**{Under Regulation.8 of PFRDA (Exits and Withdrawal under the NPS) Regulations, 2015}**

*Declaration form for Partial Withdrawal in case of marriage or purchase of property*

| | |
|---|---|
| **Section – A**: Subscribers' personal details | |
| Name of the Subscriber / Employee | Sri / Smt. / Kum. |
| Designation | |
| Present place of working | |
| Date of joining into present place | D D / M M / Y Y Y Y |
| Date of joining into Service | D D / M M / Y Y Y Y |
| Total length of Service | Yrs Mts Days |
| PRAN No. of the Subscriber | |
| Registered Mobile No. with CRA | +91 - |
| Registered mail ID with CRA | |
| **Section – B**: Withdrawal Request details | |
| **Withdrawal Type**: | |
| **A** ○ **for marriage of his / her children** | |
| I hereby declare and state that this withdrawal is only for the purpose of ______________ as is permitted under Pension Fund Regulatory and Development Authority (Exits and Withdrawal under the National Pension System) Regulations, 2015. | |
| Name of Children | Mr. / Kum. |
| Age / Date of Birth | D D / M M / Y Y Y Y |
| Date of marriage | D D / M M / Y Y Y Y |
| Address of marriage | |
| **B** ○ **for the purchase or construction of a residential house or flat on his or her own name or in a joint name with his or her legally wedded spouse** | |
| I hereby declare and state that this withdrawal is only for the purpose of ______________ as is permitted under Pension Fund Regulatory and Development Authority (Exits and Withdrawal under the National Pension System) Regulations, 2015. | |
| Property Address | |

| | |
|---|---|
| Date: / / | |
| Place: | Signature / Thumb impression of the Subscriber / Employee |

**Note**:- *Left Thumb impression in case of illiterate male; and Right Thumb impression in case of illiterate female*

| | | |
|---|---|---|
| Date: / / | Seal / Stamp | |
| Place: | | Signature of the N.3 / DDO |
| Name of the N.3 / DDO | | |
| DDO Registration No. | **SGV** | |

| | | |
|---|---|---|
| Date: / / | Seal / Stamp | |
| Place: | | Signature of the N.2 / TO / PAO |
| Name of the N.2 / TO / PAO | | |
| DTO Registration No. | | |



# పిల్లలకు ఆటలు తప్పనిసరా?

పిల్లలు ఆట్లాడకపోతే ఏమవుతుంది? నిజంగా ఏదైనా నష్టం జరుగుతుందా! పిల్లల ఉజ్జ్వలభవిష్యత్తు కోసం ఆటపాటల కాలాన్ని కూడా చదువుకోసం ఉపయోగిస్తే నష్టంలేదని చాలామంది తల్లి దండ్రుల అభిప్రాయం. ఆటల వల్ల పిల్లలు చెడిపోతున్నారని భావించే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ఆటల పూర్వాపరాల గురించి శాస్త్రీయ అవగాహన లేనందువల్లనే తల్లిదండ్రులు ఇలా భావిస్తున్నారు. తల్లిదండ్రులేగాదు టీచర్లు కూడా ఆటలు ముఖ్యం అనుకోవడం లేదు. పిల్లల ఆటల్లో ఉన్న శాస్త్రీయత ఏమిటో తల్లిదండ్రులు టీచర్లూ తెలుసు కోవాలి.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ప్రాణమున్న ఏ పదార్థానికైనా ఉండే లక్షణం కదలిక. బిడ్డపుట్ట గానే ఏడుస్తుంది. ఏడ్పుతోపాటు కాళ్లూ చేతులు ఆడిస్తుంది.

మొదటి దశలో మెదడుకు బిడ్డ శరీరావయవాల మీద నియంత్రణ ఉండదు. చేతులూ కాళ్లూ వాటిపాటికి అవి కదులుతూ ఉంటాయి. అలాగే చూపుకూడా నిలపలేదు. కనుగుడ్లు కదులుతూ ఉంటాయి. వీటన్నిటిని తన అదుపులో పెట్టుకోడానికి మెదడు తీవ్రమైన కృషి చేస్తూ ఉంటుంది. అయితే ఆ అవయవాలు అసంకల్పితంగా కదులుతూనే ఉంటాయి. బిడ్డ మొట్టమొదట ఆడే ఆట ఇదే. తన అవయవాలను తన అధీనంలో ఉంచుకునే ఈ క్రీడ బిడ్డకు తమాషాగా ఉంటుంది. చేతులను అలా చూసు కొంటూ అవి కదలగానే ఆపి ఆనందిస్తుంది. బిడ్డ పెరుగుతూ ఉన్నప్పుడు లేచి నిలబడడం, ఒక్కో అడుగు వేయడం, వస్తువులు పట్టుకోవడం, కదిలించడం, ఇవన్నీ క్రీడలే. పరుగులుదీస్తూ, ఎగురుతూ దుముకుతూ, గుండ్రంగా తిరుగుతూ తనకైతాను ఆడుకోవడంతో పాటు ఇతరులతో కలిసి ఆడుకొంటుంది. ఆనందిస్తుంది.

పెరుగుతున్న బిడ్డ శరీరంలో ప్రతిక్షణం మార్పు జరుగుతూ వుంటుంది. బరువులో తేడా వస్తుంది. మెదడు ప్రతిక్షణం శరీర బరువును తూనస్తూ ఉంటుంది. శరీర బరువును బట్టి ఎగరడానికి పరుగెత్త డానికి, పనులు చేయడానికి, ఎంతశక్తిని ఉపయోగించాలో మెదడు సూచనలు ఇవ్వాలి. ఇందుకోసం పెరుగుతున్న



శరీరాన్ని కదలికల ఆధారంగా బరువును అంచనావేస్తుంది. అందుకోసమే పిల్లలు పరుగెత్తుతూ, గెంతుతూ ఉంటారు. ఇవన్నీ పిల్లలకు తెలియకుండానే జరిగిపోతాయి. మెదడు - లేచి తిరుగు, పరుగెత్తు, ఎగురు అని ఆజ్ఞాపిస్తూ ఉంటుంది. కదలకుండా ఉండడం వారికి సాధ్యంగాదు.

మనుషులేగాదు జంతువులు పక్షులు కూనలుగా ఉన్నప్పుడు నిరంతరం ఆడుకుంటూ ఉంటాయి. ఇది ప్రకృతి చేసిన ఏర్పాటు.

పిల్లలూ యువకులూ ఆడేటప్పుడు శరీరావయాలన్నీ సర్దుబాటు చేసుకొంటాయి. ఆహారం ద్వారా సమకూరిన శక్తిని ఖర్చు చేస్తాయి. అనవసరమైన పదార్థాలు కరిగిపోతాయి. చెమటరూపంలో విసర్జింప బడతాయి. ఇది శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు. ఆటలు ఆడకపోతే తిన్న ఆహారం కొవ్వుగామారి పొట్ట, నడుము, గుండెలు దగ్గర పేరుకుపోతుంది. వికృతంగా తయారవడమేగాక వివిధ జబ్బులకు కారణమవుతుంది. తమ పనులు తాము చేసుకోవడానికి కూడా బద్ధకిస్తారు. ఇది మరింత ప్రమాదం. కాబట్టి ఆటలు తప్పని సరిగా ఆరోగ్యానికి ఆనందానికి ఉపయోగపడేవే గాని అనవసరపు కాల వ్యయంకాదు.

ఆటల వల్ల లభించిన ఆనందం, ఆరోగ్యం, బాగా చదవగానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇంతేగాదు ఆటల్లో అనేక మెళకువలు నేర్చు కొంటారు. జట్టులో ఐక్యంగా ఉండడం, నిబంధనలకు లోబడి ఉండడం, జయాపజయాలను సమానంగా స్వీరించడం వంటి అంశాలు భావి జీవితానికి ఎంతగానో ఉపయోగ పడతాయి. ఆటలు ఆడకపోతే పిల్లలు శారీరకంగా మానసికంగా సామాజికంగా నష్ట పోతారు. ఆడి అలసిపోతే మానసిక వత్తిడి తగ్గు తుంది. శరీర ఆరోగ్యానికి వ్యాయా మాలు, యోగాలు మంచివే గాని ఆటలంత ఉత్సాహంగా ఉండవు. మానసిక ఉల్లా సాన్ని కల్గించవు. అవి ప్రత్యేక పనులుగా భారంగా ఉంటాయి.



కాబట్టి పిల్లలకు ఆటలే ఆరోగ్యం, ఆనందం. పిల్లలే గాదు స్కూల్లో పిల్లలతో కలిసి టీచర్లూ ఆడాలి. ఇందువల్ల పిల్లల మధ్య టీచర్ల మధ్య సయోధ్య ఏర్పడు తుంది.



# ప్రైవేట్ పాఠశాలల్లో పతనమవుతున్న ఆంగ్ల ప్రమాణాలు

**(Whare India reads report )**

ప్రభుత్వ పాఠశాలలను ఈసడించుకుంటూ ప్రైవేట్ పాఠశాలలపై మోజు పెంచుకుంటున్న తల్లిదండ్రులు పునరాలోచించుకోవలసిన తరుణం ఆసన్నమైనది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు దిగజారుతున్నాయనే పాలకులు ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలను నియంత్రించాల్సిన అవసరం వుంది.

దేశవ్యాప్తంగా చిన్న, పెద్ద పట్టణాలలో ప్రైవేట్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చదువుతున్న 90%మంది విద్యార్థులకు ఇంగ్లీషు రీడింగ్ స్కిల్స్ లేవని 'వేర్ ఇండియా రీడ్స్ రిపోర్టు-2017-18'లో బహిర్గతమైంది. 'స్టోన్స్ టు మైల్‌స్టోన్స్' అనే సంస్థ 'ఆస్ట్రేలియన్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్' (అసర్)తో కలిసి 'వేర్ ఇండియా రీడ్స్ రిపోర్టు 2017-18' పేరుతో ప్రాథమిక స్థాయిలో ప్రైవేట్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో విద్యార్థుల ఇంగ్లీషు రీడింగ్ స్కిల్స్‌పై సర్వే నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో సహ దేశంలోని 20 రాష్ట్రాలలో 106 ప్రైవేట్ పాఠశాలల్లో నాలుగవ తరగతి నుండి ఆరో తరగతి వరకు చదువుతున్న దాదాపు 19,765మంది విద్యార్థులపై ఈ సర్వే నిర్వహించారు.



**ఎన్.కుమార్‌రాజా**
**రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు**

ఈ సర్వేలో నాల్గవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను పరీక్షించి వారి రీడింగ్ ప్రొఫెషియన్సీ లెవల్స్‌ను 5 స్థాయిలుగా వర్గీకరించారు. మొదటి స్థాయి విద్యార్థులు, వయసుకు తగిన జ్ఞానం లేకపోవడం, ఒకటి లేదా రెండు తెలిసిన పదాలను మాత్రమే గుర్తించడం, అర్థం చేసుకోవడం. రెండవ స్థాయి విద్యార్థులు వయస్సుకు తగిన జ్ఞానం కలిగి ఉండి ఒకటి లేదా రెండు తెలిసిన పదాలను గుర్తించగలగడం, పదాల మధ్య సంబంధాన్ని గుర్తించడం, చిత్రాలు ఉపయోగించి తెలియని పదాలు అర్థం చేసుకోగలగడం. మూడవ స్థాయి విద్యార్థులు సాధారణ విశ్లేషణ సామర్థ్యాన్ని కలిగి ఉండటం. సొంత జ్ఞానాన్ని వినియోగించి అర్థం చేసుకోవడం. నాలుగవ స్థాయి ఇచ్చిన సందర్భాన్ని అర్థం చేసుకోవడం, ఆశించిన స్థాయిలో అవగాహన మరియు ఒకాబులరీ కలిగి ఉండటం. ఐదవ స్థాయి విద్యార్థికి వయస్సుకు మించిన నైపుణ్యం కలిగి ఉండటం. ఒకాబులరీ, ఇంగ్లీషు పదాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం.

**తరగతి వారీగా రీడింగ్ ప్రొఫెషియన్సీ స్థాయి**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **4వ తరగతి** | **మొత్తం విద్యార్థులు 7288** | | | | |
| స్థాయి | 1 | 2 | 3 | 4 | 5 |
| శాతం | 10.9% | 22.7% | 29.3% | 24.6% | 12.5% |
| **5వ తరగతి** | **మొత్తం విద్యార్థులు 8268** | | | | |
| స్థాయి | 1 | 2 | 3 | 4 | 5 |
| శాతం | 12.8% | 23.2% | 30.5% | 22.8% | 8.7% |
| **6వ తరగతి** | **మొత్తం విద్యార్థులు 4209** | | | | |
| స్థాయి | 1 | 2 | 3 | 4 | 5 |
| శాతం | 10% | 19.8% | 28.7% | 24.9% | 12.7% |

ఈ సర్వేలోని పలు ఆసక్తికరమైన అంశాలను ఈ నివేదిక వెల్లడించింది. నాల్గవ తరగతిలో 12.5% మంది, ఐదవ తరగతిలో 8.7%మంది, ఆరవ తరగతిలో 12.7%మంది మాత్రమే వయస్సుకుమించిన ప్రతిభానైపుణ్యాలు ప్రదర్శించారు. 97% మంది విద్యార్థులు వయస్సుకు తగిన నైపుణ్యం, ఆంగ్ల ఒకాబులరీని ప్రదర్శించలేకపోయారు. కేవలం 33% మంది మాత్రమే ఇళ్ళ దగ్గర సొంతంగా చదువు కుంటున్నారు. మిగిలిన వారు ఇతరుల సహాయం తీసుకొని మాత్రమే చదవగలుగుతున్నారు. 63%మంది మాత్రమే రోజూ చదువుతున్నారు. 5వ తరగతి విద్యార్థులు అందరికంటే తక్కువ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

విద్యార్థులలో ఆంగ్ల పఠనానైపుణ్యాలు లేకపోవడానికి కారణం ఇంగ్లీషు వారి మాతృభాషకాకపోవడం, పాఠశాలల్లోనే ఇంగ్లీషు నేర్చుకునే అవకాశం కలిగి ఉండటం అని సర్వే అభిప్రాయ పడింది. దీనితోపాటు ఆంగ్లభాషలో చదవమంటే భయం, ఇంగ్లీషు పట్ల ఆసక్తిలేకపోవడం, వారికి ఇంటి వద్ద ఇంగ్లీషు నేర్పే పర్యవేక్షకులు లేకపోవడం కూడా కారణాలుగా చూపింది.

ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో విద్యార్థులలో ఇంగ్లీషు రీడింగ్ స్కిల్స్ లేకపోవడానికి సర్వేలో పేర్కొన్న అంశాలతోపాటు వ్యవస్థాపరమైన పలు ఇతర అంశాలు అంటే ఉపాధ్యాయ విద్యలో తగిన మార్గదర్శకాలు పాటించకపోవడం, ప్రైవేట్ పాఠశాలల్లో తక్కువ వేతనాలకు పనిచేసే, తగిన విద్యార్హతలు లేనివారిని ఉపా ధ్యాయులుగా నియమించడం, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఉండ వలసిన దానికంటే అధికంగా ఉండటం ఈ పరిస్థితులకు కారణం.

దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా కొనసాగడానికి అర్హతలేని వేలాదిమంది ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వారంతా 2019లోపు డిఎడ్ లేదా బిఎడ్ పూర్తి చేయాలని కోరడం, విద్యాహక్కుచట్టం నేటికి పూర్తిగా అమలు కాకపోవడం పాఠశాల విద్యావ్యవస్థ పట్ల పాలకుల నిర్లక్ష్యం తేటతెల్లం అవుతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ) మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

### సిఆర్‌టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఐటిడిఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు సుమారు 1800మంది ఉన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 800 పోస్టులు డిఎస్‌సి ద్వారా భర్తీ చేయనున్న నేపథ్యంలో సిఆర్‌టిలను ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైంది. ఆర్థికశాఖ పెండింగ్‌లో ఉన్న అన్ని పోస్టులను భర్తీచేయాలని అందులో సిఆర్‌టి లను అబ్జార్బ్ చేయాలని కోరడమైనది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు నిర్ణయం తీసుకుంటామని కమీషనర్ గారు హామీ ఇచ్చారు.

### ఐఇఆర్‌టి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

ఎస్ఎస్ఏ నందు 17 సంగులుగా పనిచేస్తున్న సహిత విద్య రిసోర్స్ ఉపాధ్యాయులలో అర్హత గలిగిన వారిని ఐఇడిఎస్‌జి స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ టీచర్ పోస్టులు భర్తీ చేయు సందర్భంగా ఆ పోస్టుల్లో అబ్జార్బ్ చేయవలసిందిగా విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### తిత్లీ తుఫాను ప్రాంతంలో పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

తిత్లీ తుఫాను తీవ్రతవల్ల శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర నష్టం జరిగింది. ఆ ప్రాంతంలో దెబ్బతిన్న పాఠశాలలకు మరమ్మత్తులు చేయించాలని, అవసరమైన చోట నూతన భవనాలు నిర్మించాలని ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలని, తుఫాను ప్రభావిత ప్రాంత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇవ్వాలని, ఆ ప్రాంతంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ఫీజును మినహాయింపు ఇవ్వాలని విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### కర్నూలు మండల ఎంఇఓ అక్రమ తొలగింపుపై విచారణ జరపాలి

కర్నూలు జిల్లా కర్నూలు రూరల్ మండలం ఎంఇఓగా పనిచేస్తున్న డి.రామశేషయ్యను అక్రమంగా విధులనుండి రిలీవ్ చేస్తూ విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, దీనిపై పూర్తి విచారణ జరపాలని పాఠశాల విద్య కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. దీనిపై విచారణ జరిపి నివేదిక పంపాలని కడప ఆర్‌జెడి గారికి ఆదేశాలు ఇవ్వడమైనది.

### బాలికలకు నాప్‌కిన్స్, సైకిళ్ళు ఇవ్వాలి

ఉన్నత పాఠశాలల్లో బాలికలకు అందరికీ నాప్‌కిన్స్ సరఫరా చేస్తూ 8,9 తరగతుల బాలికలకు సైకిళ్ళు సరఫరా చేస్తామని 2018-19 బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికి ఆచరణలో అమలు కానందున వెంటనే నాప్‌కిన్స్, సైకిళ్ళు సరఫరా చేయాలని విద్యాశాఖమంత్రి, ముఖ్యకార్యదర్శి కమీషనర్‌లకు ప్రాతినిధ్యం చేయడమైనది. విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి తగిన చర్యలు ప్రారంభించారు.

### 1997,1998 డిఎస్‌సిల్లో నియమింపబడిన ఎస్‌టి టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

Rc.No.2096/Estt-III/2016; తేది. 01. 08. 2018 ద్వారా డిఎస్‌సి 2000, 2001 ద్వారా నియమింపబడిన అన్‌ట్రైన్డ్ ఎస్‌టి టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చారు. అదే ఉత్తర్వులను 1997,1998 డిఎస్‌సిలలో నియమించబడిన అన్‌ట్రైన్డ్ ఎస్‌టి టీచర్లకు కూడా అమలు చేయాలని ప్రాతినిధ్యం చేయడమైనది.



పి.బాబురెడ్డి

### మహిళా ప్రయాణికులకు ప్రత్యక భోగీ కేటాయించాలి

మహిళా ఉద్యోగులతో పాటు జీవనోపాధికొరకు నిత్యం వేలాది మంది మహిళలు ప్రయాణాల్లో ఉన్నారు. ప్రయాణికుల రైళ్ళలో మహిళలకు ప్రత్యేకంగా 30 సీట్ల (కంపార్టుమెంట్‌లో సగం) కేటాయించియున్నారు. నేటి అవసరాలకు అదిసరిపోదు. కావున ప్రతి ప్రయాణికులు రైలు మహిళలకు ఒక ప్రత్యేక కంపార్టుమెంట్ కేటాయించాలని విజయవాడ రైల్వే డిఆర్ఎం కలసి ప్రాతినిధ్యం చేయడమైనది. వారు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### స్పెషల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

రూ.398/- జీతంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. 1991 తర్వాత నియమించ బడిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కలిపి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకం అమలు చేయాలని ప్రభుత్వానికి అనేకసార్లు ప్రాతినిధ్యం చేయడమైనది. ఇదే సమస్యపై యుటియఫ్ స్వతంత్ర పోరాటాలతో పాటు ఇటీవలకాలంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరాటాలు చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ప్రతిపాదనలు ఆర్థిక శాఖకి వెళ్ళాయి. ఆర్థిక శాఖ ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ అమలుకు మాత్రం ఆమోదం తెలిపింది. ఆ మేరకు జిఓ నం.71; తేది. 05. 11. 2018 ఉత్తర్వులు వెలువడ్డాయి.

నోషనల్ ఇంక్రిమెంట్స్ అమలుకు 122 కోట్లు ఆర్థిక భారం పడుతుందని త్రిప్పిపంపడమైనది.

యుటియఫ్, ఫ్యాప్టో అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది. 2014లో ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన హామీ నోషనల్ ఇంక్రిమెంట్లు. కావున అమలు జరపాలని తెలియజేశారు. అవసరమైతే ఆందోళనలకు సిద్ధం అవుదాం.

### పండిత, పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్

పండిత, పిఇటి పోస్టులు అన్ని ఒకేసారి అప్‌గ్రేడ్ చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేయడమైనది. యుటియఫ్ స్వతంత్ర కార్యాచరణతోపాటు ఫ్యాప్టో పోరాటంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. 2018 జులై 11వ తేదీన తీవ్ర నిర్బంధాలమధ్య జరిగిన ఫ్యాప్టో ధర్నా అనంతరం జులై 20వ తేదీన సిఎంఓ ఆదేశాలతో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యా కమీషనర్ ఆధ్వర్యంలో ఫ్యాప్టోతో జరిగిన చర్చలు అగ్రిమెంట్‌లో భాగంగా అన్ని పాఠశాలల్లోని పండిత, పిఇటి పోస్టుల అప్‌గ్రేడ్ చేయుటకు ప్రతిపాదనలు వెళ్ళాయి.

ఆర్థికశాఖ అధికారులు, సంబంధిత మంత్రులు, సిఎంఓ అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేసిన నేపథ్యంలో 10224 పండిత, 2603 పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం అంగీకారం ఉత్తర్వులు ఇవ్వడమైనది.



**యం.విజయగౌరి,** జిల్లా మహిళా కన్వీనర్, రాజమహేంద్రవరం

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ రాష్ట్ర మహాసభలు అక్టోబరు 3, 4, 5 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగాయి. మొదటి రోజు బహిరంగ సభ సందర్భంగా స్థానిక కోటిపల్లి బస్టాండ్ నుండి, సుబ్రహ్మణ్య మైదానం వరకు వేలాది మంది మహిళలతో ప్రదర్శన, బహిరంగ సభ జరిగాయి. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు బృందాకరత్ మహిళల్ని ఉద్దేశించి ఉత్తేజభరితంగా ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ళ తర్వాత కూడా దేశంలో మహిళలు రెండో తరగతి పౌరులుగా వున్నారని, ఈ విధానం మారాలని, అది పోరాటాలతోనే సాధ్యమని అన్నారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియంధావలే మాట్లాడుతూ 'ఆధునిక భారతంలో మహిళలు, చిన్నారులు పస్తులతో, పోషకాహార లోపంతో, రక్తహీనతతో మృతి చెందడం దారుణమని అన్నారు. 'మీరు వంట నేర్చుకోండి. మేము దేశాన్ని పాలిస్తాం' అని పాలకులకు చెప్పాలని మరియంధావలే అన్నప్పుడు మహిళలంతా పెద్ద ఎత్తున చప్పట్లు కొడుతూ స్పందించారు.

రెండవ రోజు రివర్ బే ఫంక్షన్ హాలులో జరిగిన ప్రతి నిధుల ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ జి.రోహిణి మాట్లాడుతూ నేటి పరిస్థితులకు తగ్గట్లుగా మహిళలు, యువతులు తమ లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలని దిశానిర్ధేశం చేశారు. మహిళల ఎదుగుదలకు వారిపై జరుగుతున్న లైంగిక హింస అడ్డంకిగా వుందని, మహిళలు శారీరకంగా కాస్త బలహీనమైనప్పటికీ, మానసికంగా బలవంతు లన్నారు. మహిళలు ఏమరుపాటుగా వుంటూ సమస్యలను ఎదుర్కోవాలని అన్నారు.

అమ్మాయిలతో ఇంట్లో పనులు చేయిస్తూ, అబ్బాయిలను బయటిపనులకు పంపడం తల్లిదండ్రులకు అలవాటుగా వుందని, ఈ పరిస్థితి తారుమారు కావాలని తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఛాన్సలర్ మృణాలిని పిలుపు ఇచ్చారు. మహిళల్లో చిన్ననాటినుండీ తాము బలహీనులమనే భావన ఉందని, దీన్ని చెరిపివేయాలని అన్నారు. పిల్లల్లో సమానత్వం భావనను తల్లిదండ్రులు ఇంటి నుండి, ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి నూరిపోయాలని ఆమె ఉద్భోదించారు. ఐద్వా మరో ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ గతంలో ఇంటికే పరిమితమైన మహిళలు నేడు వేదికలెక్కి మాట్లాడుతున్నారంటే అది వారిలో వచ్చిన చైతన్యమేనని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఎదిరించేందుకు మహిళలు సిద్ధం కావాలని అన్నారు.

ఈ సభలలో యు.టి.ఎఫ్ నుండి ప్రతి నిధులుగా తూర్పుగోదావరి జిల్లా సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ. శ్రీమణి, ఎన్.వి. రత్న కుమారి పాల్గొన్నారు. ఐద్వా రాష్ట్ర మహాసభల కొరకు యు.టి.ఎఫ్ (తూర్పుగోదావరి) జిల్లా మహిళా ఉపసంఘం ప్రచారాన్ని నిర్వహించి లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. మహాసభల్లో యు.టి.ఎఫ్ నుండి ఎం.విజయగౌరి యు.టి.ఎఫ్. మహిళా కన్వీనర్ సౌహార్ద్ర సందేశాన్ని ఇచ్చారు. మొదటి రోజు బహిరంగ సభకు జిల్లా నుండి 42 మంది మహిళా టీచర్లు, 2వ రోజు సెమినార్‌కు 38 మంది మహిళా టీచర్లు హాజరయ్యారు.

**కవిత** **అదే తేది**

– ఎల్.వి.చలం, శ్రీకాకుళం

అదే తేది (అక్టోబర్ 11) మా జీవితాల్లో చీకటి రోజు
మొన్న పైలిన్ నిన్న హుద్‌హుద్, నేడు తిత్లీ
కాకతాళీయమో! ప్రకృతికి ఉత్తరాంధ్రపై ప్రకోపమో!
అదే తేది మా జీవితాల్లో చీకటి రోజు
నేల తల్లిని నమ్ముకొని కూలినాలి చేసుకొని
ఆత్మాభిమానంతో ముందుకెలుతుంటే
ప్రకృతికి సైతం మాపై కనికరం లేదెందుకో
పైలిన్, హుద్‌హుద్ కెరటాల దెబ్బలు
పడిలేవడం నేర్పించాయని
తిత్లీ మాపై విళయతాండవం చేసింది
వెన్నువిరిగిన రైతన్నలు
మూగ జీవాల ఆర్తనాదాలు
వీధినపడ్డ దినసరి కార్మికులు
కనుమరుగైన ప్రకృతి అందాలు
ఏ చోటకెళ్ళినా మూగరోదనలే – ఎవర్ని కదిపినా కన్నీటి సంద్రాలే
మూత్రగండాలతో దినదినగండం
తోడైన జలగండం. వణికింది ఉద్దానం
చిగురులాకయ్యింది శ్రీకాకుళం–
అదే తేది. మా బతుకుకు తిరోగమనమైతే
అనుక్షణం నిరాశే! ఎవరిస్తారు భరోసా!

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అన్యాయం



డిఎస్సిలో ఖాళీ పోస్టుల భర్తీ నిరుద్యోగ యువతకు అన్యాయం చేసేలా ఉందని, సవరించి న్యాయం చేయకుంటే సిఎం ఇంటిని ముట్టడిస్తామంటూ డివైఎఫ్ఐ, యుటియఫ్ నేతృత్వంలో అక్టోబర్ 29న కలెక్టరేట్ ఎదుట నిరుద్యోగ ఉపాధ్యాయులు ధర్నా చేశారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చిన నిరుద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వ తీరును నిరశిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలంటూ నినదించారు. ఒక దశలో కలెక్టరేట్ ప్రధాన ద్వారాం ఎదుట బైటాయించి జిల్లా కలెక్టర్ డిఎస్సి పోస్టుల భర్తీపై సమాధానం చెప్పాలంటూ ఆందోళన చేశారు. వీరి పోరాటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముత్యాలరెడ్డి, జివి రమణ మద్ధతు ప్రకటించారు.

ధర్నానుద్దేశించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరిచేలా ఉందన్నారు. జిల్లాలో ఎస్‌జిటి పోస్టులు 700 వరకు ఖాళీలు ఉంటే సున్నా చూపడం పట్ల ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నారాయణ, చైతన్య విద్యా సంస్థలు జూనియర్ కళాశాలలను మింగేశాయని ఆరోపించారు. 2018 డిఎస్సి ఖాళీల నోటిఫికేషన్ రాష్ట్రంలో నిరుద్యోగ ఉపాధ్యా యులకు తీవ్ర అన్యాయం చేసేలా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం ఏడువేల పోస్టులు మాత్రమే చూపారని, చిత్తూరు జిల్లాలో మూడువేల పోస్టులు ఖాళీగా ఉంటే తక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రకటించి నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో విద్య, వైద్యరంగాలు నిర్వీయం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా రెండు వేల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ ఉపాధ్యాయులకు అన్యాయం చేయాలని చూస్తే ఛలో అసెంబ్లీకి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఎం జిల్లాలోనే అత్యధికంగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ఎస్‌జిటి పోస్టుల భర్తీ విషయంలో ప్రభుత్వం అన్యాయంగా ప్రవర్తిస్తోందన్నారు. ఐదుగురు ఉండాల్సిన పాఠశాలల్లో ఒక్కరిద్దరితోనే నడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల పోరాటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ డిఎస్సి నిరుద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే మూడు నెలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతోం దన్నారు. వేల రూపాయలు ఖర్చు చేసిన నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లెలా ప్రభుత్వం డిఎస్సిలో తక్కువ ఖాళీ చూపించదని విమర్శించారు. నిరుద్యోగులకు అన్యాయం చేయాలని చూస్తే వేలా మందితో సిఎం నివాసాన్ని ముట్టడిస్తామని డివైఎఫ్ఐ నాయకులు నరేంద్రం, చినబాబు, సందపీలు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఎన్.సోమ చంద్రశేఖర్‌నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి పరంధామనాయుడు, సాంబశివన్, రఘుపత్తిరెడ్డి, జయ రామయ్య, సాంబిరెడ్డి, పట్టాభి, డివైఎఫ్ఐ నాయకులు జాఫర్, రేవంత్ రెడ్డి, నాగరాజు, డిఎస్సి నిరుద్యోగ యువత జెఏసి నాయకులు శ్రీకాంత్, వేణు, నరేష్, షబ్బీరుల్లా, శ్రీనివాసులు, పృధ్వీ, హరి, ఉర్దూ జెఏసి నాయకులు హసపాహనుల్లా, సపుల్లాఖాన్ పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.ఏ. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



సర్వశిక్షా అభియాన్, అనంతపురం జిల్లాయందు పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బకాయిపడ్డ నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, అలాగే వారు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్.ఎస్.ఏ. కార్యాలయం ఎదుట 3 రోజులుగా ఎస్.ఎస్.ఏ. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరాహారదీక్ష శిబిరంలో ఆయన ప్రసంగించారు. 4 నెలల వేతనము చెల్లించకపోవడం దారుణమని, సమానపనికి సమానవేతనము చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానము తీర్పుఇచ్చినప్పటికి, అరకొర వేతనాలు చెల్లిస్తున్నారని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తు న్నారని, వెట్టిచాకిరినీ నివారించాల్సిన ప్రభుత్వం వాటిని ప్రోత్సహించ డము దారుణమని, ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల సహకారం తోనే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగుల శ్రమ దోపిడీ చేస్తూ వాళ్ళ రక్తం తాగుతున్నారని జిలాన్ విమర్శించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులంద రినీ రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్.ఎస్.ఏ. పి.డి.రామచంద్రా రెడ్డిని, ఎఫ్ఏఓ బాల మురళీ కృష్ణని కలిసి వివిధ సమస్యలపై చర్చించడమైనది. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒక నెలవేతనమును ప్రభుత్వం వారు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్.ఎస్.ఏ., జెఏసి చైర్మన్ విజయ్, సౌభాగ్య, బాబ్‌జాన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. దాదాపుగా 400మంది నిరాహారదీక్షా శిబిరానికి హాజరైనారు.

# మండలాల కౌన్సిల్ సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### నూతన కమిటీ



**సంతకవిటి :** యుటియఫ్ సంతకవిటి మండలశాఖ నవంబర్ 5న మండల కౌన్సిల్ సమావేశం ఎంఆర్‌సి వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలు, ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఆర్థిక నివేదికలను చర్చించి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి పక్కి వాసుదేవరావు వ్యవహరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న అదపాక దామోదరావును ఎంఇఓ శాంతకుమారికి సన్మానం చేయడం జరిగింది.

## విశాఖపట్నం జిల్లా

### యుటియఫ్ మండల కమిటీ ఎన్నిక



**దేవరపల్లి :** యుటియఫ్ మండల కమిటీ ఎన్నికలను స్థానిక మండల పరిషత్ పాఠశాలలో అక్టోబర్ 9న నిర్వహించారు. ఎన్నికలను యుటియఫ్ జిల్లా నాయకులు విక్టర్ సూర్యప్రకాష్‌రావు పర్యవేక్షించారని తెలిపారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదు




**కాజులూరు :** తూర్పుగోదావరి జిల్లా కాజులూరు కౌన్సిల్ అక్టోబర్ 28న కాకినాడ హోంనందు గణపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు పాల్గొని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సొమ్మును పారి శ్రామిక వేత్తలుకు దోచిపెడుతోందన్నారు. జిల్లా కార్యదర్శి చలపతి, పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ కుమార్ 102మంది ఉపాధ్యాయులు హాజయ్యారు.

### మండల నూతన కౌన్సిల్ సమావేశం




**గంగవరం :** తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ గంగవరం మండల నూతన కౌన్సిల్ సమావేశం స్థానిక ఎంఆర్‌సి భవనంనందు అక్టోబర్ 31న మండల యుటియఫ్ అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన జరిగింది. జిల్లా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ. ప్రసాదరావు "ప్రస్తుత రాజకీయాలు–ఉపాధ్యాయ ఉద్యమం" అనే అంశంపై ప్రారంభ ఉపన్యాసం చేసిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాల ద్వారా సాధించుకున్న వేతనాలు, సౌకర్యాలు, సర్వీస్‌రూల్స్, బదిలీ నిబంధనలు ప్రస్తుత పాలకులు తుంగలో త్రొక్కుతున్నారని, మన వాయిస్ వినిపించటానికి మన ఉద్యమ అభ్యర్ధి శాసనమండలికి వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపిరి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాషింగ్టన్, ప్రధానకార్యదర్శి కృష్ణ సుమారు 60మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నూతన మండల కౌన్సిల్



**ముక్తేశ్వరం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముక్తేశ్వరం, అయినవిల్లి, తూర్పుగోదావరి జిల్లాలో నూతన మండల కౌన్సిల్ సమావేశం నవంబర్ 4న జి.బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించడం

జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు మరియు జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు. సీనియర్ నాయకులు జె.సత్యనారాయణ, జి.గంగాద్రిరావు జెండావిష్కరణలు చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నిజాయితీపరులు, ప్రజలపట్ల నిలబడే వారిని ఎన్నుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసే విధంగా ప్రధాన రాజకీయ పార్టీల వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఎన్నికల అధికారి పి.వెంకటేశ్వరరావు సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

## పశ్చిమగోదావరి జిల్లా

### యుటియఫ్ పట్టణ కమిటీ నియామకం



**తణుకు :** అక్టోబర్ 5న తణుకులోని ఇందిరా ప్రియదర్శిని పాఠశాలలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి పిల్లా విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో తణుకు పట్టణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కార్యక్రమంలో సభ్యులు టిజే జయకుమార్, వి.వెంకటరమణ, పి.వెంకటరాయుడు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు



**వీవర్స్‌కాలనీ (పాలకొల్లు) :** నేడు ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నాయని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి విమర్శించారు. స్థానిక వీవర్స్‌కాలనీ సమతా మహిళా భవనంలో అక్టోబర్ 7న జరిగిన యుటియఫ్ మండల కౌన్సిల్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు పాలకొల్లు మండలశాఖ అధ్యక్షుడు కె.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపిమూర్తి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేశాయన్నారు. సామాజిక భద్రత కోసం పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. దీనికోసం పోరాడుతున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయించి ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నారని గోపిమూర్తి అన్నారు. ఉపాధ్యాయులను పాఠశాల బోధనకే పరిమితం చేయాలని, అనవసర యాప్‌లు వల్ల భవిష్యత్తులో బోధన కుంటుపడే అవకాశం ఉందన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్ధిని గెలిపించుకొనేందుకు ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

### టీచర్ల సమస్యలపై పోరాటం



**తాడేపల్లిగూడెం :** జిల్లాలో టీచర్లకు ఎదురయ్యే ప్రతీ సమస్య పరిష్కారానికి ఉపాధ్యాయ పక్షాన పోరాడేది యుటియఫ్ మాత్రమేనని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో అక్టోబర్ 6న జరిగిన తాడేపల్లిగూడెం మండల యుటియఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటియఫ్ బాధ్యుడిని నిలబెట్టబోతున్నామని అందుకోసం యుటియఫ్ కార్యకర్తలు విజయాన్ని సవాలుగా తీసుకొని మన అభ్యర్ధిని గెలిపించాలన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది.

## కృష్ణా జిల్లా

### సిపిఎస్ ను రద్దు చేయాలి




**తిరువూరు :** ఆర్థిక భద్రతలేని సిపిఎస్‌ను తక్షణం రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సత్య బిఇడి కళాశాలలో జరిగిన యుటియఫ్ శాఖ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎ.కృష్ణసుందరరావు హాజరై ప్రసంగించారు.

డిసెంబర్ 31లోపు పిఆర్‌సి, ఉమ్మడి సర్వీస్ రూల్సు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు శానిటరీ నాపికిన్స్ ఉచితంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### మండలశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**గుడ్లవల్లేరు :** యుటియఫ్ గుడ్లవల్లేరు మండలశాఖ వార్షిక కౌన్సిల్ సమావేశము అక్టోబర్ 5న గుడివాడనందు మండల అధ్యక్షుడు

టి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. మండల ప్రధానకార్యదర్శి కె.రత్నం వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యన్.రాజా, పరిశీలకునిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఏ.విశ్వమోహన్ హాజరైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కెఎస్ లక్ష్మణరావు హాజరై సిపిఎస్ విధానాన్ని తక్షణం రద్దు చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని, రాబోయే కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2015 నవంబర్ 1కి ముందు గ్రాడ్యుయేషన్ చేసిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే విధంగా ప్రతి ఒక్క యుటియఫ్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణా జిల్లా యుటియఫ్ జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనాథ్ మాట్లాడుతూ యుటియఫ్ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యావికాసం కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జె.ఝాన్సీ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎల్. నరేంద్ర పాల్గొన్నారు.

### యుటియఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికలు




**విస్సన్నపేట :** యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ ఎన్నికల అధికారిగా విస్సన్నపేట మండల యుటియఫ్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

**రెడ్డిగూడెం :** యుటియఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్‌కుమార్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాబోయే రోజుల్లో మరింత ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

### యుటియఫ్ నూతన కార్యవర్గం

**వత్సవాయి :** మండల యుటియఫ్ అధ్యక్ష,కార్యదర్శులుగా రెండవసారి అజ్మీర్ శ్రీను, ఎస్‌కె హుస్సేన్ సాహెబ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.



ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై తమవంతు పోరాడతామని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపట్ల చిత్తశుద్ధితో పోరాడుతున్న ఏకైక సంఘం ఒక్క యుటియఫ్ మాత్రమేనని అన్నారు. జిల్లా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు.

### ఉద్యమాలపై ఉక్కుపాదం చంద్రబాబు నైజం




**పెనమలూరు :** సిపిఎస్ విధానం రద్దు గురించి రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి వీడి రాజకీయ నిర్ణయం తెలియజేయాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. యుటియఫ్ పెనమలూరు మండలశాఖ వార్షిక కౌన్సిల్ సమావేశం కానూరు కృష్ణనగర్‌లో అక్టోబర్ 8న జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమస్యల సాధనకోసం ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు శాంతియుతంగా ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపటం చంద్రబాబు నైజం తెలియజేస్తోం దన్నారు. సిపిఎస్ విధానం రద్దు ఫ్యాప్టో పంతం అనీ, ఉద్యోగులు, కార్మికులతో పెట్టుకుంటే రానున్న ఎన్నికల్లో శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయమనీ టిడిపి ప్రభుత్వానికి ఎమ్మెల్సీ హెచ్చరించారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై సమరశీల పోరాటాలు సంఘం నిర్వహిస్తోం దని తెలిపారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కౌన్సిల్‌కు ఉన్నతమైన భావజాలం గలిగిన వారిని పంపే బాధ్యత గ్రాడ్యుయేట్లు అయిన మనపై ఉందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందర రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి తెలియజేశారు. అనంతరం పెనమలూరు మండల యూనిట్‌ను ఎన్నుకున్నారు.

### యుటియఫ్ మండల శాఖ ఎన్నికలు

**భూషణగుళ్ల (పెదపారుపూడి) :** ఎన్నికల అధికారిగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.రాంప్రసాద్ వ్యవహరిం చారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమా మహేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జి.రమేష్, ఎం.రోజా పాల్గొన్నారు.



**నూతన కార్యవర్గం ఎన్నిక**



**నాగాయలంక :** ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ పోరాడుతుందని సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. అక్టోబర్ 24న మండలశాఖ అధ్యక్షులు బి.సాంబశివరావు అధ్యక్షతన నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం స్థానిక యుటియఫ్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు తాతారావు మాట్లాడుతూ ఉద్యమబాటలో నడవాలని సూచించారు. జిల్లా కార్యదర్శి బి.గోపాలకృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లెనిన్, కోడూరు, అవనిగడ్డ, మోపిదేవి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**సమస్యల పరిష్కారమే ధ్యేయం**



**కంకిపాడు :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని యుటియఫ్ మండల కౌన్సిల్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అక్టోబర్ 31న సంఘ నూతన కార్యవర్గం ఎన్నికలను స్థానిక ఎంపిపి పాఠశాలలో నిర్వహించారు. ఎన్నికల పర్యవేక్షకురాలిగా సంఘ రాష్ట్ర మహిళా కార్యదర్శి పి.లీల వ్యవహరించారు. ఎన్నికల నిర్వహణ తీరును సంఘ జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్, జిల్లా ప్రతినిధి లక్ష్మీప్రసాద్‌లు పర్యవేక్షించారు.

## ప్రకాశం జిల్లా

**అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ ప్రకటించాలి**

**కందుకూరు :** సర్వీస్‌రూల్స్ లేనందున ప్రమోషన్లు లేక విద్యాభివృద్ధి కుంటుపడుతున్నదని, అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ ప్రకటించి తక్షణం ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందుకూరు, లింగసముద్రం, వలేటిపాలెం, పొన్నలూరు మండలాల యుటియఫ్ సంయుక్త సమావేశం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 28న వి.సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో డిప్యూటి ఇఓ, హెచ్ఎం, ఎస్ఏ, పండిట్, పిడి పోస్టులు ఖాళీగా ఉండి పర్యవేక్షణ కొరవడిందన్నారు. ప్రభుత్వం వెంటనే అడ్‌హాక్ రూల్స్‌తో ప్రమోషన్లు ఇవ్వాలని, పండిట్, పిడి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, 398 స్పెషల్ టీచర్ల సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్ టీచర్లకు సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఎయిడెడ్ టీచర్లకు అర్థవేతన సెలవు మంజూరు చేయాలని, సిపిఎస్ రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.



యుటియఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లో తీవ్రజాప్యం జరుగుతోందని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు నారాయణ, జిల్లా మహిళా కో–కన్వీనర్ టి.సరోజిని, ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు, యుటియఫ్ నాయకులు డి.అనూరాధ, బి.సుబ్బారావు, కె.సూర్యప్రకాశరావు, యు.మాధవరావు, కె.సీతామహాలక్ష్మి, ఎం.కోటేశ్వరరావు, పి.జాన్ విలియం, ఓవి రమణయ్య, సిహెచ్.ఉమామహేశ్వరరావు, ప్రాంతీయ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి**

**గుడ్లూరు :** ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు డి.వీరాంజనేయులు అన్నారు. గుడ్లూరు ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మండలస్థాయి సమావేశం అక్టోబర్ 28న జరిగింది. సమావేశానికి వై.మాల్యాద్రి అధ్యక్షత వహించగా వీరాంజనేయులు మాట్లాడారు.

నూతన కమిటీని ఎంఇఓ సి.కల్లయ్య అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం కమల్‌కుమార్, చేవూరు హెచ్ చంద్రమౌళేశ్వరరావు, యుటియఫ్ మాజీ కార్యదర్శి గొర్రెపాటి మధుసూదనరావు, అధ్యక్షుడు పి.మనోహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విజయ ఫ్లారెన్స్, దివి చిన్నమ్మాయి, పద్మావతి, తిరుపతిస్వామి, ఆదిలక్ష్మి, వెంకటరాజు, శ్రీలత, విజయలక్ష్మి కుమారిని నూతన కమిటీ సభ్యులు, ఎంఇఓ, సహచర ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## యుటియఫ్ నూతన కార్యవర్గం ఎంపిక



**అద్దంకి :** జిల్లాలో విద్యావ్యవస్థ మెరుగుపడేలా ఉపాధ్యాయులు దోహదం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అన్నారు. మండలం యుటియఫ్ కార్యవర్గ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 31న బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. సభకు ఆ శాఖ మండల అధ్యక్షుడు జగన్నాథం బాబూరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ఎస్.రవి మాట్లాడుతూ డిప్యుటేషన్‌పై అధికారుల నియామకంలో జిల్లా విద్యాశాఖాధికారి సరైన విధానాలు పాటించడం లేదన్నారు. కేవలం రాజకీయ నాయకుల వత్తిడులకు తలొగ్గి నిబంధనలు తుంగలో తొక్కుతున్నా రన్నారు. సరైన పాలనా వ్యవస్థ లేనట్లయితే విద్యావ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉందన్నారు. పొరపాట్లను ఎత్తిచూపుతూ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

### పట్టణ, మండల కమిటీ ఎన్నిక

**చీరాల :** విద్యారంగ పరిరక్షణకు యుటియఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి కె.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో యుటియఫ్ పట్టణ, మండల కమిటీ ఎన్నిక అక్టోబర్ 30న నిర్వహించారు. ఎంఇఓతో పాటు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, కార్యదర్శి భవనం శ్రీనివాసరెడ్డి, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు తదితరులు మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పాఠశాలల అభివృద్ధికి సంఘం విశేషకృషి చేస్తోంద న్నారు. ఈ సందర్భంగా చీరాల పట్టణ, మండలశాఖ కమిటీలను ఎన్నుకున్నారు.

### ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవాలి

**పామూరు :** ప్రభుత్వ విద్యావ్యవస్థను పరిరక్షించుకోవడం కోసం ఉపాధ్యాయులు ఒక్కటిగా కృషి చేయాలని యుటియఫ్ సీనియర్ నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాల ఆవరణలో నవంబర్ 4న యుటియఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేయాల న్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సైతం ఉపాధ్యాయులు మమేకం కావాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులందరూ ఒక్క తాటిపై నిలవాలని చెప్పారు. ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతిని కొనసాగించాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులందరూ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను త్వరితగతిన అమలు చేసి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అనంతరం పేట తిరుపతిరెడ్డి ఎన్నికల అధికారిగా యుటియఫ్ పామూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**నెల్లూరు జిల్లా**

## ఉపాధ్యాయుల కొరతతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం



**ఉదయగిరి :** సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వల్లే ఉన్నత పాఠశా లల్లో విద్యావ్యవస్థ చిన్నాభిన్నంగా తయారైందని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 28న ఉదయగిరి మండల యుటియఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తానన్న పాలకులు డిఎస్‌సి 2018 ప్రకటనలో పోస్టుల కోతలెందుకు పెట్టారని ప్రశ్నించారు. సర్వీస్ నిబంధనల సమస్యను పరిష్కరించి పదోన్నతులు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 23వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సిపిఎస్ విధానంపై పాలకుల వైఖరి తెల్పి సిపిఎస్ రద్దు కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్, ప్రత్యేక ఉపాధ్యా యుల నోషనల్ ఇంక్రిమెంట్లు తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటియఫ్ ఉదయగిరి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

**వెంకటగిరి, డక్కిలి :** సిపిఎస్ రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు సిహెచ్. శ్రీహరి డిమాండ్ చేశారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలు సంయుక్తంగా నిర్వహించిన విద్యా సదస్సులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 22000 ఖాళీలు వుంటే 7765 పోస్టులు భర్తీ చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిదర్శన మన్నారు. అననుకూల పరిస్థితులు ఉన్న స్కూళ్ళే నాశిరకం చదువు కారణమని అనేక రిపోర్టులు తెలియజేస్తున్నా ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పులేకపోవడం దురదృష్టకరమన్నారు. హైస్కూళ్ళలో సబ్జెక్ట్ టీచర్లులేక చదువు కుంటుపడుతోందని కావున వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ సమావేశాల్లో, పోరాటాల్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐక్యతే మన విజయాలకు కారణమన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసు దేవరావు మాట్లాడుతూ పునాది, సాధన చదువుకు ఆటంకం కల్గిస్తు న్నాయని, చదువు పోయి రాత, పరీక్షలు మిగిలాయన్నారు. కాల గమనంలో స్కూళ్ళకు కీడు చేస్తుందని ఆందోళన పద్దారు. తర్వాత జరిగిన మండల కౌన్సిల్ సమావేశాల్లో నూతన కార్యవర్గాలు ఎన్నుకోవడం జరిగింది.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** ప్రస్తుతం నా మూలవేతనం 36070. డిసెంబర్‌లో నా ఇంక్రిమెంట్ మరియు 6 సం॥ల స్కేలు వస్తాయి. వచ్చేనెల నుండి నా వేతనం ఎంతో తెలియజేయగలరు.

**- పి.సుజాత, ప॥గో॥**

**జవాబు :** డిసెంబర్ 1 నుండి ఇంక్రిమెంట్ కలుపుకొని మీ మూల వేతనం 37100 అవుతుంది. 6 సం॥లు నిండి 1వ తేదీ నుండి FR 22a(i) ప్రకారం మీ మూలవేతనం 38130 అవుతుంది.

**ప్రశ్న :** నా మూలవేతనం రూ.44870/-. నేను స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాను. నాకు పిల్లల ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందా? **- వి.మూర్తి**

**జవాబు :** వర్తిస్తుంది. అక్టోబర్ సంచికలోని ప్రశ్నోత్తరాలను పరిశీలించండి.

**ప్రశ్న :** ఓసి, బిసి ఉపాధ్యాయులు 2 సం॥లు స్టడీ లీవుపై ఏదైన కోర్సులో చేరినప్పుడు తిరిగి పాఠశాలలో ఎప్పుడు చేరాలి. వేసవి, దసరా సెలవులకు ముందు చేరి తదుపరి కొనసాగ వచ్చునా? స్టడీ లీవు అయిన తర్వాత ఇ.ఒ.ఎల్.తోపాటు హెచ్.పి.ఎల్., ఇఎల్ చేయ వచ్చునా?

**- ఎస్.శ్యామ్ ప్రసాద్, ప్రకాశం జిల్లా**

**జవాబు :** మీ కోర్సు పూర్తి అయ్యేంతవరకు స్కూల్‌లో చేరడానికి కుదరదు. అర్హతగల సెలవుతో వెళ్ళారు కాబట్టి ఇ.ఒ.ఎల్.తో పాటు హెచ్.పి.ఎల్., ఇ.ఎల్. కలిపి 180 రోజుల వరకు చేయవచ్చు.

**ప్రశ్న :** ఉపాధ్యాయులు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవచ్చునా? కనీసం ఎంత సర్వీసు పూర్తిచేసి వుండాలి.

**- ఎన్.జి.రావు, ఒంగోలు**

**జవాబు :** తీసుకోవచ్చు. 20 సం॥ల సర్వీస్ పూర్తికొని వుండాలి.

**ప్రశ్న :** మా తండ్రిగారు ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. నేను ఎస్‌సి / ఎస్‌టి ఉపాధ్యాయుడిని. నాకు ఆన్ డ్యూటీపై ఉన్నత చదువులకు అర్హుడనేనా?

**- ఎమ్.చంద్రశేఖర్‌బాబు, వాగుమడుగు, ప్రకాశం**

**జవాబు :** జిఓ నం.342 తేది.30.08.1977 ప్రకారం మొదటి తరం వారికి మాత్రమే ఆన్‌డ్యూటీ సౌకర్యం ఉంటుంది.

**ప్రశ్న :** పాఠశాలలో రాత్రి కాపలాదారు సెలవు రోజులలో విధులకు హాజరుకావటంలేదు. మిగిలిన రోజులలోకూడా సాయంత్రం 6 గం॥ల నుండి ఉ॥ 6 గం॥ల వరకు మాత్రమే ఉంటానని అంటున్నాడు. అతని విధులను తెలుపగలరు.

**- ఎన్.రామకృష్ణ, కొప్పర్రు, గుంటూరు జిల్లా**

**జవాబు :** రాత్రి కాపలాదారు పాఠశాల వదిలినప్పటినుండి తిరిగి పాఠశాల ప్రారంభమయ్యేంతవరకు వుండవలసి వుంటుంది. సెలవు రోజులలో సైతం కాపలాదారు బాధ్యతలు నిర్వర్తించాలి.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడికి సస్పెన్షన్ అనంతరం విధులలో చేరుటకు అనుమతిస్తూ సస్పెన్షన్ పీరియడ్‌లో కొంత కాలానికి జీతనష్టపు సెలవు, కొంతకాలం అర్ధజీతపు సెలవు, కొంతకాలానికి సంపాదిత సెలవు మంజూరు చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. సస్పెన్షన్ కాలంలో ఇచ్చిన సబ్సిస్టెన్స్ అలవెన్స్‌ను ఏవిధంగా సర్దుబాటు చేయాలి.

**- హుస్సేన్, దుగ్గిరాల**

**జవాబు :** సస్పెన్షన్ పీరియడ్‌లో అర్ధజీతపు సెలవుకు సమానంగా సబ్సిస్టెన్స్ అలవెన్స్ మంజూరు చేయబడుతుంది. జీత నష్టపు కాలానికి చెల్లించిన అలవెన్స్‌ను రికవరీ చేయాలి. సంపాదిత సెలవు కాలంలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు ఒక రోజు ఓ.డి.పై వెళ్ళటం జరిగింది. మరుసటి రోజు సి.ఎల్.పెట్టవచ్చా.

**- రత్నాకర్, తణుకు**

**జవాబు :** మా ఓ.డి. రోజుకు టి.ఎ, డి.ఎ చెల్లించి వుంటే సి.ఎల్. పెట్టరాదు. చెల్లించి ఉండకపోతే సి.ఎల్. పెట్టుకోవచ్చు.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుని డిఎస్‌సి ద్వారా ఎంపికై ఎస్.జి.టిగా ఉద్యోగంలో చేరారు. ఇటీవలకాలంలో ఆమె భర్త మరణించి నారు. ఆమె భర్త పెన్షన్‌తోపాటు డిఆర్ కూడ ఆమెకు చెల్లిస్తారా? **- బి.కె.యన్.మూర్తి, కృష్ణా జిల్లా**

**జవాబు :** డిఆర్ చెల్లిస్తారు. జిఓ ఎంఎస్ నం.51 ఆర్థిక; తేది. 08.05.2015 ప్రకారం ఉద్యోగి జీవిత భాగస్వామి మరణించినా ఆ ఉద్యోగికి ఫ్యామిలీ పెన్షన్‌తో పాటు డి.ఆర్. చెల్లిస్తారు. కారుణ్య నియామకం పొందిన వారికి మాత్రం డి.ఆర్.చెల్లించరు.

**ప్రశ్న :** నేను 1990 ఏప్రిల్‌లో స్పెషల్ టీచర్‌గా 398/- వేతనంపై 9 నెలలు పనిచేశాను. నా స్పెషల్ టీచర్ సర్వీసును ఎ.ఎ.ఎస్. కు కలుపుతూ ఉత్తర్వులు ఇచ్చారు కదా నాకు ఎప్పటి నుండి అరియర్ చెల్లిస్తారు.

**- ఎస్.మోహనరావు, విజయనగరం**

**జవాబు :** 1990-96 మధ్యలో స్పెషల్ టీచర్లుగా 398/- వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయుల స్పెషల్ టీచర్ సర్వీస్‌ను ఎ.ఎ.ఎస్.కి, పెన్షనరీ బెనిఫిట్స్‌కి కలుపుతూ జిఓ ఎంఎస్ నం.71 విద్య; తేది.05.11.2018న విడుదల చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మీ స్పెషల్ టీచర్ సర్వీస్ ఎ.ఎ.ఎస్.కు కలపబడుతుంది. అయితే అరియర్స్ చెల్లించబడవు. ☯

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**చిత్తూరు జిల్లా**

### మండల కౌన్సిల్ సమావేశం

**ములకలచెరువు :** యుటిఎఫ్ ములకలచెరువు మండల కేంద్రంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యదర్శి రమేష్, కోశాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో మండల ఎన్నికలు జరిగాయి.

**కర్నూలు జిల్లా**

### ఉపాధ్యాయ సమస్యలపై ఫలితం వచ్చేదాకా నిరంతర పోరాటం



**ఎమ్మిగనూర్ :** ఉపాధ్యాయులకు సంబంధించిన ఎలాంటి సమస్యలపైనైనా ఫలితం వచ్చేదాకా నిరంతర పోరాటం చేయడం యుటియఫ్‌కే సొంతం అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ అన్నారు. బనవాసిలోని జీవనోపాదుల వనరుల కేంద్రంలో యుటియఫ్ ఎమ్మిగనూర్ మండలశాఖ అధ్యక్షులు పి. పెద్దారెడ్డి అధ్యక్షతన "సమకాలీన ఉపాధ్యాయ ఉద్యమం – ఫలితాలు – పరిణామాలు" అనే అంశంపై అక్టోబర్ 10న జరిగిన విద్యాచైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై తమ సంఘం స్వతంత్రంగానూ, ఐక్యంగానూ చేసిన ఉద్యమాలు, రూ.398/–తో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీస్‌రూల్సు, పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్ అంతర్‌జిల్లా బదిలీలు తదితర సమస్యలపై స్వతంత్రంగానూ, ఐక్యం గానూ చేసిన పోరాటాలు, వాటి ఫలితాలు, పరిణామాల గురించి వివరించారు. పై సమస్యలు పరిష్కారానికి ఫలితం వచ్చేదాకా నిరంతర పోరాటాలు చేస్తామని చెప్పారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, వివిధ రకాల యాప్‌లు (అప్లికేషన్లు) తగ్గించి, బోధన చేసేందుకు అవకాశం కల్పించాలని, జిల్లా కేంద్రంలోని డిఇఓ కార్యాలయం, జెడ్‌పిపిఎఫ్, జెపిజిఎల్ఐ, మోడల్ బోర్డు, జిల్లా ట్రెజరీ, కలెక్టర్ కార్యాలయంలోని సమస్యలు స్థానికంగా పరిష్కరించకపోతే మరోసారి ఉద్యమిస్తామ న్నారు. అసలు డిఇఓ, కార్యాలయంలో అందుబాటులో లేకపోవడమే పెద్ద సమస్యగా మారిందన్నారు.

ఐటిఐటి రాష్ట్ర నాయకులు బి.రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సాచివేత వైఖరి ప్రదర్శిస్తున్నాయని, వారికి రాజకీయంగా బుద్ధి చెప్పాలన్నారు.

జిల్లా సహాధ్యక్షులు ఎస్.నాగమణి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల చైతన్యం మరింత పెరిగితేనే ఉపాధ్యాయ సమస్యలు మరింత వేగంగా పరిష్కారమవుతాయన్నారు. రైతు సంఘం నాయకులు హనుమంతు సందేశమిచ్చారు.

అనంతరం ఎమ్మిగనూరు (రూరల్), ఎమ్మిగనూర్ (అర్బన్), పెద్దకడుబూరు, నందవరం, మంత్రాలయం, యుటియఫ్ మండల శాఖల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నున్నారు. జె.యల్లప్ప, జె.సుధాకర్, ఎన్.నాగమణి, బి.రాఘవేంద్ర, ఆయా కమిటీలకు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

ఈ సమావేశంలో ఎస్.దావీదు, లక్ష్మన్న, పాపయ్య, నల్లారెడ్డి, వీరభద్రయ్య, జ్ఞానప్రకాష్, రవికుమార్, ఎం.రాజు, కౌలన్న, యు. రాజు, రామాంజనేయులు, నాగేశ్వరరావు, వీరుపాక్షి, రాజశేఖర్, రవీంద్రలాల్ పాల్గొన్నారు.

### మండల జనరల్ కౌన్సిల్ సమావేశం




**ప్యాపిలి :** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,ప్యాపిలి మండల శాఖ మండల కౌన్సిల్ సమావేశం ప్యాపిలి మండల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగినది. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు నరసింహుడు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు మాణిక్యం శెట్టి మరియు ఎన్నికల అధికారిగా సుబ్బారెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ హాజరయ్యారు. సభ ప్రారంభంలో సంతాప తీర్మానాన్ని మండల శాఖ సహాధ్యక్షులు లక్ష్మి నాయక్ ప్రవేశ పెట్టారు. తర్వాత రాష్ట్ర కార్యదర్శి సురేశ్ కుమార్ మండల శాఖ ప్రత్యేక కృషి ని కొనియాడారు. మండల శాఖ పనితీరు ని అభినందించారు. ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ప్రధాన కార్యదర్శి నివేదికను, కోశాధికారి చిన్నప రెడ్డి ఆడిట్ నివేదికను చదివి ప్రవేశపెట్టారు. తర్వాత నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**అనంతపురం జిల్లా**

### యుటియఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**డి.హీరేహాల్:** డి.హీరేహాల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూలులో అక్టోబర్ 30న యుటియఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవిందరాజులు ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మండలాల నూతన కమిటీ

| వ.నెం | మండలం | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షురాలు | ప్రధానకార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం జిల్లా | | | | | | | |
| 1 | సంతకవిటి | పి.గోపాలరావు | ఎస్.సత్యన్నారాయణ | డి.కృష్ణారావు | కె.రమాదేవి | ఎ.వెంకటప్పలనాయుడు | పి.నాగేశ్వరరావు |
| తూర్పుగోదావరి జిల్లా | | | | | | | |
| 1 | ముక్తేశ్వరం | బి.శ్రీనివాసరావు | జి.బంగార్రాజు | ఎం.ఎన్.వి.భాస్కరరావు | సిహెచ్.కృష్ణకుమారి | జి.నాగరాజు | ఎం.కిరణ్‌రెజా |
| పశ్చిమగోదావరి జిల్లా | | | | | | | |
| 1 | వీవర్స్‌కాలనీ | డి.వి.నరసింహారావు | కె.రాజశేఖర్ | పి.ఎస్.ఎం.వర్మ | ఎస్.కె.హమీదున్నిషా | వి.శ్రీనివాసరావు | వి.జగ్గారావు |
| 2 | తాడేపల్లిగూడెం | ఎం.సత్యనారాయణ | సిహెచ్.సురేష్‌బాబు | పి.విఘ్నేశ్వరరావు | పుష్పరాణి | పి.తిరుపతిరావు | పి.రాజేశ్వరరావు |
| కృష్ణా జిల్లా | | | | | | | |
| 1 | గుడ్లవల్లేరు | జి.శ్రీనివాసరావు | టి.శ్రీనివాస్ | ఎ.వి.రమేష్ | కె.టానీ | కె.రత్నం | పి.హరిశ్రీనివాస్ |
| 2 | విస్సన్నపేట | బి.ఎస్.ఎన్.రెడ్డి | వి.కిషోర్‌కుమార్ | ఎ.శ్రీనివాసరావు | పి.కస్తూరి | పి.రామకృష్ణారెడ్డి | జి.నాగేశ్వరరావు |
| 3 | రెడ్డిగూడెం | డి.శేషగిరి | టి.బాలభాస్కరరావు | కె.రవిబాబు | పి.భవానీ | ఎం.తిరుపతిరావు | ఈ.నాగేశ్వరరావు |
| 4 | వత్సవాయి | లక్ష్మణరావు | అజ్మీర్ శ్రీను | సురేష్‌కుమార్ | వరలక్ష్మి | ఎస్.కె.హుస్సేన్‌సాహెబ్ | సూర్యనారాయణ |
| 5 | తిరువూరు | ఎం.రాంబాబు | పి.నాగేశ్వరరావు | ఎం.బాలరాజు | ఎస్.ఉషారాణి | | ఎన్.వెంకటేశ్వర్లు |
| 6 | పెనమలూరు | ఎస్.నాగేశ్వరరావు | ఫణింద్రకుమార్ | అరుణకుమారి | శ్రీనివాస్ | జి.లక్ష్మిప్రసాద్ | షరీఫ్ |
| 7 | పెదపారుపూడి | వి.లక్ష్మణరావు | టి.వి.ఎం.రామకృష్ణ | బి.సత్యనారాయణ | వి.శ్యామలాంబ | పి.మోహన్‌బాబు | వై.సుధాకర్ |
| గుంటూరు జిల్లా | | | | | | | |
| 1 | కొల్లిపర | ఎన్.ఆర్.కె.రమేష్ | ఎమ్.దేవదాసు | కె.వి.భూపతినాయుడు | వి.హరిలక్ష్మికుమారి | పి.నేతాజి | డి.లక్ష్మణరావు |
| 2 | చెరుకుపల్లి | జె.శ్రీనివాసరావు | పి.వెంకటేశ్వరరెడ్డి | ఎం.సాంబశివరావు | టి.అనుపమ | టి.సుబ్బారావు | పి.అనిల్‌కుమార్ |
| 3 | రేపల్లె(టౌన్) | ఎల్.లక్ష్మీనారాయణ | షేక్ మహ్మద్ షరీఫ్ | పి.వరదాచార్యులు | వై.శివనాగపార్వతి | సిహెచ్.రాము | కె.ఎల్.వి.రమణ |
| 4 | వేమూరు | సీతారామమూర్తి | ఇస్మాయిల్ | ఎన్.శ్రీనివాస్‌కుమార్ | శారద | మరియదాసు | రవికుమార్ |
| 5 | కర్లపాలెం | కె.ధన్ | పేరం వెంకటేశ్వర్లు | పి.బాలాజీ | ఎం.ఇందుమతి | ఎం.డి.అక్రంఘోరి | సిహెచ్.ప్రభాకర్ |
| 6 | వట్టిచెరుకూరు | సిహెచ్.నాగేశ్వరరావు | జి.వెంకటేశ్వర్లు | ఏ.రాంబాబు | పి.విజయనిర్మల | ఏ.వి.సతీష్‌కుమార్ | ఎస్.కె.హుస్సేన్‌అహ్మద్ |
| ప్రకాశం జిల్లా | | | | | | | |
| 1 | ఒంగోలు రూరల్ | పి.శ్రీనివాసులరెడ్డి | ఎస్.వి.రంగారెడ్డి | యం.వెంకటేశర్లు | కె.ఝాన్సీలక్ష్మీభాయి | టి.వి.ఆర్.సుబ్బారావు | డి.శ్రీనివాసులు |
| 2 | టంగుటూరు | | | | | | |
| 3 | కొత్తపట్నం | యస్.హేమంత్‌కుమార్ | యం.రాఘవరావు | కె.నరసింహారావు | ఎ.అరుణకుమారి | టి.వి.రమణమూర్తి | కె.జయరామిరెడ్డి |
| 4 | యన్.జి.పాడు | యన్.వి.ప్రసాదరావు | ఇ.శ్రీనివాసులు | బి.మోహన్ | యల్.సుమతి | వైవెంకట్రావు | బి.ఆంజనేయులు |
| 5 | చీమకుర్తి | యన్.హరిప్రసాదరావు | యన్.వెంకటేశ్వరరావు | టి.నాగమల్లేశ్వరరావు | పి.హేమలత | పి.రమేష్ కుమార్ | సిహెచ్.శ్రీనివాసరావు |
| 6 | మద్దిపాడు | జి.శ్రీనివాసరెడ్డి | ఎస్.రాజశేఖరరెడ్డి | ఎన్.రమేష్‌బాబు | కె.సులోచన | యం.కోటేశ్వరరావు | బి.గంగాధరరావు |
| 7 | ఎస్.ఎన్.పాడు | | | | | | |
| 8 | అద్దంకి | షేక్.మస్తాన్‌వలి | జె.బాబురావు | పి.నాగభూషణం | జి.శ్రీదేవి | బి.చంద్రశేఖర్ | ఎల్.చంద్రశేఖర్ |
| 9 | కొరిశపాడు | కె.హరిబాబు | డి.పూర్ణచంద్రరావు | వి.అజయ్‌కుమార్ | సి.హెచ్.కృష్ణకుమారి | బి.శ్రీనివాసరావు | సి.ఏడుకొండలు |
| 10 | జెపంగులూరు | ఆర్.శ్రీనివాసరావు | యస్.వి.డి.వి.ప్రసాదు | కె.సోమశేఖర్ | కె.యం.విజయకుమారి | వి.ఏడుకొండలు | ఆర్.వి.శ్రీనివాసరావు |
| 11 | బల్లికురవ | ఎ.మోజస్‌లెవీ | యస్.శ్రీనివాసరావు | కె.శ్రీకాంత్ | కె.అనంతలక్ష్మి | పి.నాగేశ్వరరావు | జె.శ్రీనివాసరావు |
| 12 | ఎస్.మాగులూరు | బి.విజయశేఖర్ | జి.పుల్లారావు | జి.వెంకటేశ్వర్లు | షేక్.జానిబాజి | ఎస్.ముత్తారావు | కె.శివన్నారాయణ |
| 13 | మార్టూరు | టి.శ్రీనివాసరావు | షేక్.షబ్బీర్ | కె.లక్ష్మీకాంత్ | కె.అనితాశ్రీ | కె.రంగస్వామి | ఎ.ప్రశాంత్ |
| 14 | యద్దనపూడి | కె.లక్ష్మయ్య | పి.సిహెచ్.కాలేషావలి | యం.మదార్ వలి | సిహెచ్.వి.యస్.నారాయణమ్మ | పి.రవికుమార్ | ఎ.వంశీకృష్ణ |
| 15 | చీరాల రూరల్ | యం.వెంకటేశ్వర్లు | బి.బాలచంద్రరావు | జె.హర్షవర్ధన్‌రాజు | జి.ఎస్.జి.లక్ష్మి | యం.రవి | ఎ.డి.బాలాజి |
| 16 | వేటపాలెం | పి.జె.విల్సన్‌బాబు | బి.వెంకటేశ్వర్లు | యు.వేణుగోపాలరావు | ఎల్.అంజమ్మ | ఎస్.సాంబశివరావు | సిహెచ్.సతీష్ |
| 17 | చిన్నగంజాం | జి.వీరాంజనేయరావు | కె.నరసారెడ్డి | సి.హెచ్.వెంకటేశ్వర్లు | టి.సౌజన్య | ఎస్.కె.నాయబ్ రసూల్ | యస్.బాలశౌరి |
| 18 | పర్చూరు | కె.డి.వి.ప్రసాద్ | యం.డి.జహీరుద్దీన్ | యం.యస్.మీర్జాన్ | ఐ.అరుణాబీ | కె.కిషోర్ కుమార్ | కె.పురుషోత్తం |
| 19 | ఇంకొల్లు | పి.సత్యనారాయణ | కె.నాగేశ్వరరావు | సి.హెచ్.శివరామకృష్ణప్రసాద్ | ఎన్.సమత | పి.నాగేశ్వరరావు | కె.శ్రీనివాసరరావు |
| 20 | కారంచేడు | వి.బెనర్జీ | యు.భవానిప్రసాద్ | సి.హెచ్.రాజేష్ | ఆర్.పద్మావతి | జి.రమేష్ | పి.కోటేశ్వరరావు |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 21 | కందుకూరు | యస్.కె.హసన్ | పి.మురళీకృష్ణ | ఇ.ఆనందరావు | జి.రూతుమాణిక్యం | పి.వెంకటేశ్వర్లు | యం.వేణుగోపాల్‌రెడ్డి |
| 22 | గుడ్లూరు | వై.మాల్యాద్రి | యస్.వి.కుమారస్వామి | యస్.సూర్యనారాయణ | యస్.స్వర్ణలత | పి.శ్రీనివాసులరెడ్డి | యు.రవి |
| 23 | వి.వి.పాలెం | కె.పిచ్చయ్య | యం.మాధవరావు | యం.హనుమంతరావు | కె.మాధవి | జి.సతీష్ | సిహెచ్.శ్రీనివాసులు |
| 24 | పొన్నలూరు | కె.మాల్యాద్రి | టి.వెంకటేశ్వర్లు | బి.వి.యల్.యన్.మూర్తి | సిహెచ్.పద్మావతి | జి.మాధవరావు | పి.వెంకటేశ్వర్లు |
| 25 | కొండపి | ఎ.శ్రీనివాసరావు | యం.మాలకొండయ్య | పి.కృష్ణమూర్తి | యం.వరమ్మ | జి.సురేష్‌బాబు | పి.శ్రీను |
| 26 | జరుగుమల్లి | యు.శ్రీనివాసన్ | పి.వెంకటరావు | యం.మల్లిఖార్జున | యం.రజిని | యం.సురేష్‌బాబు | జి.హనుమంతరావు |
| 27 | ఎస్. కొండ | వి.సుబ్బారెడ్డి | జి.శ్రీనివాసులు | డి.బాలకోటయ్య | యన్.వి.సి.ఉమ | యం.మల్లిఖార్జునరావు | కె.వి.రమణారావు |
| 28 | ఉలవపాడు | వి.శ్రీధర్‌రెడ్డి | కె.శ్రీనివాసులు | యస్.జాలయ్య | కె.విజయలక్ష్మి | బి.కోటేశ్వరరావు | యన్.మురళీకృష్ణ |
| 29 | లింగసముద్రం | ఐ.యల్.నారాయణ | వై.రామచంద్రయ్య | టి.సుధాకరరావు | డి.శ్రీలక్ష్మి | డి.మాధవరావు | ఐ.చంద్రశేఖర్ |
| 30 | కనిగిరి | పి. పదిలంబాబు | షేక్‌ఖాజానాయబ్‌రసూల్ | యు. రమణయ్య | యల్. ఆదిలక్ష్మమ్మ | కె. సురేంద్రరెడ్డి | యన్. కిరణ్‌కుమార్ |
| 31 | హెచ్.యం.పాడు | డి.రవీంద్రరెడ్డి | యు.వి.నారాయణరెడ్డి | కె.వెంకటేశ్వర్లు | కె.సుష్మ | యస్.కె.ఎ.కె.జిలాని | షేక్.ఖాజామొహిద్దీన్ |
| 32 | పామూరు | జి.వేమనారాయణ | బి.మాధవరావు | యం.నారాయణరెడ్డి | బి.వి.లక్ష్మి | కె.నాగేశ్వరరావు | డి.ఉదయకుమార్ |
| 33 | వెలిగండ్ల | బి.ఋష్యేంద్రకుమార్ | యం.ఖాశింషరీఫ్ | ఎ.శ్రీనివాసులు | బి.సరోజినీదేవి | వి.వెంకటేశ్వరరెడ్డి | ఎస్.వెంకటేశ్వర్లు |
| 34 | సి.ఎస్.పురం | జి.లక్ష్మీనారాయణ | ఎ.లక్ష్మణరావు | ఎస్.సురేష్ | పి.నారాయణమ్మ | ఐ.కొండయ్య | డి.నాగేశ్వరరావు |
| 35 | పి.సి.పల్లి | పి.వి.రమేష్‌బాబు | పి.వి.రమణయ్య | సిహెచ్.లక్ష్మీనారాయణ | బి.శారదమ్మ | జి.నాగిరెడ్డి | వై.శ్రీనివాసచారి |
| 36 | పొదిలి | యం.జాఫర్‌జిలాని | డి.బాలకాశిరెడ్డి | యం.నాగార్జునరావు | ఎ.మాధవి | పి.వెంకటేశ్వర్లు | బి.డి.ప్రసాదు |
| 37 | కొనకనమిట్ల | ఒ.సీతారామయ్య | పి.జవహర్‌బాబు | జె.వెంకటేశ్వర్లు | డి.చిన్నమ్మాయి | జి.శ్రీనివాసులు | షేక్.అక్బర్ |
| 38 | మర్రిపూడి | సిహెచ్.సుబ్బారావు | యన్.శ్రీనివాసులరెడ్డి | వి.భాస్కర్ | పి.ఆశాలత | సిహెచ్.లింగయ్య | సిహెచ్.కోటేశ్వరరావు |
| 39 | దరిశి | పిరంగయ్య | బి.బాస్కర్‌రెడ్డి | జి.విజయకిషోర్ | యస్.మల్లేశ్వరి | యు.పెంచలయ్య | బి.రామాంజనేయులు |
| 40 | తాళ్ళూరు | డి.అంకులు | వై.శ్రీనివాసరెడ్డి | టి.శ్రీనివాస్ | ఎ.రోజమ్మ | యస్.కోటయ్య | బి.మణికుమార్ |
| 41 | ముండ్లమూరు | జె.ప్రతాప్ | జి.కోటేశ్వరరావు | పి.శ్రీనివాసరావు | పి.కవిత | కె.రవీంద్రబాబు | ఐ.రామారావు |
| 42 | దొనకొండ | | | | | | |
| 43 | కురిచేడు | జె.రామయ్య | ఎ.శ్రీనివాసరెడ్డి | డి.జాన్‌బాబు | కె.హిల్డానైటింగేల్ | యు.మాధవరావు | యం.శ్రీనివాసరావు |
| 44 | తర్లుబాడు | కె.బ్రహ్మానందం | యన్.చంద్రశేఖరయ్య | కె.వి.జగన్ బాబు | పి.రాహేలమ్మ | సి.హెచ్.కృష్ణారెడ్డి | షేక్.మస్తాన్‌సాహెబ్ |
| 45 | మార్కాపురంరూరల్ | కె.నాగరాజు | కె.శ్రీనివాసులు | పి.వెంకటేశ్వర్లు | కె.గ్రేస్‌లలిత | పి.చలమయ్య | కె.వెంకటేశ్వర్లు |
| 46 | పి.దోర్నాల | యం.వర్ధన్ | సి.హెచ్.రామసుబ్బారెడ్డి | డి.వి.సుబ్బారెడ్డి | పి.రమణమ్మ | యు.బాలగురువులు | బి.కళ్యాణ్ చక్రవర్తి |
| 47 | పెద్దారవీడు | జె.మాధవరావు | యు.వెంకటరావు | వై.పాపయ్య | పి.రూతుకుమారి | పి.వీరభద్రారెడ్డి | వి.రాజేష్ |
| 48 | వైపాలెం | టి.చెన్నయ్య | డి.బాలూనాయక్ | కె.సుబ్బారావు | కె.పద్మావతిదేవి | డి.మల్లిఖార్జునరెడ్డి | పిసిహెచ్.వికృష్ణారావు |
| 49 | త్రిపురాంతకం | కె.నాగభూషణం | బి.సురేష్‌బాబు | ఆర్.వి.రామాంజనేయులు | ఎ.రవణ | ఎ.సుందర్‌రెడ్డి | బి.శ్రీనివాసులు |
| 50 | పుల్లలచెరువు | కె.బాలునాయక్ | కె.రాజారావు | యస్.కె.ఫిరోజ్‌సాహెబ్ | ఆర్.కోటేశ్వరమ్మ | జె.కాటమరాజు | యస్.కె.చాంద్‌బాషా |
| 51 | గిద్దలూరు | పి.ఖాశింఖాన్ | వి.మురళీమోహన్‌రెడ్డి | యం.సత్యనారాయణరెడ్డి | బి.అనురాధ | సి.హెచ్.ఆవులరాజు | పటాన్ హకీం |
| 52 | రాచర్ల | ఎన్.ప్రభుదాస్ | జి.శాయన్న | సి.వీరాంజనేయులు | వై.వి.రంగమ్మ | ఎస్.జయచంద్రారెడ్డి | వై.మురళీశ్రీధర్‌రెడ్డి |
| 53 | కొమరోలు | జి.సుబ్బారెడ్డి | బి.భాస్కరరెడ్డి | పి.నాగార్జునరావు | ఎస్.జ్యోతి | సి.వి.సుబ్బారెడ్డి | వై.వెంకటేశ్వరరెడ్డి |
| 54 | బి.పేట | కె.అంకిరెడ్డి | ఎ.నాగేశ్వరరావు | కె.శ్రీనివాసకుమార్ | ఎ.లక్ష్మిప్రియ | ఎన్.మధుసూదనరెడ్డి | కె.వై.వి.రమణయ్య |
| 55 | కంభం | పి.రషీదుల్లాఖాన్ | వి.వెంకటేశ్వర్లు | ఐ.సుబ్బారెడ్డి | షేక్.రహమతున్నీసా | షేక్.ఖాశింపీరా | షేక్.షరీఫ్ |
| 56 | అర్ధవీడు | కె.కాశయ్య | కె.చలమారెడ్డి | యం.రామకుమార్ | కె.డెబోరా | కె.సునీల్‌కుమార్ | యస్.కె.రహిమాన్ |
| 57 | చీరాల టౌన్ | కె.సుబ్బారావు | పి.సురేష్ | బి.పిచ్చయ్య | సి.హెచ్.మాధవి | షేక్.జానీబాషా | ఎస్.వి.సుబ్బారెడ్డి |
| 58 | ఒంగోలుటౌన్ | సి.హెచ్.వి.రమణ | యన్.ఏడుకొండలు | జి.రామయ్య | డి.జోత్స్నాదేవి | సిహెచ్.లక్ష్మీనారాయణ | యం.బాలరాజు |
| 59 | మార్కాపురంటౌన్ | సిహెచ్.వెలుగొండారెడ్డి | డి.వెంకటరెడ్డి | పి.ప్రసాద్ | ఐ.బేబిరాణి | యన్.వీరకుమార్ | ఎం.శ్రీనివాసనాయక్ |
| నెల్లూరు జిల్లా | | | | | | | |
| 1 | ఉదయగిరి | పి.వెంకటేశ్వరరెడ్డి | జి.ఎలీషా | ఎన్.రామకృష్ణ | వై.శారద | జి.సుబ్బారెడ్డి | షేక్ నస్రుల్లా |
| 2 | వెంకటగిరి | కె.ప్రభాకర్ | బి.సోమశేఖర్ | ఎ.వెంకటేశు | ఏ.వి.గీతాంజలి | ఎ.వెంకటేశ్వర్వులు | ఎం.రమణయ్య |
| 3 | డక్కిలి | ఓ.రమేష్‌బాబు | డి.వెంకటేశ్వర్లు | డి.నరేష్ | ఎం.భాగ్యలక్ష్మి | ఎం.వెంకటేశ్వర్లు | సిహెచ్.సురేష్‌బాబు |
| కర్నూలు జిల్లా | | | | | | | |
| 1 | ప్యాపిలి | బొజ్జన్న | రఘునాయక్ | చిన్నపరెడ్డి | లక్ష్మిదేవి | నరసింహారెడ్డి | వెంకటమోహన్ |
| అనంతపురం జిల్లా | | | | | | | |
| 1 | డి.హీరేహాల్ | ఎ.బసవరాజు | టి.హనుమంతప్ప | సి.రమేష్‌బాబు | కుసుమవతి | కె.బాలరాజు | |

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### రాష్ట్ర కేబినెట్ సమావేశంలో విద్యారంగ సమస్యలు చర్చించి పరిష్కరించాలి




రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సిపిఎస్ రద్దు, 100% భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల అప్‌గ్రేడేషన్, సర్వీస్ రూల్స్ సమస్య, ప్రమోషన్లు అమలు, 11వ పిఆర్‌సి అమలుపై చర్చించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవంబర్ 4న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహనరావు అధ్యక్షతన జరిగింది.

కె.ఎస్.ఎస్.ప్రసాద్, గొంటి గిరిధర్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో యుపి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, భాషా పండితులు, పిఇటిలతో బాటు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు కూడా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ అన్ని మండల యూనిట్స్ కౌన్సిల్స్‌ని పూర్తిచేసుకోవాలని, నవంబర్ 18న టెక్కలిలో జరుగు జిల్లా కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు సత్వరం పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, కార్యదర్శులు సదాశివుని జగదీశ్వరరావు, ఆరిక భాస్కరరావు, పి. ధర్మారావు, దండు ప్రకాశరావు, యండ ఉమాశంకర్, కె.గౌరి నాయుడు, జి.కోదండరావు, హెచ్.అన్నాజీరావు, పి.వాసు, కె.చంద్ర రావు, తమ్మినేని వైకుంతరావు, ఎల్.వి.చలం, లండ బాబూరావులు చర్చలలో పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి



**కోటబొమ్మాళి:** ప్రభుత్వం తక్షణమే సిపిఎస్ రద్దు చేయడంతో పాటు 34% ఐఆర్, 68% ఫిట్‌మెంటుతో 11వ పిఆర్‌సిని ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ డిమాండ్ చేశారు. కోటబొమ్మాళిలో యుటియఫ్ అధ్యక్షుడు వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భాషా పండితులు, పిఇటి పోస్టులు 100% అప్‌గ్రేడ్ చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించి పదోన్నతులు కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కామేశ్వరరావు, సహాధ్యక్షుడు బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శి కోరాడ వైకుంత రావు, నాయకులు రమేష్‌పట్నాయక్, గొండు నారాయణరావు, రామ కృష్ణ, సామ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### సిపిఎస్ అంతానికి భవిష్యత్ పోరాటాలను ఉధృతం చేస్తాము



విజయనగరం జిల్లా యుటియఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం అక్టోబర్ 10న జిల్లా పరిషత్ మినిస్టీరియల్ కార్యాలయంలో అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రారంభిస్తూ బహుముఖ కార్యక్రమాల్లో భాగంగా సిపిఎస్ రద్దు, సర్వీసురూల్సు సాధన, విద్యా రంగ పరిరక్షణకై భవిష్యత్ ఉద్యమాలు నిర్వహించాల్సి వుంటుందని పిలుపునిచ్చారు. 11వ పిఆర్‌సి కమిటీ యుటియఫ్ చేసిన ప్రతి పాదనలను వివరించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి మాట్లాడుతూ విద్యలో కార్పొరేటీకరణ మరింత వేగవంతం చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడతు న్నాయని పబ్లిక్ ఎడ్యుకేషన్ రక్షణ, బలోపేతంకై కృషి చేస్తూ విధానాల రద్దుకై పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ స్థానిక విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై డిఇఓ, కలెక్టరుకు చేసిన ప్రాతినిధ్యాలను వివరించారు. పార్వతీపురం హెచ్.ఆర్.ఏ.కు సంబంధించి మనం చేసిన కృషి ఫలితంగా గెజిట్‌ను విడుదల చేశారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు సంబంధించి సంఘం ముందు పీఠిన ఉండి చురుకుగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. నిర్మాణంలో భాగంగా మండల, పట్టణ కౌన్సిల్స్‌ను పూర్తి చేయాలని, ఆడిట్‌లు అన్ని శాఖలు నిర్వహించాలని చెప్పారు. భవిష్యత్ కర్తవ్యాల ప్రతిపాదనలపై అన్ని శాఖలు చర్చలలో పాల్గొన్నాయి. రాష్ట్ర కార్యదర్శి డి.రాము సందేశం ఇచ్చారు.

సమావేశంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, కోశాధికారి రమేష్‌పట్నాయక్, జిల్లా కార్యదర్శులు ఎ.సత్య శ్రీనివాస్, జి.పార్వతి, ఎం.అప్పలనాయుడు, జె.ఈశ్వరరావు, పి.మధుసూధనరావు, సిహెచ్.భాస్కరరావు, బి.విజయ్ కుమార్, రాధా భవానీ 34 మండలాలు, 4 పట్టణాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### సిపిఎస్ రద్దుకు పోరాటం ఉధృతం




**తాడేపల్లిగూడెం :** సిపిఎస్ రద్దు కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో యుటియఫ్ జిల్లా కమిటీ సమావేశం అక్టోబర్ 21న పి.జయకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సాబ్జీ, బాబురెడ్డి మాట్లాడుతూ ఫ్యాప్టో పోరాటాల సందర్భంగా విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, పండిట్, పిఇటి పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని, అడ్‌హాక్ పద్ధతిలో ప్రమోషన్లు ఇచ్చి హైస్కూల్లో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చాలని, డిఎస్ 2018 ప్రకటించిన 22 వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం నిరంతరం పాటుపడుతుందని స్పష్టం చేశారు. పిఆర్‌సి అమలయ్యేలోపు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, నాయకులు ఏకెవి రామభద్రం, కె.హరిప్రియ, జి.వి.సూరరాజు, పి.శివప్రసాద్, వి. కనకదుర్గ, పి.వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయకుంటే పోరాటం ఉధృతం




**భీమవరం :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకుంటే పోరాటం ఉధృతం చేస్తామని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ హెచ్చరించారు. 2004 తరువాత నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీవిరమణ చేసిన తరువాత వారి జీవన భద్రతగా ఉన్న పెన్షన్‌ను రద్దు చేశారని, దీనివల్ల చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. అక్టోబర్ 7న పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని అనేక పోరాటాలు చేశామని, ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోకుండా కమిటీలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోకపోతే అవసరమైతే ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. స్పెషల్ టీచర్స్‌కు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని, పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, రేషనలైజేషన్ ప్రకారం అవసరమని గుర్తించిన 5400 స్కూల్ అసిస్టెంట్, 1056 పిఇటి పోస్టులు, 269 ఐఆర్‌పిలు, ఖాళీగా ఉన్న ఎస్‌జిటి పోస్టులను డిఎస్‌సి 2018 చేర్చాలని డిమాండ్ చేశారు. అంతర్‌జిల్లాల బదిలీల ఉత్త ర్వులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, ఎం.ఐ.విజయకుమార్, నాయకులు పిఎస్ విజయరామరాజు, శేష, జోగిబాబు, కె.యోహాను, జి.అబ్రహం, ప్రసాద్, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న అన్‌ఎయిడెడ్ అధ్యాపకులను రెగ్యులర్ చెయ్యాలి

**భీమవరం :** వివిధ రకాల ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న అన్‌ఎయిడెడ్ అధ్యాపకులను రెగ్యులర్‌చేసి వారికి టైమ్ స్కేలు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 10న ఆయన భీమవరం డిఎన్ఆర్ కళాశాల మరియు ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, పెన్షనర్, ఎస్‌టిఓ, ఎంఆర్ఓ కార్యాలయాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్‌ఎయిడెడ్ అధ్యాపకులు తమను రెగ్యులర్ చేసి, టైమ్‌స్కేలు ఇచ్చే విధంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రస్తావన చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపి మూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, ఎం.ఐ.విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, మల్లుల శ్రీనివాస్, జి. సుధాకర్, టి.వెంకటేశ్వరరావు, కె.రవికుమార్, కె.వామనమూర్తి. జిల్లా అధ్యక్షులు పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా

## సంపద సృష్టించే వారి పక్షాన నిలబడేవారినే ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలి



సమాజ అవసరాల కోసం శ్రమద్వారా సంపద సృష్టించే పేద వర్గాల పక్షాన నిలబడే వారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. యుటియఫ్ గుంటూరు జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన వైన్ డీలర్ కళ్యాణ మండపంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్కె సాబ్జీ మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒక రాజకీయ ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తీసుకొచ్చి నిరంతరం ప్రజలలో వుంటూ, ప్రజల తరపున ప్రత్యక్ష పోరాటాలు చేస్తున్నారని అభినందించారు. కొద్దిమంది ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీలు పోరాటానికి ముందు ముఖ్యమంత్రిని, అధికారులను కలిసి సమస్యలు పరిష్కారమవుతాయని ఉద్యమాన్ని నీరుకార్చే వారి పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. సిపిఎస్‌ని రద్దు చేసుకోవ డానికి చేసిన మిలిటెంట్ పోరాటాలను విజయవంతం చేసిన కార్యకర్తలందరికి అభినందనలు. భవిష్యత్‌లో సిపిఎస్ రద్దు కోసం జరిగే పోరాటాల్లో ఉమ్మడి ఉద్యమాల్ని నిర్మించి తుదకంటా పోరాటం చేస్తామని చెప్పారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయ ఉద్యమంతో కలిసి పని చేయడం ద్వారా మా బాధ్యతను నెరవేర్చుకొన్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల పట్ల వారి సమస్యల పట్ల నిరంతరం కృషి చేసామని తెలిపారు. మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ డిఎస్‌సి ద్వారా 22వేల ఉపాధ్యా యుల పోస్టులు పూర్తి చేయడానికి ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిఆర్‌సికి సంబంధించి ఐ.ఆర్.ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ పై సూచనలు చేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు రిపోర్టు ప్రవేశపెట్టారు. కోశాధికారి ఎండి గౌస్, సహాధ్యక్షులు జి.విజయసారధి, బి.ఆదిలక్ష్మి, కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.కళాధర్, జి.శివపూర్ణయ్య, ఏ.ఎన్.కుసుమ కుమారి, ఎన్.సుందరరావు, పిఐ పాల్‌రాజు, బి.నరసింహారెడ్డి, ఎస్.కె.గాలిబ్ సాహెబ్, జి.ఆదినారాయణ, ఎస్.కె.షకీలాబేగం, వెంకటరెడ్డి, దౌలా, రమేష్, జి.శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**ఒంగోలు టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ప్రతి ఉపా ధ్యాయుడి బాధ్యత అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి పిలుపు నిచ్చారు. యుటియఫ్ మహిళా ఉద్యమ శిక్షణా తరగతులు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అక్టోబర్ 9న నిర్వహించారు. యుటియఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు పి.రాజసులోచన అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యారంగ పరిణామాలు–మహిళా ఉపాధ్యాయినులు అంశంపై శ్రీదేవి మాట్లాడారు. విద్యారంగంలో చాలా మార్పులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుటకు ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుత పరిస్థితులు – మహిళల స్థితిగతులు అంశంపై ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమాదేవి మాట్లాడారు. పాఠశాలల్లో చిన్నప్పటి నుండి నైతిక విలువలు, లింగబేధం, వివక్షత, అరాచకాలు వంటివి జరగకుండా వాటి విలువలు గురించి విద్యార్థులకు తెలియజేయా లన్నారు. ఈ తరగతుల్లో యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస రావు, యుటియఫ్ మహిళా విభాగం నాయకులు జి.ఉమామహేశ్వరి, లెనీనా, ప్రేమమ్మ, జానమ్మ, జాన్సీపాల్, టి.సరోజిని, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.రవి, పి.రమణారెడ్డి, నాయకులు డి.వీరాంజనేయులు, లక్ష్మీనారాయణ, చిన్నస్వామి పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్చాలి



**కనిగిరి :** ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల ల్లోనే చేర్పించాలని జెడ్‌పి చైర్మన్ ఈదర హరిబాబు పిలుపునిచ్చారు. అక్టోబర్ 7న పిసిపల్లి హైస్కూల్‌లో యుటియఫ్ కనిగిరి ప్రాంతీయ విద్యాసదస్సు కె.వి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఈదర హరిబాబు మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల వల్ల దేశం భ్రష్టు పట్టిపోతోందన్నారు. జాతి పునర్నిర్మాణం జరగాలని, అది ఉపాధ్యా యులు, విద్యార్థుల వల్లే సాధ్యమని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపిలో గత నాలుగేళ్లలో లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో తగ్గారని తెలిపారు. ఢిల్లీ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. కేరళలో ఒక్కొక్క ప్రభుత్వ హైస్కూల్‌కు రూ.3 కోట్ల వంతున అక్కడి ప్రభుత్వం నిధులు కేటాయించి బలోపేతం చేసిందన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ఆ పై ఉన్న విద్యను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటీకరణ చేసి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు. డిజిటల్, వర్చువల్ క్లాసులను ఏర్పాటు చేశామనే ప్రభుత్వం కంప్యూటర్ ఆపరేటర్లు, డేటా ఆపరేటర్లను నియమించలేదన్నారు.

కనిగిరి శాసనసభ్యులు కదిరి బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అధికసంఖ్యలో విద్యార్థులు చేరడానికి టిడిపి ప్రభుత్వం చేపట్టిన విధానాలే కారణమన్నారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ముందుగా హైస్కూల్ నుండి ప్రభుత్వ వైద్యశాల వరకు భారీగా ర్యాలీ చేపట్టారు. సదస్సులో మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్, యుటియఫ్ జిల్లా నాయకులు ఎస్.రవి, పి.రమణారెడ్డి, కె.శ్రీనివాసరావు, మీగడ వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటీ డిఇఓ శివనారాయణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్, యుటియఫ్ సీనియర్ నాయకులు మాల కొండారెడ్డి, శేషయ్య, ఆదినారాయణ, పిసి పల్లి మండల కార్యదర్శి ముప్పూరి కొండలరావు, గల్లా చెన్నయ్య, రత్నయ్య, రామిరెడ్డి, కాజా రహంతుల్లా, రాము, స్థానిక ఎంఇఓ ఎం.నరసింహారావు, యుటియఫ్ సీనియర్ నాయకులు గౌస్, పోతులూరయ్య, కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ సుజాత, పిసి పల్లి హైస్కూల్ పిడి జి.మాల్యాద్రి, ప్రధానోపాధ్యాయులు ఎల్.అనూరాధ, బి.నరసింహారావు, సి.సాంబయ్య, ఉపాధ్యాయురాలు బి.శారదమ్మ, దాతలు మేడసాని రమణయ్య, అడుసుమల్లి నరసింహం, దుద్దుకూరి మల్లిఖార్జున, దుద్దుకూరి యోగనందు, పవన్ వెంకటరమేష్ బాబు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### విద్యాశాఖ ద్వారానే పోస్టులు భర్తీ చేయాలి



**శాంతిపురం :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 23వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను విద్యాశాఖ ద్వారానే చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుప్పం డివిజన్ యుటియఫ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న తులసినాయన పల్లి ఏపి మోడల్ స్కూలులో జరిగిన ఉపాధ్యాయుల ఒక రోజు శిక్షణలో ఆయన పాల్గొన్నారు. పూర్తిస్థాయిలో ఖాళీల భర్తీకి డిఎస్‌సి నిర్వహించకుండా నామమాత్రంగా 6,100 పోస్టులకు మాత్రమే ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వటాన్ని తప్పుబట్టారు.

కుప్పంలో 450 సహా జిల్లా వ్యాప్తంగా సుమారు 1,300 ఎస్‌జిటి పోస్టులు ఖాళీ ఉన్నా వాటిలో కేవలం 2మాత్రమే భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. డిఎస్‌సిపై ప్రభుత్వ ప్రకటనలతో నిరుద్యోగ యువత వేలాది రూపాయలను కోచింగ్ సెంటర్‌లకు ధారపోశారని, ఇప్పుడు పోస్టులు కుదించటంతో దారుణంగా నష్టపోతారని చెప్పారు. ఉపాధ్యాయులను బోధనేతర విధులకు వినియోగించటంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నష్ట పోతున్నారని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం తేవడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించే ప్రయత్నాలు మానుకోవాలని జిల్లా ప్రధానకార్యదర్శి జివి రమణ సూచించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాలరెడ్డి, నాయకులు నిర్మల, రమేష్‌నాయుడు, రఘుపతిరెడ్డి, శేఖర్, శశి కుమార్, ధనుంజయులు, నాగరాజు, రవి పాల్గొన్నారు.

### విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చారు



**పలమనేరు :** రెండేళ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వకుండా, ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారుచేశారని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమ చంద్రారెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలపై పెనుమూరు జడ్పీటీసీ సభ్యుడు చేసిన వ్యాఖ్యలను యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్, పలమనేరు విద్యావికాస వేదిక కన్వీనర్ సోమచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. యుటియఫ్ కార్యాలయంలో జరిగిన డివిజన్ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, వసతుల గురించి ప్రశ్నిస్తే ప్రభుత్వ పాఠశాలలు పనికి మాలినవని జడ్పీటీసీ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పాఠశాల విద్యారంగాన్ని బాగు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిపి ప్రకాష్, డివిజన్ నాయకులు గురుమూర్తి, నాగభూషణం, సుబ్రహ్మణ్యం, ఆనంద, శేఖర్, మురళీ, ధర్మేంద్ర, గణేష్‌కుమార్, యుగంధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను ఆదుకోవాలి




డిఎస్‌సిలో పోస్టుల సంఖ్యను పెంచి నిరుద్యోగులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుపతిలోని యుటియఫ్ కార్యాలయంలో నవంబర్ 4న జరిగిన సంఘ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశానికి ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసంబద్ధమైన రేషనలైజేషన్‌తో జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగయ్యాయన్నారు. దీంతో వేలాదిమంది నిరుద్యోగులు నిరాశ పడ్డారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వారు అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డిఎస్‌సిని ఒకే రోజు ఆఫ్ లైన్‌లో నిర్వహించాలని, అశాస్త్రీయ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జీవి రమణ మాట్లాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం 18 యేళ్లుగా చెల్లించలేదని, అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా వేతనం ఇవ్వలేదన్నారు. బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు డి.నిర్మల, ఎన్.రవిప్రకాష్, కోశాధికారి పి. రమేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.సోమశేఖర్‌నాయుడు, ఎస్ఎస్ నాయుడు, పి.ఉదయలక్ష్మి, జిల్లా కార్యదర్శులు కె.సదాశివారెడ్డి, పిఆర్ మునిరత్నం, సుధాకర్ నాయుడు, కె.శేఖర్, మధు, చంద్రారెడ్డి, రమణ, పద్మజ, భాగ్యలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

## ఉద్యోగులకు 34% ఐ.ఆర్. ప్రకటించాలి



యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ ఇంటిరియమ్ రిలీఫ్ (ఐ.ఆర్.) 34% జులై నెల నుండి ఇచ్చేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10వ పిఆర్‌సి గడువు జులై నెలలో ముగిసినందు వలన 11వ పిఆర్‌సి కమీషన్ నియమించి 4 నెలలు గడుస్తున్నా ఐ.ఆర్. ఇవ్వక పోవటం అన్యాయమన్నారు. వెంటనే ఐ.ఆర్. ప్రకటించి డిసెంబర్ నాటికి 11వ పే రివిజన్‌ను అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, కార్యదర్శులు పి.మహేష్‌బాబు, సి.వి.రమణ, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరిస్తున్న పాలకవర్గాలు

**బద్వేలు :** కార్పొరేట్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆరోపించారు. నవంబర్ 5న బద్వేలులోని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన యుటియఫ్ బద్వేలు మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడి దారులకు దాసోహం అయ్యి కార్పొరేట్ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ఒక ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగా విద్యా బోధనకే పరిమితం కావాల్సిన ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థినీలకు సైకిళ్ళను, నాప్‌కిన్స్ సరఫరా చేయాలని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శశిధర్ కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 23వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వుంటే కేవలం 7729 పోస్టులు భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం తగదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది, ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, మరి ఉపాధ్యాయ పోస్టులు ఏలా తగ్గుతున్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు.

ఈ కార్యక్రమంలో బద్వేలు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.తిరుపాల్‌రెడ్డి, డి.గురుప్రసాద్, ట్రెజరర్ టి.శివప్రసాద్, జిల్లా కౌన్సిలర్స్ పి.వి.చంద్రశేఖర్, పి.మస్తాన్‌రెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి, పి.చక్రపాణి, పి.సుబ్రహ్మణ్యం, కె.సురేష్‌బాబు, ఎన్.పవన్‌కుమార్, టి.పెంచలయ్య, ఎన్.సురేష్ రవికుమార్, ఎన్.దస్తగిరి, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**పోరుమామిళ్ల :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆరోపించారు. పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో నవంబర్ 4న పోరుమామిళ్ల యుటియఫ్ ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి గత నాలుగేళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలను విస్మరించారని చెప్పారు. రెండు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న సర్వీస్‌రూల్స్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అమలుకు నోచుకోలేదని తెలిపారు. అప్‌గ్రేడ్ చేసిన భాషపండితుల, వ్యాయామక ఉపాధ్యాయుల పోస్టులకు తక్షణవమే పదోన్నతి కల్పించాలని కోరారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జయరామయ్య, పోరుమామిళ్ల అధ్యక్షుడు చెన్నయ్య, నారాయణరెడ్డి, రమణమూర్తి, రాజారెడ్డి, రాఘవేంద్ర, సుబ్బారెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మిరెడ్డి, చెన్న కృష్ణయ్య, నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## డిఇఓను జిల్లా నుంచి సాగనంపండి




కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న తహేరా సుల్తానా అవినీతి, అసమర్ధ జిల్లా విద్యాశాఖ అధికారిగా పేరుగాంచా రనీ, వెంటనే ఆమెను జిల్లా నుంచి సాగనంపాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. అక్టోబర్ 20న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి విధుల పట్ల ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యాలయానికి కూడా సరిగా రాని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వందలాదిమంది ఉపాధ్యాయులతో ధర్నా చేపట్టామని, ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు ఎన్.నరసింహులు, డి.రామ శేషయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ డిఇఓ వైఖరి మారకపోతే జిల్లా నుంచి పంపించాలని, లేని పక్షంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా నాయకులు బి.మాణిక్యంశెట్టి ఎన్.నాగమణి, ఎస్ఎం జయరాజు, యూఆర్‌ఏ రవికుమార్, కె. హనుమంతు, ఎం.ఐజయ్య, ఐ.కృష్ణమూర్తి, ఎం.నీలకంఠ, ఎ.బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్నికాపాడుకుందాం

ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. నగరంలోని కార్మిక కర్షక భవనంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప అధ్యక్షతన విద్యారంగ సమకాలీన ధోరణులు అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కాని కేవలం 5,100 ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గత నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 5.42 లక్షలమంది విద్యార్థులు తగ్గారని, ఫలితంగా ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలపైనే కాక విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, నాయకులు ఎన్.నర సింహుడు, మాణిక్యంశెట్టి, జయరాజ్, హేమంత్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

## అడ్‌హాక్ పద్ధతిలో వెంటనే పదోన్నతులు నిర్వహించాలి




అడ్‌హాక్ పద్ధతిలో ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు చేపట్టాలని రాష్ట్ర యుటియఫ్ కార్యదర్శి మహమ్మద్ జిలాన్ స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలనెలా పదోన్నతులు లేకపోవడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారని కావున ప్రభుత్వం వెంటనే స్పందించాలని తెలియజేశారు.





## పిల్లల పాటల సిడీ

అనుభవం వున్న టీచర్ల చేత రూపొందించబడిన పాటల ఆడియో ఈ మధ్యనే రిలీజు అయ్యింది. ఎం.కేదార్‌కుమార్, ఆర్.భాస్కర్ గార్ల ఆధ్వర్యంలో చెన్నై సిద్దార్ధ డిజిటల్ - ప్రముఖ వేణుగాన విద్వాంసులు పి.కిరణ్‌కుమార్‌గారి సంగీత సహకారంతో రూపొందించిన పాటలు అందరికీ నచ్చుతాయి.

పాడిన వారు ఎం.కేదార్‌కుమార్, జి.హేమసరిత, పి.సంధ్యప్రియ, యం.విజయకుమార్, సాహితి, ఆర్.భాస్కర్.

కావాల్సిన వారు ఆర్డర్ ఇచ్చి తెప్పించుకోండి.

వెల రూ.**50/-** మాత్రమే

**సంప్రదించాల్సిన వారు :** 9490253503
9502614848


జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని, వెంటనే 38% మధ్యంతరభృతి ప్రకటించాలని స్థానిక జెడ్‌పిపిఎఫ్, ఏపిజిఎల్ఐసి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, కోశాధికారి జయచంద్రారెడ్డి, ఉపాధ్యక్షురాలు ఉషారాణి, జిల్లా కార్యదర్శులు ఈశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, రామప్పచౌదరి, అనిల్ కుమార్, దేవేంద్రమ్మ, ప్రమీల, సాయినాధణబాబు, చంద్రశేఖర్ నాయుడు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

**ధర్మవరం :** పురపాలకశాఖలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంజయ్‌నగర్ కాలనీలోని బీఎస్సార్ బాలిక పురపాలకోన్నత పాఠశాలలో సంఘం డివిజన్ విస్తృత స్థాయి కార్యవర్గ సమీక్ష సమావేశాన్ని జిల్లా కోశాధికారి జయచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్‌సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పురపాలక ఉపాధ్యాయులకు పిఎఫ్ విధానం అమల్లోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాయులు ఆంజనేయులు, రామకృష్ణనాయక్, రామ్ ప్రసాద్, హరికృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ కేంద్ర భవన నిర్మాణ ప్రారంభం



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) భవన నిర్మాణ కార్యక్రమాన్ని బాలాజీనగర్ ఎస్.వి. ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.సాబ్జీ, ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (ఆర్‌జెడి) ప్రతాప్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, ఉపవిద్యాశాధికారులు వి.నాగముని రెడ్డి, ఎస్.జిలానిభాషా, ఎంఇఓలు సి.వి.ప్రసాద్ పాలెం నారాయణ ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయ్‌కుమార్, ఎస్.వి.సుబ్బరాజు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యమ కేంద్రాన్ని ఉపాధ్యాయులే నిర్మించుకోవటంలో యుటియఫ్ నాయకుల కృషి అభినందనీయం అన్నారు. జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా ఉపా ధ్యాయుల, దాతల సహకారంతో నిర్మించుకోవడం, యుటియఫ్ నాయకుల కృషి పట్టుదలకు నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు డి.కృష్ణారెడ్డి, రూతు ఆరోగ్య మేరి, ట్రెజరర్ బి.హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.ఓబుల్‌రెడ్డి, ఎం.నాగేశ్వర్‌గౌడ్, కె.గంగన్న, జిల్లా కార్యదర్శు లు ఎన్.జాబీర్, వై.మస్తానయ్య, పి.మహేష్‌బాబు, డి.వి. రవీంద్రుడు, డి.చెంగల్ రాజు, జి.ప్రేమ్‌కుమార్, వై.రవికుమార్, జి.శ్రీనివాసులు, సిహెచ్. శ్రీనివాసులు, సి.వి.రమణ, శశిధర్ వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఇఓపై చర్యలెందుకు తీసుకోరు?



కర్నూలు డిఇఓ నిర్లక్ష్యంగా విధులను నిర్వహిస్తున్నప్పటికి కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ప్రశ్నించారు. కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు ఎంఇఓ రామశేషయ్య తొలగింపు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించిన డిఇఓ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేశారు. డిఇఓ గో బ్యాక్ అంటూ నినదిస్తూ ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ధర్నాకు ఫ్యాప్టో చైర్మన్ హెచ్.తిమ్మన్న అధ్యక్షత వహించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ డిఇఓ, కర్నూలు డిప్యూటి డిఇఓగా అదనపు విధులను నిర్వహిస్తూ ఉపాధ్యాయుల జీతాలను పెండింగ్‌లో పెడుతున్నా కలెక్టర్ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. కర్నూలు ఎంఇఓ డి.రామ శేషయ్య కేవలం గ్రామదర్శినికి వెళ్లలేదని తొలగించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఆయనను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు డిఇఓ దృష్టికి తీసుకెళ్తే కనీసం స్పందించలేదన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు డి.రామశేషయ్య మాట్లాడుతూ నవంబర్‌లో పాఠశాలల రెన్యువల్స్ సమయంలో డిఇఓ అవినీతి వసూళ్లకు అడ్డుపడుతామోనని ముందస్తుగానే తనను తప్పించారన్నారు. ఫ్యాప్టో నేతలు కమాలకర్, లక్ష్మయ్య, నాగేంద్ర, రఘుమద్దిలేటి, ప్రసాదరావు, సాంబశివుడు, గట్టు తిమ్మన్నలు మాట్లాడారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.నరసింహుడు, రవికుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, జె.ఎల్లప్ప, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## ఉద్యమ కేంద్రంగా ఉపయోగపడాలి



**మార్కాపురం :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కార వేదికతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు మార్కాపురంలో నూతనంగా నిర్మించిన యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉద్యమ కేంద్రంగా వెలుగొందాలని శాసనమండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు. విద్యారంగానికి అకడమిక్ మానిటరింగ్ సెల్‌గా ఉపయోగపడాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యమనేత, యుటియఫ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన దాచూరి రామిరెడ్డి ఆశీస్సులతో ప్రకాశం జిల్లాలో 12 ప్రాంతాల్లో సొంత భవనాల్లో యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. యుటియఫ్ కార్యకలాపాలతోపాటు సరి పెట్టకుండా విజ్ఞాన కేంద్రంగా యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నిలవాలని ఆకాంక్షించారు.

**తమవంతు సహకారం అందిస్తాం...**

ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య ఎదురైనా తాము అండగా నిలుస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లిఖార్జున పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు చర్చించుకునేందుకు ఓ వేదిక ఉండాలనే ఆశయంతో కోరిన వెంటనే స్థలాన్ని కేటాయించడం జరిగిందని చెప్పారు. నూతనంగా నిర్మించిన యుటియఫ్ కార్యాలయ భవనాన్ని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించగా... అనంతరం జరిగిన సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ చక్కా మధు సూదన్‌రావు, శ్రీలక్ష్మి, చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాధం, మున్సిపల్ కమీషనర్ దేవరపల్లి రవీంద్ర, యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి సిహెచ్.పి.వెంకటరెడ్డి, ఎంఇఓలు బి.రాందాస్ నాయక్, డి.సుజాత, బి.మస్తాన్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రశేఖరరెడ్డి, కె.శర్వాణి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు యేర్వ సత్యనారాయణరెడ్డి, డివిజన్ అధ్యక్షులు టి.శ్రీనివాసులు, ఎన్‌జిఓ డివిజన్ అధ్యక్షులు బి.వి.శ్రీనివాసశాస్త్రి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.ఎస్. జగన్నాథ్, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.ప్రేమమ్మ, జిల్లా ఉపా ధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆర్.ఎం. ఝాన్సీపాల్, రాష్ట్ర కౌన్సిలర్ పి.మహంతనాయక్, జిల్లా కార్యదర్శి ఎం.శ్యాంరాజు, ఆడిట్ కమిటీ సభ్యులు వెన్నా వెంకటరెడ్డి, యుటియఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఎ.వెంకటేశ్వర్లు, స్టడీ సర్కిల్ కన్వీనర్ నారు సురేష్ రెడ్డి, సిఐటియు పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కె.ఎం.రఫి తదితరులు పాల్గొనగా యుటియఫ్ పట్టణశాఖ అధ్యక్షులు దండా వెంకటరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి ఎన్.ఎస్.ఎ. ఎల్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాలు

**శ్రీకాకుళం జిల్లా**

### టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా నమోదుకండి




**రాజాం :** ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులంతా ఉత్తరాంధ్ర ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా నమోదు చేయించు కోవాలని, ఎమ్మెల్సీగా ఉద్యమ నాయకుడిని గెలిపించుకొని ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించుకొని, ఉపాధ్యాయ సంక్షేమాన్ని కాపాడు కుందామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ పిలుపు నిచ్చారు. అక్టోబర్ 30న రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజాం, వంగర, సంతకవిటి, జి.సిగడాం, రేగడి, ఆమదాలవలస మండలాల సమావేశం డివిజన్ కార్యదర్శి పక్కివాసు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ యుటియఫ్ మండల కౌన్సిల్ సత్వరం పూర్తి చేయాలని నవంబర్ 18న జరుగు జిల్లా కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జె.నీలయ్య మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.వైకుంఠరావు, జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్‌నాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు భాస్కర రావు, రాజాం, వంగర, సంతకవిటి, రేగడి, జి.సిగడాం మండల శాఖల నాయకులు కె.బాలమురళి, కె.శ్రీనివాసరావు, పి.మురళి, ఎ.వెంకటప్పలనాయుడు, కిశోర్, రామారావు, సురేష్‌కుమార్, రామ నాయుడు, వి.వాసు, పి.ఎల్.ప్రసాద్, తిరుపతిరావు, సిహెచ్. నారాయణ, ఎస్.అప్పలనాయుడు, ఎం.శివన్నాయుడు, రమేష్, బి.వి. రమణ, గణేష్, ప్రవీణ్ తదితరులు చర్చలలో పాల్గొన్నారు. సమావేశంలో హెడ్‌మాస్టర్ల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి టి. బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**విశాఖపట్నం జిల్లా**

### పారదర్శకంగా ఓటర్ ఎన్‌రోల్మెంట్

2019లో జరగనున్న శాసనమండలి ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ఎన్‌రోల్మెంట్ ప్రక్రియను అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ అక్టోబర్ 6న సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఉపాధ్యాయుల ఎన్‌రోల్మెంట్ విషయంలో ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని కోరారు. అర్హతల విషయంలో ఖచ్చితమైన తనిఖీ నిర్వహించాలన్నారు. ఎన్‌రోల్మెంట్ రిజిస్ట్రేషన్ అధికారి వద్ద గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలతో పాటు, ఉపాధ్యాయుల జాబితా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బల్క్ అప్లికేషన్లను సమర్పించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనర్హులు ఓటర్లుగా నమోదయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఏ.ఆర్.కె. ప్రసాద్ పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**కాకినాడ :** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మ కంగా తీసుకొని యుటియఫ్, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. అక్టోబర్ 9న స్థానిక యుటియఫ్ హాలులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యశాల కార్యక్రమం జరిగింది. వివిధ ప్రజాసంఘాల, యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు అందరూ కలిసికట్టుగా నిరంతరాయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుమారు రెండు లక్షల ఓట్లు ఉండగా, లక్ష ఓట్లు మాత్రమే పోలయ్యాయని గుర్తు చేశారు. ఈసారి 3.50 లక్షల నుంచి నాలుగు లక్షలమంది ఓటర్లు ఉండే అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ అభ్యర్థులకు దీటుగా ప్రచారం ఉండాలన్నారు. మనకు అనుకూలంగా ఉన్న ఓట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలన్నారు. ఇప్పటికే దరఖాస్తులను అన్ని ప్రాంతాలకూ పంపిణీ చేశామన్నారు.

ఉపాధ్యాయ వర్గాల నుంచే కాకుండా అన్ని రకాల ఓటర్లను కలిసి నమోదు ప్రక్రియను సాగించాలన్నారు. ప్రథమ ప్రాధాన్యత ఓట్లే లక్ష్యంగా కృషి జరగాలన్నారు. ప్రజాసంఘాల సహకారాన్ని పూర్తిగా తీసుకోవాలన్నారు. అన్ని రకాల పాఠశాలలు, ఉద్యోగ సంఘాలను కలిసి గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థి వాయిస్‌ను పట్టభద్రుల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా నమోదు ప్రక్రియను సాగించాలన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకుడు, సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ గెలుపులో మనం నిరంతరాయంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉభయ గోదావరి జిల్లాల ప్రధానకార్యదర్శి సతీష్, సిఐటియు సీనియర్ నాయకులు టి.ఎస్.ప్రకాష్, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శులు మూర్తి, ఎం.వీరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, జి.బేబీరాణి, దువ్వాశేషబాబ్జి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.ఎస్.శ్రీనివాస్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.రమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్, రాజా, ఈశ్వరరావు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఆన్‌లైన్ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు



యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఆన్‌లైన్ నమోదు కేంద్రం ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ అంజిరెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు జరుగుతున్న పద్ధతి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నదని, భిన్నాభిప్రాయాలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని కానీ ప్రస్తుతం భిన్నాభిప్రాయాలను భరించ లేక దాడులు చేస్తున్నారని ఇది ప్రమాదకరమని అన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాతలు ఉన్నత ఆశయంతో ఉపాధ్యాయుల, పట్టభద్రు లకు స్థానాలను కేటాయిస్తే రాజకీయ పార్టీలు వాటిలోకి కూడా ప్రవేశించి డబ్బుమయం చేసి కార్పొరేట్ శక్తులను ఎమ్మెల్సీలను చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్ల నమోదు ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని, పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదై తమ చైతన్యం ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్, కార్మికులకు, సామాన్య ప్రజలకు ఉపయోగపడేవారిని పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, డబ్బు బలం లేని అతి సామాన్యులు కూడా ఎమ్మెల్సీలుగా ఎన్నికకావడం పిడిఎఫ్, యుటియఫ్‌కే సాధ్యపడిందని అన్నారు. వివిధ రంగాలలో మేధావులు ఎన్నికకావడానికి ఇది మంచి పరిణామమని గ్రాడ్యుయేట్లు అందరూ దీన్ని కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అవగాహన నాయకులు మూర్తి, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, లెక్చరర్స్ సంఘ నాయకులు కైలాష్, మాజీ ఎంఇఓ పాములరెడ్డి, దుర్గారావు, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, పిఐ పాల్‌రాజు, జి.శివపూర్ణయ్య, ఎన్.వి. జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం



**తుళ్ళూరు :** వచ్చే సంవత్సరం మార్చిలో కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకొందామని యుటియఫ్ గుంటూరు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రవిచంద్రశేఖర్ పేర్కొన్నారు. బాపూజీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన యుటియఫ్ తుళ్ళూరు మండలశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరుగా నమోదు కావడంతోపాటు ఇంట్లో, బంధువుల్లోనూ పట్టభద్రులుగా ఉన్నవారిని ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

ఓటరుగా నమోదు చేసుకోవడానికి నవంబర్ 6వ తేదీ వరకు గడువు వుందని తెలిపారు. యుటియఫ్ మండలశాఖ అధ్యక్షులు అడవి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు మెహర్‌బాబా, బాజీ పాల్గొన్నారు.

## కా॥ రామలక్ష్మికి ఘన నివాళులు



యుటియఫ్ సీనియర్ నాయకురాలు కా॥ గుల్లపల్లి రామలక్ష్మి (సైన్స్ టీచర్, జెడ్‌పి హైస్కూల్ బుడుమూరు) సంస్మరణ సభ అక్టోబర్ 10న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా కా॥ రామలక్ష్మి చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, రామలక్ష్మి భర్త విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ కొత్తకోట అప్పారావులు పూలమాలలతో నివాళులర్పించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కా॥ రామలక్ష్మి యుటియఫ్ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు. సమావేశం రామలక్ష్మితోబాటు ఇటీవల మరణించిన సీతంపేట యుటియఫ్ ప్రధానకార్యదర్శి బిడ్డిక సోమయ్యలకు నివాళులర్పించారు.

సంస్మరణ సభలో యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ రామలక్ష్మి విద్యార్థి దశనుండి అభ్యుదయవాదిగా, సమస్యల పరిష్కారానికి ఉద్యమకారిణిగా పని చేశారని, యుటియఫ్ అభివృద్ధికి, మహిళల సమస్యల పరిష్కారానికి తుదికంటా పోరాడారని, స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ఎస్.ఎస్.ఏ. ప్రాజెక్టు అధికారి త్రినాధరావు, ఆర్ఎంఎస్ఏ ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి. శ్రీరాములు, డైట్‌లెక్చరర్స్ తిరుమల చైతన్య, దివిలి అప్పా రావు, బట్న అప్పారావు, సామాజిక కార్యకర్త జి.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, గోవిందరావు, ఐలు జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, యుటియఫ్ మహిళా విభాగం బి.ధనలక్ష్మి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శులు చౌదరి రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్‌లు ప్రసంగిస్తూ మహిళా ఉద్యమ నేతకు ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు యుటియఫ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యుటియఫ్ నాయకులు బి.విజయకుమారి, జి.శారద, పి.రమణి కుమారి, ఆర్.దమయంతి, బమ్మిడి శ్రీరామమూర్తి, పి.అప్పారావు, కె.వి.శ్రీరామమూర్తి, రంగనాయకులు, ఇందిర, జి.సురేష్, బి. చిట్టిబాబు, పి.ధర్మారావు, డి.ప్రకాశరావు, ఆరిక భాస్కరరావు, కె.చంద్రరావు, హెచ్.అన్నాజీరావు, కె.గౌరినాయుడు, పురుషోత్తం, హెచ్ఎంఏ నాయకులు బలరామకృష్ణమూర్తి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు. యుటియఫ్ కల్చరర్ కమిటీ కన్వీనర్ గౌరునాయుడు కా॥ రామలక్ష్మిపై ఉద్యమ గేయాలు ఆలపించారు.

## ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



యుటియఫ్ వెంకటేశ్వరరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. యుటియఫ్ వెంకటేశ్వరరావు సంస్మరణ సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షుతు ఎస్.పి.మనోహర్‌కుమార్ అధ్యక్షతన నవంబర్ 4న స్థాని టౌన్‌హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లా డుతూ యుటియఫ్ నేడు జిల్లాలో పటిష్టంగా ఉందంటే ఆయన వేసిన బీజాలే కారణమని గుర్తుచేశారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ కృష్ణా జిల్లా శాఖకు వెంకటేశ్వరరావు పునాదివంటి వారని కొని యాడారు. సాధారణ కార్యకర్తగా యుటియఫ్‌లో పనిచేసిన ఆయన జిల్లా అధ్యక్షునిగా, ప్రధానకార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శిగా, వివిధ హోదాల్లో పనిచేసి పదవికి వన్నెతెచ్చారన్నారు. మచిలీపట్నంలో యుటియఫ్ కార్యాలయం నిర్మాణానికి వెంకటేశ్వరరావు కృషి మరువలేనిదన్నారు. 2003లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ అనంతరం అప్పటికే జిల్లా ప్రధానకార్యదర్శిగా ఉన్న వెంకటేశ్వరరావు ఆ పదవిని వదిలేశారని వివరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లామని గుర్తుచేశారు.

సిపిఎం తూర్పు కార్యదర్శి ఆర్.రఘు మాట్లాడుతూ విశాలమైన వ్యక్తిత్వం, విశాల దృక్పథం ఆయన సొంతమన్నారు. సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవారని గుర్తు చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందు కెళ్లాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ తనకు, తన కుటుంబానికి వెంకటేశ్వరరావుతో అత్యంత సాన్నిహిత్యం ఉండేదన్నారు. మాజీ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య మాట్లాడుతూ ఆయన పనిచేసిన యూనియనే ఇంటి పేరుగా మారిందంటే ఆయన పని విధానం అర్థం చేసుకోవచ్చున్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు మాట్లాడుతూ ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారని, సిద్ధాంతపరంగా పనిచేసేవారని పేర్కొన్నారు. జననం సామాన్యం, మరణం అసామాన్యం అనే పదానికి వెంకటేశ్వరరావు ఓ ఉదాహరణ అని జనసేన నాయకులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం.ఏ.కె.దత్తు మాట్లాడుతూ వెంకటేశ్వరరావుని కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థి సహాయ సంస్థ సహకార్యదర్శి పైడిపాటి రాందేవ్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య మహిళా కార్యదర్శి బండి వెంకట నాగలక్ష్మి, డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, గురజాడ అభ్యుదయ స్టడీ సర్కిల్ కన్వీనర్ రావి వెంకట్రావు, ఎస్‌టియు నాయకులు ఎంహెచ్ఎల్ కాంతారావు, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ సిలార్ మాట్లాడుతూ క్రమశిక్షణకు, అంకిత భావానికి వెంకటేశ్వరరావు వారని పేర్కొన్నారు.

ఏఐటియుసి నాయకులు లింగం ఫిలిప్, పి.వి.మంగాచార్యులు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇలియాస్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్, మురళీకృష్ణ, రాంబాబు, ఎపిఎఫ్‌టియు గౌరవాధ్యక్షులు రామబ్రహ్మం, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు, పాలంకి రాజేంద్రప్రసాద్, కె.సంజీవరెడ్డి, కె.ఏ. ఉమామహేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, యుటియఫ్ మాజీ నాయకులు ఎస్.పార్వతీశం, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌సి-2018 ఖాళీలు - షెడ్యూలు

**A. The District wise vacancy position is given below:**

| Sl. No | District | SGT | SA | LP | PET | Music | Total |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 341 | 106 | 42 | 37 | 1 | 527 |
| 2 | Vizianagaram | 58 | 87 | 7 | 13 | 5 | 170 |
| 3 | Visakhapatnam | 447 | 40 | 0 | 20 | 3 | 510 |
| 4 | East Godavari | 270 | 172 | 66 | 56 | 5 | 569 |
| 5 | West Godavari | 131 | 162 | 29 | 16 | 4 | 342 |
| 6 | Krishna | 43 | 89 | 11 | 13 | 5 | 161 |
| 7 | Guntur | 19 | 132 | 1 | 24 | 2 | 178 |
| 8 | Prakasam | 190 | 66 | 0 | 23 | 5 | 284 |
| 9 | SPSR Nellore | 16 | 127 | 15 | 12 | 2 | 172 |
| 10 | Kadapa | 36 | 102 | 7 | 21 | 5 | 171 |
| 11 | Chittoor | 2 | 154 | 43 | 42 | 6 | 247 |
| 12 | Ananthapuramu | 322 | 92 | 23 | 29 | 6 | 472 |
| 13 | Kurnool | 403 | 80 | 4 | 34 | 10 | 531 |
| | **TOTAL** | **2278** | **1409** | **248** | **340** | **59** | **4334** |

**B. School Education (Special Schools):**

| Sl. No. | District | SGT | SA | LP | Total |
|---|---|---|---|---|---|
| 1 | East Godavari | 2 | 3 | 2 | 7 |

**C. Municipal Schools:**

| Sl. No. | District | SGT | SA | LP | PET | Total |
|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 47 | 13 | 4 | 1 | 65 |
| 2 | Vizianagaram | 48 | 5 | 10 | 0 | 63 |
| 3 | Visakhapatnam | 97 | 10 | 3 | 2 | 112 |
| 4 | EastGodavari | 124 | 25 | 7 | 0 | 156 |
| 5 | WestGodavari | 68 | 19 | 3 | 0 | 90 |
| 6 | Krishna | 40 | 11 | 0 | 1 | 52 |
| 7 | Guntur | 267 | 12 | 6 | 0 | 285 |
| 8 | Prakasam | 5 | 2 | 0 | 0 | 7 |
| 9 | SPSR Nellore | 18 | 6 | 4 | 1 | 29 |
| 10 | Kadapa | 15 | 11 | 2 | 0 | 28 |
| 11 | Chittoor | 42 | 8 | 4 | 5 | 59 |
| 12 | Ananthapuram | 66 | 16 | 9 | 0 | 91 |
| 13 | Kurnool | 45 | 10 | 8 | 0 | 63 |
| | **Total** | **882** | **148** | **60** | **10** | **1100** |

**D. Tribal Welfare Department (Ashram Schools - Agency) (Schedule Area)**

| Sl. No. | District | SGT | SA | LP | PET | Music | Craft | Art & Drawing | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakkulam | 24 | 3 | 6 | 2 | | | | 35 |
| 2 | Vizianagaram | 40 | 1 | 8 | 3 | | 2 | 1 | 55 |
| 3 | Visakhapatnam | 94 | 3 | 15 | 22 | | 1 | | 135 |
| 4 | EastGodavari | 116 | 32 | 33 | 15 | 5 | 4 | | 205 |
| 5 | WestGodavari | 63 | 3 | 2 | 0 | | 2 | | 70 |
| | **Total** | **337** | **42** | **64** | **42** | **5** | **9** | **1** | **500** |

**E. Tribal Welfare Department (Ashram Schools - Non- Agency) (Non-Schedule Area)**

| Sl. No. | District | SGT | SA | LP | PET | Craft | Art & Drawing | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakkulam | 39 | 11 | 23 | 12 | | | 85 |
| 2 | Vizianagaram | 40 | 5 | 33 | 7 | 3 | | 88 |
| 3 | Visakhapatnam | 1 | 1 | 3 | 2 | | | 7 |
| 4 | EastGodavari | 22 | 4 | 9 | 2 | | | 37 |
| 5 | WestGodavari | 7 | 0 | 2 | 1 | | | 10 |
| 6 | Krishna | 2 | 0 | 0 | 0 | | | 2 |
| 7 | Guntur | 3 | 1 | 1 | 0 | | | 5 |
| 8 | Prakasam | 33 | 1 | 5 | 3 | | | 42 |
| 9 | SPSR Nellore | 4 | | | | 1 | 1 | 6 |
| 10 | Kadapa | | | | | | | 0 |
| 11 | Chittoor | 2 | | | | | | 2 |
| 12 | Ananthapuram | 2 | | | | | | 2 |
| 13 | Kurnool | 12 | | 2 | | | | 14 |
| | **Total** | **167** | **23** | **78** | **27** | **4** | **1** | **300** |

**A. AP Model Schools : (Principal : State Post) (TGT and PGT: Zonal Post)**

<table>
<tr><th>Sl. No.</th><th>Zone</th><th>TGT</th><th>PGT</th><th>Principal</th><th>Total</th></tr>
<tr><td>1</td><td>Zone-I</td><td>108</td><td>106</td><td rowspan="4">77</td><td>214</td></tr>
<tr><td>2</td><td>Zone-II</td><td>9</td><td>10</td><td>19</td></tr>
<tr><td>3</td><td>Zone-III</td><td>95</td><td>76</td><td>171</td></tr>
<tr><td>4</td><td>Zone-IV</td><td>251</td><td>177</td><td>428</td></tr>
<tr><td></td><td>Total</td><td>463</td><td>369</td><td>77</td><td>909</td></tr>
</table>

**B. AP Residential School : (All TGT, PGT and PET: State Posts)**

| Sl. No. | TGT | PGT | PET | Total |
|---|---|---|---|---|
| 1 | 93 | 60 | 22 | 175 |

**C. AP BC Welfare Residential School : (Principal : State Post) (TGT,PGT,PET,Craft, Art and Drawing : Zonal Post)**

<table>
<tr><th>Sl. No.</th><th>ZONE</th><th>TGT</th><th>PGT</th><th>PET</th><th>Craft</th><th>Art</th><th>Music</th><th>Principal</th><th>Total</th></tr>
<tr><td>1</td><td>ZONE-I</td><td>38</td><td>34</td><td>9</td><td>3</td><td>4</td><td>3</td><td rowspan="4">12</td><td>91</td></tr>
<tr><td>2</td><td>ZONE-II</td><td>10</td><td>13</td><td>3</td><td>1</td><td>1</td><td>1</td><td>29</td></tr>
<tr><td>3</td><td>ZONE-III</td><td>24</td><td>30</td><td>8</td><td>2</td><td>4</td><td>2</td><td>70</td></tr>
<tr><td>4</td><td>ZONE-IV</td><td>87</td><td>77</td><td>15</td><td>6</td><td>11</td><td>6</td><td>202</td></tr>
<tr><td></td><td>Total</td><td>159</td><td>154</td><td>35</td><td>12</td><td>20</td><td>12</td><td>12</td><td>404</td></tr>
</table>

# షెడ్యూలు

| | | |
|---|---|---|
| 1 | Date of Issuing of **TRT & TET cum TRT** Notification & Publishing of Information Bulletin | 26.10.2018 |
| 2 | **Payment of Fees** through Payment Gateway | 01.11.2018 to 15.11.2018 (15 days) |
| 3 | **Online submission** of application through **http://cse.ap.gov.in** | 01.11.2018 to 16.11.2018 (16 days) |
| 4 | Help desk services during working hours | 01.11.2018 to 12.01.2019 |
| 5 | Option of Centers | **19.11.2018 to 24.11.2018 (6 days)** |
| 6 | **Online Mock Test** availability | From 17.11.2018 Onwards |
| 7 | **Download of Hall Tickets** | From 29.11.2018 Onwards |
| 8 | **Conduct of Written Test** (TRT-2018 and TET cum TRT) as Computer Based Test (CBT) | **School Assistants Non-Languages-** 06.12.2018, 10.12.2018 (2 days)<br>**School Assistants Languages-** 11.12.2018 (1 day)<br>**Post Graduate Teachers-** 12.12.2018 & 13.12.2018 (2 days)<br>**Trained Graduate Teachers and Principals-** 14.12.2018 & 26.12.2018 (2 days)<br>**PETs, Music, Craft and Art & Drawing** 17.12.2018<br>**Language Pandits** 27.12.2018<br>**Secondary Grade Teachers-** 28.12.2018 to 02.01.2019 (6 days) |

**DSC- 2018 SCHEDULE**

| Sl. No. | Subject | Release of Initial Key | Objections Received | Final Key | Declaration of Results | Generation & Display of Merit list | Provisional selection list through software |
|---|---|---|---|---|---|---|---|
| 1 | SA Non-Language and Languages | 12.12.2018 | 12.12.2018 to 14.12.2018 | 18.12.2018 | 20.12.2018 | 22.12.2018 | 24.12.2018 |
| 2 | PGTs | 14.12.2018 | 14.12.2018 to 16.12.2018 | 20.12.2018 | 22.12.2018 | 24.12.2018 | 26.12.2018 |
| 3 | PETs, Music, Craft and Art & Drawing | 18.12.2018 | 18.12.2018 to 20.12.2018 | 24.12.2018 | 26.12.2018 | 28.12.2018 | 30.12.2018 |
| 4 | TGT and Principals | 27.12.2018 | 27.12.2018 to 29.12.2018 | 02.01.2019 | 04.01.2019 | 06.01.2019 | 08.01.2019 |
| 5 | Language Pandists | 28.12.2018 | 28.12.2018 to 30.12.2018 | 03.01.2019 | 05.01.2019 | 07.01.2019 | 09.01.2019 |
| 6 | Second Grade Teachers | 03.01.2019 | 03.01.2019 to 06.01.2019 | 10.01.2019 | 12.01.2019 | 14.01.2019 | 16.01.2019 |

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**విజయనగరం జిల్లా**

### పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా విద్యాశాఖాధికారితో చర్చలు



యుటియఫ్ ప్రాతినిధ్యం మేరకు పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా విద్యాశాఖాధికారి అక్టోబర్ 15న జిల్లాశాఖను చర్చలకు ఆహ్వానించారు. చర్చలలో కొత్తవలస, గంట్యాడ, దత్తిరాజేరు, పార్వతీపురం, గరుగుబిల్లి, ఎం.ఇ.ఓ.లపై తగు చర్యలు తీసుకుంటామని డిఇఓ హామీ ఇచ్చారు. దీనితోపాటు పలు ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యల పరిష్కారంపై డిఇఓ హామీ ఇచ్చారు. చర్చలలో జిల్లా గౌరవాధ్యక్షులు శివవర్మ, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

### ఐటిడిఏ సిఆర్‌టిల సంఘం విజ్ఞాపన పత్రం

భూగర్భ గనుల శాఖామంత్రిని అక్టోబర్ 18వ తేదీన యుటియఫ్ ఆధ్వర్యంలో ఐటిడిఏ సిఆర్‌టిల సంఘం సమస్యలపై విజ్ఞాపనపత్రం ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులరైజేషన్ చేయాలని, వారు పనిచేస్తున్న పోస్టులను డిఎస్‌సి నుండి మినహాయించాలని, జిఓ నం.96ను అన్ని ఐటిడిఏలలో అమలు చేయాలని, మహిళా టీచర్లకు ప్రసూతి సెలవు 6 నెలలు ఇవ్వాలని ప్రభుత్వం మా సమస్యలను పరిష్కారం చేయాలని మంత్రి సుజయ్ కృష్ణరంగారావుకి వివరించగా, గిరిజన సంక్షేమ శాఖామంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో కె.విజయగౌరి, జి.వెంకటనాయుడు, ఇ. భాస్కరరావు, రాజగోపాల్, సూర్యనారాయణ, సోము తదితరులు వున్నారు.

**విశాఖపట్నం జిల్లా**

### స్కూల్ అసిస్టెంట్లకు ఎ.ఎ.ఎస్. వర్తింపజేయాలి

జిల్లాలోని వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఎ.ఎ.ఎస్) వర్తింపజేయాలని ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను యుటియఫ్ కోరింది. 12 సంవత్సరాలు సర్వీస్‌పూర్తి చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఎ.ఎ.ఎస్) స్కేలు పొందుటకు అర్హులని తెలిపారు. జిల్లాలో కొంతమంది స్కూల్ అసిస్టెంట్లు జిఓటి, ఇఓటి పాస్ అయిన తేదీ నుంచి ఎ.ఎ.ఎస్ స్కేలు మంజూరు చేసి బిల్లులు ట్రెజరీ కార్యాలయానికి సమర్పించగా, అర్హత లేదని తిప్పి పంపించారని పేర్కొన్నారు. ఏఏఎస్ వర్తించే విధంగా అన్ని ట్రెజరీ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

### డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలి

2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాబ్జీ కోరారు. ఈ మేరకు యుటియఫ్ బృందం జిల్లా రెవెన్యూ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అక్టోబర్ 6న డిఆర్‌ఓకు అందజేశారు. సాధారణ ఎన్నికలు పూర్తి చేసుకుని నాలుగున్నరేళ్లు పూర్తవుతున్నాయని, నేటికీ డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్యూటీ సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవుల మంజూరుకు ఆటంకమేర్పడుతోందని వివరించారు. దీనిపై డిఆర్‌ఓ స్పందిస్తూ డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్ పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఉపాధ్యాయుల - పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



**గుడ్లవల్లేరు :** యుటియఫ్ గుడ్లవల్లేరు మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల – పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్ 8న మండల విద్యాశాఖాధికారి భవరి శంకర్‌నాథ్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్ మాట్లాడుతూ మండలంలోని 34మంది సిపిఎస్ ఉపాధ్యాయుల పిఆర్‌సి ఎరియర్స్ బిల్లులను త్వరితగతిన చేయాలని, 57మంది ఏపిజిఎల్ఐ పెంపుదల ఫారములను జిల్లా ఏపిజిఎల్ఐ కార్యాలయానికి పంపించాలని, యస్.ఆర్.లు అప్‌డేట్ చేయాలని, ఫారమ్–16 కాపీలను మండలంలోని ఉపాధ్యాయులకు అందజేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులకు సెలవులు అవసరమైనప్పుడు ఆ పాఠశాలలకు డెప్యుటేషన్ పంపించే సౌకర్యాన్ని కల్పించాలని, మండంలోని పెండింగ్ సమస్యలను సత్వరము పరిష్కరించాలని కోరారు. విద్యాశాఖాధికారి మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.రత్నం, సహాధ్యక్షురాలు కె.టాని, కోశాధికారి పి.హరి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## విడవలూరు ఎంఇఓను సస్పెండ్ చేయాలి



33మంది టీచర్ల ఇన్-కం-టాక్స్ మొత్తాలు రూ.5,13,614/-లు నేటికీ జమచేయకుండా, అడిగిన నాయకులపై కక్షసాధింపులు చేస్తున్న విడవలూరు ఎంఇఓను సస్పెండ్‌చేసి విచారణ చేపట్టాలని యుటియఫ్ జిల్లా కమిటీ అక్టోబర్ 24న ఆర్‌జెడికి వినతిపత్రం అందజేశారు.

ఫిబ్రవరి 2018 నెలలో టీచర్ల జీతాలనుండి మినహాయించిన ఇన్-కం-టాక్స్ మొత్తం ఏమయిందో తెలియట్లేదన్నారు. అనేక ప్రాతినిధ్యాలు, ధర్నా చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోజుకొక మాట చెప్తూ వస్తున్నారు. కులాల్ని రెచ్చగొట్టి మండలంలో ఇబ్బందికర వాతావరణం సృష్టించా రన్నారు. టీచర్లను భయపెట్టి మళ్ళీ కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. టీచర్లు ఆందోళనలో వున్నారు. కట్టాల్సిన మొత్తాలకు ప్రతి ఒక్కరు 5000 నుండి 10000 రూపాయల వరకు ఐటి శాఖకు పెనాల్టీ చెల్లించాల్సి వస్తుందన్నారు. అయినా ఎంఇఓ నిమ్మకు నీరెత్తినట్లు వున్నారన్నారు. ఈ సంవత్సరం ఐటి మినహాయింపులు జీతం నుండి చేస్తే ఎంఇఓ జమ చేస్తుందో లేదోనని అనుమానించే పరిస్థితి ఏర్పడిందన్నారు.

గల్లంతైన ఐటి మొత్తాలు జమచేసి టిడిఎస్ చేయాల్సిందిగా మరియు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విడవలూరు ఎంఇఓను సస్పెండ్ చేయాల్సిందిగా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.మస్తానయ్య, ఎన్.నవకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆర్‌జెడిని కలిసిన వారిలో ఎన్.వి.సుబ్బారావు, సిహెచ్.శ్రీహరి, మండల నాయకులు జానీ, ఎ.మస్తానయ్య, విశ్వనాథ్, ఆర్.శీనయ్య తదితరులు ఉన్నారు.

### కడప జిల్లా

## ఏపిజిఎల్ఐ బాండ్లను వెంటనే మంజూరు చేయాలి



జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ జీవిత భీమా సంస్థకు చెల్లించే నెలవారీ మొత్తాలు సకాలంలో జమ చేయడం లేదని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాళెం మహేష్‌బాబు, నాగభూషణం పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు ఏపిజిఎల్ఐ డిప్యూటి డైరెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నెలనెలా వారి జీతంలో నుండి ఏపిజిఎల్ఐ ప్రీమియం చెల్లిస్తున్నప్పటికి అవి సకాలంలో నమోదు కావడం లేదని, నూతన బాండ్ల కొరకు దరఖాస్తులు చేసినప్పటికి వాటి మంజూరులో అలసత్వం వల్ల ఉద్యోగులకు ఏమైనా ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లే పరిస్థితి వుందని పేర్కొన్నారు. బాండ్ల విషయంలోను, నెలవారి ప్రీమియం నమోదు విషయంలోను, ఇంత వరకు జమకాని మిస్సింగ్ క్రెడిట్స్ విషయంలోను కార్యాలయ సిబ్బంది చొరవ తీసుకొని సరిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా సహాయసంచాలకులు మాట్లాడుతూ మా ఆఫీసులో ఎవరికి ఎటువంటి డబ్బులు ఇవ్వవద్దని మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు మనోజ్‌కుమార్, నాయకులు బాబు, శివకుమార్, రామసుబ్బయ్య, సిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ మురళి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి అరియర్స్‌పై ఆందోళన అవసరం లేదు

2015 పిఆర్‌సి అరియర్స్‌ను పొందడంలో చాలా మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు వాటికి సంబంధించిన పత్రాలు లేవని ఆందోళన చెందుతున్నారని దీనికి సంబంధించి జిల్లా ఖజానాధికారి షేక్ హాఫీజ్ అలీకి యుటియఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ చాలామంది డిడిఓలు పిఆర్‌సి అరియర్స్ బిల్లులు సబ్‌మిట్ చేయడానికిగాను 2014 సం॥లో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేశారో అక్కడినుండి అనెగ్జర్, ప్రోఫార్మా 1,2, ప్రోసీడింగ్స్ నాన్ డ్రాయల్, కాలిక్యులేషన్ షీట్ మొ॥ పత్రాలు తేవాలని లేకపోతే బిల్లులు చేయమని చెబుతున్నారని, అలాగే కొన్ని ప్రాంతాలలో పిఆర్‌సి బిల్లులు ట్రెజరీలలో ఆమోదం పొందడానికి డబ్బులు తీసు కుంటున్నారని జిల్లా ఖజానాధికారి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది.



ఈ సందర్భంగా ఖజానాధికారి మాట్లాడుతూ పాత స్టేషన్ నుండి ఎటువంటి పత్రాలు అవసరం లేదని కాలిక్యులేషన్ షీట్ మాత్రం నెట్‌లో వస్తున్నదని దీనిపై ప్రస్తుత డిడిఓ సంతకం చేసినా సరిపోతుందని, అలాగే ప్రస్తుత కార్యాలయం నుండే ప్రోసీడింగ్స్, బిల్లులు సమర్పిస్తే చాలని తెలిపారు. అలాగే జిల్లాలోని ఏ సబ్ ట్రెజరీ కార్యాలయంలోనైనా పిఆర్‌సి బిల్లుల మంజూరుకు డబ్బులు అడిగితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాబట్టి డిడిఓలు ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టకుండా ప్రస్తుత కార్యాలయం నుండే బిల్లులు ట్రెజరీలకు సమర్పించాలని లక్ష్మీరాజ కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్‌కుమార్, సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, రవికుమార్, చెంగల్‌రాజు, నాయకులు మురళి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### కలెక్టర్, డిఇఓ నిరంకుశ వైఖరి మార్చుకోవాలి



గ్రామదర్శిని కార్యక్రమానికి కర్నూలు ఎంఇఓ డి.రామశేషయ్య గైర్హాజరయ్యారని సాకుతో తప్పుడు నివేదికలిచ్చి ఎంఇఓ పోస్టు నుంచి కలెక్టర్, డిఇఓలు తొలగించడం సరైందికాదని యుటియఫ్ నేతలు పండిపడ్డారు. కర్నూలు ఎంఇఓ పోస్టులో ఎలాంటి అర్హతలేని వ్యక్తి ఓంకార్ యాదవ్‌ను నియమించడం సిగ్గుచేటన్నారు. మంత్రి నారా లోకేష్ కారును విద్యార్థులతో కలిసి రామశేషయ్య అడ్డుకున్నారని జిల్లా కలెక్టర్ వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఎంఇఓగా రామశేషయ్యను తొలగించి తాను చెప్పిందే చెప్పినట్లుగా వినే ఓంకార్ యాదవ్‌ను నియమించుకునేందుకు డిఇఓ ఇలాంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. కలెక్టర్, డిఇఓ నిరంకుశ వైఖరీలను మార్చుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణను యుటియఫ్ ప్రతినిధి బృందం కలిసింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, జె.ఎల్లప్ప, రాష్ట్ర నాయకులు ఎన్.నర్సింహుడు, రవికుమార్, జిల్లా నాయకులు జయరాజు, రవికుమార్, హేమంతకుమార్, ముర్తుజా వలి, మారెప్ప, హనుమంతు, అనిల్‌కుమార్, వీరారెడ్డిలతోపాటు పలువురు కలిశారు. ఎంఇఓను చిన్నసాకుతో తొలగించడం సరైంది కాదని అన్నారు.

గ్రామదర్శిని కార్యక్రమానికి గైర్హజరైన మిగిలిన వారందరిపై చర్యలు తీసుకోకుండా కేవలం రామశేషయ్యపై ఎందుకు చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా మిగిలిన అధికారులపై విచారణ చేయిస్తున్నాం. వాళ్లంతా రెగ్యులర్ అధికారులని, ఎఫ్ఏసి కావడంతో ఈయనను తొలగించామని కలెక్టర్ సమాధానమివ్వగా యుటియఫ్ నేతలు తప్పుబట్టారు. విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా కర్నూలు డిప్యూటి డిఇఓగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారని యుటియఫ్ నేతలు వివరించారు. ఆమె సరిగ్గా విధులను నిర్వహించక పోవడం వల్ల ఉపాధ్యాయులకు జీతాలు రావడం లేదన్నారు. ఆమెపై కూడా విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు

1. తితిల తుఫాను బాధితులకు ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల విరాళం
   **జిఓ ఎంఎస్ నం.169 ఆర్థిక; ; తేది.31.10.2018**
2. మధ్యాహ్న భోజన పథకంలో కందిపప్పు, నూనె పంపిణిపై మార్గదర్శకాలు
   **ఆర్‌సి నం.222/ఎండిఎం/2018 సిఎస్ఇ; తేది. 10.2018**
3. సిపిఎస్ ఫండ్ నుండి పాక్షిక ఉపసంహరణకు మార్గదర్శకాలు
   **సర్క్యు మెమో నం.ఎఫ్2/3058/2013 డిటిఏ; తేది.29.10.2018**
4. డిఎస్‌సి-2018 నోటిఫికేషన్
   **జిఓ ఎంఎస్ నం.67 విద్య; తేది.26.10.2018**
5. గురుకుల, మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టుల నియామకం నోటిఫికేషన్
   **జిఓ ఎంఎస్ నం.68 విద్య; తేది.26.10.2018**
6. ప్రత్యక్ష నియామకాలకు వయోపరిమితి 34 సం॥ల నుండి 42 సం॥లకు పెంపు
   **జిఓ ఎంఎస్ నం.132 జిఏడి; తేది.15.10.2018**
7. 1990-96 మధ్య 398/-ల వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయుల స్పెషల్ టీచర్ సర్వీస్‌ను ఎ.ఎ.ఎస్ కు, పెన్షన్‌కు లెక్కింపు
   **జిఓ ఎంఎస్ నం.71 విద్య; తేది.05.11.2018**
8. డిఎస్‌సిలో పండిత పోస్టులకు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన వారికి అర్హత కల్పిస్తూ సవరణ ఉత్తర్వులు
   **జిఓ ఎంఎస్ నం.70 విద్య; తేది.05.11.2018**

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**







గుంటూరులో విస్తృత కార్యవర్గ సమావేశం



కర్నూలులో ఉద్యమ చైతన్య సదస్సులో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం



తెనాలిలో ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎన్.వెంకటేశ్వర్లు



కాకినాడలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు
కార్యశాలలో కె.ఎస్.ఎస్.ప్రసాద్



మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై
కమీషనర్ కె.సంధ్యారాణికి ప్రాతినిధ్యం




పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో విస్తృత కార్యవర్గ సమావేశం



విజయనగరంలో జిల్లా విస్తృత కార్యవర్గం సమావేశం




నెల్లూరు జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు



శ్రీమతి జి.భారతి, ఎస్ఎ (ఎస్.ఎస్.) ఎం.పి.యు.పి. స్కూల్
పొన్నపూడి, పెద్దపాళెం, విడవలూరు (మం), నెల్లూరు జిల్లా
పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం



శ్రీ పంపన వెంకటేశ్వరరావు, రామచంద్రపురం
తూర్పుగోదావరి జిల్లా. పదవీ విరమణ సందర్భంగా
రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం



శ్రీ జి.రాజశేఖర్, కొత్తపేట మండలం
తూర్పుగోదావరి జిల్లా. పదవీ విరమణ సందర్భంగా
రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం



శ్రీ మునుకుట్ల భాస్కర రామమూర్తి, ఎస్.ఎ. (ఎస్.ఎస్.)
దొడ్డిపట్ల, యలమంచిలి (మం), పశ్చిమగోదావరి జిల్లా. పదవీ విరమణ
సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 14/11/2018 Dt. of Posting 19,20/11/2018 No.of Pages : 44 Lience No. D/VJ/159/2018-20



డిఎస్‌సిలో పోస్టుల సంఖ్య పెంపుదలకు చిత్తూరులో ధర్నా



అనంతపురంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరాహారదీక్షకు సంఘీభావం



కర్నూలులో డిఇఓ వైఖరికి నిరసనగా ధర్నా



కడప భవన నిర్మాణ ప్రారంభ కార్యక్రమం



మహిళా ఉద్యమ శిక్షణా తరగతులు



భీమవరంలో విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



వివిధ పాఠశాలల పర్యటనలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు



గుంటూరులో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం



విశాఖ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము



శ్రీకాకుళం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్



మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల ధర్నా



పెనుబోతు వెంకటేశ్వరరావు సంస్మరణలో సభలో
రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి - కృష్ణా జిల్లా

To

______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao